ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కరీంనగర్ fb.com/vaartha

Published from Karimnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

22-12-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 324 పేజీలు: 8+16 వెల: 8.00



మోహన్ బాబుకు హైకోర్టులో చుక్కెదురు 2

కేజ్రీవాల్ విచారణకు గవర్నర్ అనుమతి 5


# అర్జున్‌ది బాధ్యతా రాహిత్యమే



శనివారం అసెంబ్లీలో ప్రసంగిస్తున్న సిఎం రేవంత్

### ప్రజల ప్రాణాలతో చెలగాటమా?.. మా హయాంలో అలాంటి ఆటలు సాగవు

### హీరో అర్జున్ వైఖరిపై అసెంబ్లీలో వ్యాఖ్యానించిన సిఎం రేవంత్

### తొక్కిసలాటలో కొడుకు చేయి వదలని తల్లి

### మృతురాలి కుటుంబాన్ని హీరో, నిర్మాత పరామర్శించనేలేదు: సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు21:** 'సినిమాలు తీసుకోండి. వ్యాపారం చేసుకోండి. డబ్బులు సంపాదించుకోండి. ప్రభుత్వంనుంచి రాయితీలు, ప్రోత్సాహకాలు తీసుకోండి. షూటింగ్‌కు సంబంధించి ప్రత్యేక అనుమతులు కూడా తీసుకోండి. కానీ ప్రజల ప్రాణాలు పోతుంటే మాత్రం ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు' అని సినిమా ప్రముఖులను ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. తాను కుర్చీలో ఉన్నంత వరకు ఇలాంటి ఘటనలు ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలు పోయే ఘటనలు జరిగితే ప్రత్యేక మినహాయింపులు ఉండవని తేల్చి చెప్పారు. శనివారం అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి సంధ్య థియేటర్ ఘటనపై చర్చ సందర్భంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. సంధ్య థియేటర్ ఘటనలో హీరో అల్లు అర్జున్ బాధ్యతా రహితంగా వ్యవహరించారని ఆరోపించారు. 11 రోజుల వరకు బాధిత కుటుంబం వద్దకు హీరో, నిర్మాత వెళ్లి పరామర్శించలేదన్నారు. ఒక్క రోజు హీరో జైలుకు వెళ్లి వస్తేనే, సినిమావారంతా ఇంటికి పరామర్శలకు క్యూ కట్టారని చెప్పారు. అల్లు అర్జున్‌కు ఏమైనా కన్ను పోయిందా? కాళ్లు పోయాయా? చేతులు పోయినవా, కిడ్నీపోయిందా?ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు.

>>2



శనివారం హైదరాబాద్‌లో మీడియాతో అల్లు అర్జున్

# వ్యక్తిత్వ హననం చేయొద్దు

ఒక్కమాటతో నా కేరెక్టర్‌ను కించపరచకండి
పోలీసుల అనుమతితోనే థియేర్‌కు వెళ్లా
రోడ్ షో చేయలేదు.. రేవతి మృతి మర్నాడు తెలిసింది
శ్రీతేజ్ కుటుంబానికి క్షమాపణలు చెబుతున్నా..
ఆ బాధతో సక్సెస్ మీట్ సైతం రద్దు చేసుకున్నా
హైదరాబాద్‌లో మీడియాతో అల్లు అర్జున్

**హైదరాబాద్, డిసెంబరు 21 ప్రభాత వార్త:** సంధ్య థియేటర్ ఘటన జరిగినప్పటి నుంచి తన మీద కొంత తప్పుడు ప్రచారం జరుగుతోందని, తన క్యారెక్టర్‌ను కించపరిచారని ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్ ఆవేదన వ్యక్తం చేశారు. తొక్కిసలాటలో చనిపోయిన మహిళ రేవతి, గాయపడ్డ ఆమె కుమారుడు

>>7

# సంక్రాంతి నుంచి రైతు భరోసా

### -అసెంబ్లీలో మంత్రి తుమ్మల

**హైదరాబాద్,డిసెంబరు 21,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం సంక్రాంతి నుంచి రైతుభరోసా అమలుచేసేందుకు సన్నాహాలు చేపడుతోందని ఏ ఒక్క రైతును తగ్గించేఆలోచన తమకు లేదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. అసెంబ్లీలో శనివారం రైతుభరోసాపై స్వల్పవ్యవధి చర్చలో 12 సీజన్లలో రూ.80,453.41 కోట్లు రైతు బంధు గత ప్రభుత్వం విడుదలచేసిందని తెలిపారు. గత ప్రభుత్వం 2017-18లో రైతుబందు పథంక తీసుకొచ్చిందని తొలుత ఎకరాకు 4వేలు ఇచ్చేవారని 2018- 19లో ఎకరాకు ఐదువేలకు పెంచారని ఆయన తెలిపారు. ఇందులో 2023-24లో రూ.7,625.14 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించిందని ఆయన వివరించారు. ధరణి పోర్టల్‌లోని భూమి హక్కుల రికార్డుల ఆధారంగా రైతుబంధు గత ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. భూమి ఉన్నవారు సాగు చేసినాచేయకపోయినా రైతు బంధుకు అర్హులయ్యారని ఆయన విమర్శించారు. జివో 231 ప్రకారం సాగుచేసే రైతులకు మాత్రమే ఇవ్వాల్సి ఉంది. కానీ సుమారు 22,606కోట్లు 11సీజన్లలో రాళ్ళు రప్పలు రియల్‌ఎస్టేట్ భూములు, సాగుచేయని భూములకు ఇచ్చారనిఆయన తెలిపారు. ఇది సక్రమంగా అమలు చేసేందుకు విదివిధానాలు నిర్ణయించేందుకు కెబినెట్ సబ్‌కమిటి వేయడం జరిగిందని తెలిపారు. పిఎం కిసాన్‌యోజన పథకం విధివిధానాలు కూడా పరిశీలించామని తెలిపారు.

# జస్టిస్ ఘోష్ కమిషన్ పొడిగింపు



### మార్చినాటికైనా విచారణ పూర్తవుతుందా?

**హైదరాబాద్, డిసెంబరు 21,ప్రభాతవార్త:** కాళేశ్వరం ఎత్తిపోతల పథకం బ్యారేజి వైఫల్యాలను అందులోని అక్రమాలను వెలికితీసేందుకు నియామకంచేసిన జస్టిస్ పిసిఘోష్ కమీషన్ విచారణ గడువు పరిధి తెలంగాణ ప్రభుత్వం 2025ఫిబ్రవరి 28వరకుపొడిగించింది. డిసెంబరు31తో విచారణకమటి గడువు ముగిసిపోనున్నది.నీటిపారుదలశాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జ ఉత్తర్వులుజారీచేశారు.జస్టిస్ పిసిఘోష్ ఇప్పటికే దాదాపు 113 మంది అధికారులను విచారించారు. ఇరిగేషన్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ వి.ప్రకాశ్, విద్యుత్ నిపుణులు కె.రఘు,ఎమ్మెల్సీ కోదండరామ్,జలశక్తి మంత్రిత్వశాఖసలహాదారు వెదిర శ్రీరామ్ వంటివారు కూడా హాజరై వాగ్మూలం ఇచ్చారు. మేడిగడ్డ కుంగుబాటుపై కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మార్చిలో జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి వందరోజుల్లో నివేదిక ఇవ్వాలని కోరింది. ఆ కమిటీ ఏర్పాటు చేయడంతో దేశంలో సార్వత్రిక ఎన్నికల నగారా మ్రోగడంతో అధికారులు ఎవరు ఆయనకు అందుబాటులో లేకపోవడంతో మొదటి వందరోజులు గడువు విచారణ కార్యక్రమం ఆరంభించకుండానే జూన్‌లో ముగిసింది. తెలంగాణ ప్రభుత్వం ఆగస్టు 31కి విచారణ కాలపరిమితిని పెంచింది. పిసిఘోష్ సాంకేతికపరమైన సాహాయం తీసుకోవడంకోసం తనకుంటూ ఒక బృందం కూడా ఏర్పాటు చేసుకున్నారు. అంతేకాకుండా ఎన్‌డిఎస్‌ఏ విజిలెన్స్ రిపోర్టులు కూడా ఆయన ఆహ్వానించారు. విచారణ ప్రక్రియ మధ్యలో ఉండగానే మరోమారు ఆగస్టు 31కి ఇచ్చన గడువు ముగియడంతో మళ్ళీ అక్టోబర్ 30 వరకు దాని కాలపరిమితి పెంచారు. ఇప్పటికి మూడు సార్లు పిసిఘోష్ విచారణ కమిటీ కాలపరిమితి పెంచారు. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజిలు,పంప్‌హౌజ్‌లను నిర్మాణాలు, డిజైన్లు,నిధులుఖర్చు వంటివాటిల్లో జరిగిన అక్రమాలపై ఘోస్ కమిటి కీలక సమాచారంతో ఆధారాలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 28లోగా నివేదిక ఇవ్వడం సాధ్యం కాకపోవచ్చని అంటున్నారు.

# 'బెనిఫిట్‌షో'లు ఇక ఉండవు

### 'పుష్ప-2'తోనే ఆఖరు

### బాలుడు శ్రీతేజ్ వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది: మంత్రి కోమటిరెడ్డి



శ్రీతేజ తండ్రికి రూ.25లక్షల చెక్కును అందజేస్తున్న మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 21 (ప్రభాతవార్త):** సంధ్య థియేటర్ తొక్కిసలాటలో తీవ్ర గాయాలతో ఆసుపత్రిపాలైన బాలుడు శ్రీతేజ్ ను రాష్ట్ర సినిమాటోగ్రఫీ, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శనివారం సాయంత్రం పరామర్శించారు. అనంతరం ప్రతీక్ ట్రస్ట్ ద్వారా 25 లక్షల రూపాయల చెక్కును రేవతి భర్తకు అందించారు. రేవతి కుటుంబాన్ని అన్ని విధాలా అదుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఆయన ఆసుపత్రి వెలుపల మీడియాతో మాట్లాడారు. పుష్ప 2 ప్రీమియర్ షో చూసేందుకు రేవతి అనే మహిళ తన భర్త, కుమారుడితో శ్రీతేజ్ థియేటర్ వద్దకు వచ్చారని, అదే సమయంలో అల్లు అర్జున్ రావడంతో ఆయననుచూసేందుకు జనం ఎగబడ్డారని కోమటి రెడ్డి వెల్లడించారు.ఈ తొక్కిసలాటలో రేవతి, అమె కుమారుడు

>>2



# పాప్‌కార్న్‌పై జిఎస్‌టి 18 శాతం

### 145 ఉత్పత్తులపై పన్ను శ్లాబ్ రేటు మార్చాలని కౌన్సిల్ సమావేశం నిర్ణయం

### జీవితబీమా ప్రీమియంపై జిఎస్‌టి తగ్గింపు యోచన వాయిదా

### సిగరెట్లు, మత్తు ఉత్పత్తులపై జిఎస్‌టి 28 నుంచి 35 శాతానికి పెంపు

**జైసాల్మేర్, డిసెంబరు 21:** జీవితబీమా, ఆరోగ్యబీమాలపై జిఎస్‌టిని రద్దుచేయడం లేదా తగ్గించడంనే నిర్ణయాన్ని అధ్యయనంచేసిన కమిటీ వాయిదావేసింది. శనివారం జైసాల్మేర్‌లో జరిగిన 55వ జీఎస్టీ మండలి సమావేశంలో చర్చించిన రాష్ట్రాల ఆర్థిక మంత్రులు ఈనిర్ణయాన్ని వాయిదా వేసారు. జిఎస్టీ రద్దులేదా తగ్గింపును మంత్రులు వ్యతిరేకించారు. బీహార్ డిప్యూటి ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి

>>2



### రేపు కెటిఆర్, అరవింద్, బిఎల్‌ఎన్‌కు

# ఇడి నోటీసులు!

### ఫిర్యాదిదారు దానకిశోర్ వాంగ్మూలం రేపు రికార్డు చేయనున్న ఎసిబి

**హైదరాబాద్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా ఈ కార్ రేసుపై రాష్ట్ర ప్రభుత్వం తరపున అవినీతి నిరోధక శాఖ, కేంద్రం తరపున ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) విచారణను వేగం చేశాయి. ఫార్ములా ఈ కార్ రేసులో అక్రమాలు జరిగాయనే అభియోగాలతో మొదట ఈ నెల 19వ తేదీన ఎసిబి అధికారులు బిఆర్ఎస్ నేత మాజీ మంత్రి కెటిఆర్‌తో పాటు సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్, హెచ్‌ఎండిఎ విశ్రాంత చీఫ్ ఇంజనీర్ బిఎల్‌ఎన్ రెడ్డిలపై కేసు నమోదు చేయడం తెలిసిందే. వీరిపై అవినీతి నిరోధక చట్టంలోని 13 (1) (ఎ), 13 (2), బిఎన్ఎస్ సెక్షన్ 409, 120 బి సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం విదితమే. 13 (1) (ఎ) వివరాలను పరిశీలిస్తే...ప్రజా ప్రతినిధి తన స్వప్రయోజనా కోసం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం లేదా తన ఆధీనంలోని వారికి లబ్ది చేకూర్చడం. 13 (2) వివరాలు ఇలావున్నాయి. ప్రజా ప్రతినిధి నేరాలకు పాల్పడడం, ప్రభుత్వ ఆస్తులను సంరక్షించాల్సిన ప్రజాప్రతినిధి తనపై వున్న నమ్మకాన్ని వయ్ము చేసేలా వ్యవహరించడం. 120 (బి) సెక్షన్.. కుట్ర పూరితంగా వ్యవహరించడం. ఈ కేసులో కెటిఆర్‌పై ఎసిబి మోపిన అభియోగాలు ఏమిటంటే కేబినెట్‌తో పాటు ఆ ర్థిక శాఖ అనుమతి లేకుండా 55 కోట్ల రూపాయలను చెల్లించడం. ఇందులో 45 కోట్ల రూపాయలను విదేశీ సంస్థకు విదేశీ కరెన్సీ రూపంలో చెల్లించడం వల్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యింది. కేవలం మౌఖిక ఆదేశాల ప్రకారం ఆర్‌బిఐ నిబంధనలను పాటించకుండా నగదును బదిలీచేశారని, దీనివల్ల ఎనిమిది కోట్ల రూపా యలను నష్ట పరిహారంగా సర్కారు చెల్లించాల్సి వచ్చిందని ఎసిబి చెబుతోంది. సర్కారీ విభాగాల్లో పది కోట్ల రూపాయలకన్నా ఎక్కువగా నగదు ఏదైనా సంస్థకు చెల్లిం చాల్సి వచ్చినపుడు మంత్రులతో కూడిన కమిటీ అనుమతి వుండాల్సి వుండగా ఈ విషయాన్ని కెటిఆర్ పట్టించుకోకుండా సొంతంగా, ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని ఎసిబి విచారణలో తేలిన మరో అంశం. ఇక హెచ్‌ఎండిఎ నాటి బాస్‌గా వున్న సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్

>>2






కువైట్ ఎయిర్‌పోర్టులో శనివారం 101 యేళ్ల మంగళ్‌సేన్ హండాను పలకరిస్తున్న ప్రధాని మోదీ

# మోడీజీ! మాతాతతో మాట్లాడండి..

## కువైట్‌లో ఉన్న తాత కోసం అభ్యర్థించిన ఓ మనుమరాలు

### అక్కడికి చేరగానే మాట్లాడి ఆమెకు తిరిగి సందేశం పంపిన ప్రధాని

**కువైట్, డిసెంబరు 21:** గల్ఫ్‌దేశాల పర్యటనలో భాగంగా కువైట్ పర్యటనకువెళ్లిన ప్రధాని ప్రవాస భారతీయులతో సమావేశం అయ్యారు. తానిచ్చిన మాటప్రకారం 101 ఏళ్ల మంగళ్‌సేన్ హండా అనే మాజీ ఐఎఫ్‌ఎస్ అధికారిని కలిసారు. ఆయనతో ఆత్మీయంగా మాట్లాడారు. ఒక్కోప్రవాసభారతీయులంతా చప్పట్లు వందేమాతరం నినాదాలతో హోరెత్తిస్తుండగా అక్కడున్నవారందరినీ మోదీ పలకరించారు. మంగళ్‌సేన్ హాండను కలవాలంటూ ఎక్స్ వేదికగా ఆయన మనవరాలు చేసిన "అభ్యర్థనను అంగీకరించిన మోదీ కువైట్‌కు చేరుకున్న అనంతరం ఆయనతో ప్రత్యేకంగా కలిసి మాట్లాడారు. అదేవిధంగా రామాయణం, మహాభారతాలను అరబిక్‌భాషలో అనువదించిన అబ్దుల్లా అల్‌బ రూన్, వీటిని అరబిక్‌భాషలో ప్రచురించిన అబ్దుల్ లతీఫ్ అల్ నెసెఫ్‌లనుకూడా పలకరించారు. కువైట్‌లో ఉన్న ప్రవాసుల్లో భారతీయులే ఎక్కువమంది ఉన్నారు. దేశ జనాభాలో 21శాతం మంది భారతీయులే. ప్రైవేటు ఉద్యోగుల్లో 30శాతంమంది భారతీయులే కనిపిస్తారు. వాణిజ్యపరంగా ఇరుదేశాలమధ్య మంచి సంబంధాలున్నాయి. 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఇరుదేశాలమధ్య 10.47 బిలియన్ డాలర్ల విలువైన వాణిజ్యం జరిగినట్లు అంచనా. భారత్‌కు ముడిచమురును సరఫరాచేస్తున్న దేశాల్లో ఆరో అతిపెద్ద దేశం కువైట్. మనచమురు అవసరాల్లో మూడుశాతంవరకూ కువైట్ మాత్రమే తీరుస్తోంది. భారత్‌నుంచి కువైట్‌కు ఎగుమతులు రెండు బిలియన్ డాలర్లవరకూ ఉన్నాయి. అలాగే భారత్‌లోకువైట్ పెట్టుబడులు 10 బిలియన్‌డాలర్ల మార్కును దాటాయి.

## అసెంబ్లీ నిరవధిక వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు21:** అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. డిసెంబర్ 9న ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు 21వ తేదీ(శనివారం) వరకు కొనసాగాయి. మొత్తం 7 రోజులు అసెంబ్లీ సమావేశాలు కొనసాగగా, ఈ సెషన్‌లో సభ మొత్తం 37 గంటల 44 నిమిషాల పాటు సాగినట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సభలో వెల్లడించారు. చివరి రోజు రైతు భరోసాపై స్వల్ప వ్యవధి చర్చ ముగిసిన తర్వాత నిరవధిక వాయిదా వేసినట్లు స్పీకర్ ప్రకటించారు. అసెంబ్లీ సమావేశాలు విజయవంతంగా ముగిసినందున అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను స్పీకర్ ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డిని శాలువా,పుష్పగుచ్ఛంతో స్పీకర్ సన్మానించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నరసింహాచార్యులు కూడా ఉన్నారు. అనంతరం సిఎల్పీ కార్యాలయంలో అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడారు. ఈ అసెంబ్లీ సెషన్‌లో మొత్తం 8 బిల్లులకు ఆమోదం తెలిపామని, 71 మంది సభ్యులు సభలో మాట్లాడారని వెల్లడించారు.

## ఇక 18 శాతం

>> అధ్యక్షతన ఏర్పాటయిన మంత్రుల కమిటీ బీమాపై తన నివేదికను ఇచ్చింది. గ్రూప్ బీమా లేదా వ్యక్తిగ బీమా, లేక సీనియర్ సిటిజెన్ల బీమాయా అన్నది ఇదమిద్ధంగా స్పష్టం కాలేదు. ఇందుకోసం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని చౌదరి చెప్పారు. అంతకు ముందే మంత్రులకమిటీ ఆరోగ్యబీమాపై సీనియర్ సిటిజన్లకు మినహాయింపు ఇవ్వాలని, అలాగే జీవితబీమాపై జీఎస్టీని ఐదుశాతంకు తగ్గించాలనిసూచించింది.

# పన్నుల అమలు న్యాయబద్ధంగా ఉండాలి: డి.సిఎం భట్టి

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** పన్నులకు సంబంధించిన జటిలమైన అంశాలు కాబట్టి, అమలులో న్యాయబద్ధంగా ఉండేలా చూడాలని డిప్యూటీ సీఎం మల్లుబట్టి విక్రమార్క చూసించారు. ఈ విషయాన్ని మరింత వివరంగా అధ్యయనం చేయాల్సి ఉందన్నారు. రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన శవారం జరిగిన గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ కౌన్సిల్ 55వ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పన్నుల సమస్యను పరిశీలించడానికి అధికారుల కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కమిటీ నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని ప్రతిపాదించారు. ఎలక్ట్రానిక్ కామర్స్ ఆపరేటర్ల ద్వారా రెస్టారెంట్ సేవలతో సహా డెలివరీ సేవలపై వర్తించే పన్ను రేటు అంశంపై ఈ సమావేశంలో వివరంగా చర్చించారు. ఇందుకు అనుగుణంగా ఒక అధికారుల కమిటీని సమావేశం ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో తెలంగాణ అధికారులు కూడా ఉన్నారు. రాష్ట్రాలు, సెక్టార్ల వారీగా ఆదాయాన్ని అధ్యయనం చేసే గ్రూప్ ఆఫ్ మినిష్టర్స్ సమాచారంతో కూడిన విధాన నిర్ణయాలు తీసుకోనుంది. గత సంవత్సరాలలో చేసిన అదనపు తాత్కాలిక ఐజీఎస్టీ విభజన యొక్క రికవరీ విషయంపై, అధికారుల కమిటీ వివిధ ప్రతిపాదనలు చేసింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి గాను రాబడుల రేటు ప్రకారం రాష్ట్రాలకు తాత్కాలిక విభజన జరిగింది. అయితే కాలక్రమేణా ఐజీఎస్టీలో ప్రతికూల నిల్వలు పెరిగాయని, దీని కారణంగా రాష్ట్రాల నుండి రికవరీ ప్రతిపాదించబడిందని విక్రమార్క కౌన్సిల్‌కు తెలియజేశారు. అయితే, రికవరీ అనేది మునుపటి పంపిణీ సూత్రంతో సమలేఖనం చేయని తాజా కాలపు ఆదాయాల ఆధారంగా ప్రతిపాదించబడింది. 2015-16 ఆదాయాల బేస్ రేట్ ఆధారంగా ఇప్పటి వరకు జరిగిన అదనపు తాత్కాలిక విభజనను రికవరీ చేయాలని కౌన్సిల్‌ను అభ్యర్థించారు. అయినప్పటికీ ఇంకా రికవరీలు ఏవైనా ఉంటే, ఆర్థిక సంవత్సరం చివరిలో రాష్ట్రాలకు ఆర్థిక కష్టాలను నివారించడానికి వచ్చే ఆర్థిక సంవత్సరంలో మాత్రమే చర్యలు తీసుకునేలా చూడాలని కోరారు. అదేవిధంగా ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్)ని జీఎస్టీ పన్ను పరిధిలోకి తీసుకురావాలని సమావేశంలో ప్రతిపాదించారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 21/12/2024
M.R.P. ₹.2/-

THE GOVERNMENT OF BODOLAND
Results of 21/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 939115
2nd Prize Rs.7000/- 80011
3rd Prize Rs.3500/-
10429 16158 32773 34632 48104
48256 57735 69691 85766 95646
4th Prize Rs.200/-
2661 2996 3756 5398 5429
5512 7131 7449 7697 8025
5th Prize Rs.100/-
0329 1133 1968 2287 2778
2969 4595 7095 7522 8716
6th Prize Rs.50/-
0001 1548 3768 5399 7275 8517
0025 1713 3782 5533 7288 8696
0087 1787 3813 5750 7358 8734
0254 1876 3865 5877 7611 8771
0263 1985 4021 5908 7618 8945
0410 2102 4117 5928 7640 8989
0531 2161 4349 6010 7739 9074
0593 2256 4502 6219 7807 9141
0652 2563 4618 6541 7914 9236
0687 2678 4639 6587 7948 9325
0719 2799 4640 6626 8253 9442
0739 2984 4743 6650 8285 9641
0969 3056 4868 6710 8299 9813
0986 3221 5176 6810 8306 9937
1033 3438 5268 6840 8396 9989
1139 3464 5281 6931 8439
1157 3509 5393 6996 8450

SINGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 844004
2nd Prize Rs.7000/- 04313
3rd Prize Rs.3500/-
11549 16916 39075 40731 47493
49867 57529 64786 66826 78825
4th Prize Rs.200/-
2184 3969 4135 5017 6782
7626 7859 7875 8043 9706
5th Prize Rs.100/-
0187 0523 1055 3289 4785
4994 5073 7516 7713 8665
6th Prize Rs.50/-
0037 1845 3349 5285 7146 9088
0420 1945 3362 5294 7167 9094
0586 2008 3430 5340 7171 9137
0793 2203 3442 5450 7268 9187
0866 2338 3522 5484 7684 9239
0905 2544 3577 5677 7746 9246
0948 2594 3733 5785 7895 9276
0980 2627 3751 5788 8112 9481
1006 2685 4151 5992 8161 9570
1166 2756 4397 6121 8450 9754
1217 2758 4436 6133 8469 9778
1276 2840 4527 6259 8577 9848
1318 2879 4664 6371 8611 9959
1403 2921 4712 6377 8743 9965
1679 3138 4756 6447 8767 9966
1770 3215 4773 6621 8818
1818 3336 5205 6756 9072

DEAR SERIES Dr No:25
1st Prize Rs.100000/- 579113
2nd Prize Rs.7000/- 86559
3rd Prize Rs.3500/-
05629 11142 19619 24234 29834
38573 41549 59145 84841 91010
4th Prize Rs.200/-
3255 3539 3762 4290 4665
7903 8911 8972 9321 9524
5th Prize Rs.100/-
1753 1773 2361 3377 4374
5919 7389 8613 9818 9879
6th Prize Rs.50/-
0053 1677 2944 4688 6102 7733
0142 1868 2962 4907 6264 7794
0217 1882 2963 4960 6290 7981
0252 1920 2981 5038 6465 8230
0523 2001 3245 5085 6642 8455
0583 2026 3367 5131 6729 8587
0681 2053 3391 5155 6778 8970
0819 2154 3506 5343 6783 9026
1207 2206 3513 5436 6940 9179
1243 2246 3524 5474 7038 9251
1405 2269 3651 5486 7157 9428
1456 2373 3938 5688 7226 9481
1463 2548 4129 5693 7457 9494
1497 2559 4161 5811 7465 9917
1541 2730 4167 5853 7521 9955
1558 2757 4296 5899 7528
1591 2795 4438 6033 7710

THANGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 669824
2nd Prize Rs.7000/- 49988
3rd Prize Rs.3500/-
03577 27450 28794 30058 35080
42473 60004 76425 82815 92622
4th Prize Rs.200/-
0295 0707 2535 2975 4853
5064 5485 7346 8102 9972
5th Prize Rs.100/-
0145 1482 1945 3995 4638
6305 6960 7746 8303 9086
6th Prize Rs.50/-
0053 1778 3200 5359 6866 8243
0434 1802 3237 5609 6924 8252
0548 1892 3412 5848 6942 8445
0603 1926 3438 6031 6952 8556
0613 1992 3649 6032 7115 8755
0820 2004 3823 6075 7118 8827
0829 2179 4306 6116 7137 8880
1027 2229 4329 6208 7220 8897
1118 2515 4351 6306 7274 9015
1180 2567 4494 6328 7383 9042
1360 2615 4581 6567 7386 9099
1387 2666 4641 6614 7628 9461
1405 2673 4676 6619 7700 9605
1629 2709 4702 6631 7983 9699
1688 2734 4727 6648 8128 9860
1723 3008 5071 6674 8231
1747 3176 5160 6753 8235

KUIL SERIES Dr No:25
1st Prize Rs.100000/- 832698
2nd Prize Rs.7000/- 92233
3rd Prize Rs.3500/-
16279 31797 35599 63021 77209
77293 81090 89645 97501 99375
4th Prize Rs.200/-
0296 0840 1074 1430 1595
2679 3112 4711 5475 7005
5th Prize Rs.100/-
3221 4048 4118 5535 7089
7401 9259 9545 9627 9901
6th Prize Rs.50/-
0018 1456 3572 5711 7325 8601
0118 1594 3637 5749 7772 8767
0169 1607 3794 5828 7790 8798
0230 1850 3798 5837 7899 8847
0241 2028 3917 5910 7950 8987
0331 2187 4001 5958 8069 9017
0805 2249 4252 5963 8093 9172
0873 2305 4282 6038 8177 9174
0903 2435 4380 6310 8195 9302
0911 2474 4471 6359 8230 9416
0931 2478 4487 6571 8234 9603
0985 2488 4703 6643 8271 9617
1034 2868 5169 6680 8383 9832
1089 2929 5386 6707 8503 9983
1104 2998 5493 6720 8517 9985
1237 3089 5494 7048 8570
1367 3413 5661 7088 8600

ROSA SERIES Dr No:25
1st Prize Rs.100000/- 329862
2nd Prize Rs.7000/- 95303
3rd Prize Rs.3500/-
12532 14352 14674 17883 37019
44458 58089 59663 70257 85888
4th Prize Rs.200/-
0992 2005 2455 3525 6298
6378 7392 8734 9274 9405
5th Prize Rs.100/-
0912 2269 2414 3845 6012
6373 6905 7715 8011 8599
6th Prize Rs.50/-
0080 1870 3975 5075 7118 8131
0232 1882 4047 5234 7230 8173
0353 1889 4195 5371 7318 8225
0439 1910 4270 5815 7356 8374
0472 2018 4278 5841 7395 8458
0560 2172 4285 5875 7433 9175
0705 2294 4288 5885 7464 9301
0793 2436 4320 5978 7468 9393
0816 2451 4335 6221 7575 9453
0843 2586 4488 6437 7632 9460
0933 2723 4533 6602 7669 9501
1001 2944 4677 6656 7697 9667
1168 2955 4738 6671 7712 9697
1220 2956 4767 6695 7804 9980
1314 3092 4841 6870 7850 9985
1606 3164 4850 6945 7914
1781 3893 4892 7086 8070

ABBLE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 845577
2nd Prize Rs.7000/- 61781
3rd Prize Rs.3500/-
14354 16256 34343 39104 45854
47953 48996 76751 90626 95901
4th Prize Rs.200/-
0786 2731 2930 3197 3887
4509 4868 5045 5561 7030
5th Prize Rs.100/-
0197 1019 2774 3089 3870
5048 6592 8075 8355 9069
6th Prize Rs.50/-
0059 1856 3672 5239 6836 8353
0067 2032 3807 5290 7199 8462
0165 2055 3913 5291 7214 8520
0679 2097 4265 5367 7284 8594
0685 2334 4289 5525 7328 8596
0736 2499 4334 5781 7339 8694
0782 2655 4340 5954 7594 8752
0902 2657 4414 6097 7680 9028
0947 2694 4437 6114 7930 9047
1424 2867 4440 6120 7979 9185
1465 3124 4544 6158 7989 9235
1467 3436 4651 6329 8059 9348
1578 3454 4655 6348 8123 9363
1626 3587 4781 6428 8165 9373
1727 3610 4900 6503 8199 9844
1730 3651 5049 6711 8321
1749 3666 5175 6716 8322

NALLANERAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 273163
2nd Prize Rs.7000/- 73185
3rd Prize Rs.3500/-
09131 16204 26893 28476 36002
50909 51244 52015 54910 98096
4th Prize Rs.200/-
0527 1333 2733 3207 3462
4425 5587 6089 8198 8512
5th Prize Rs.100/-
2084 2146 3272 3587 5404
5624 6708 6870 8335 8463
6th Prize Rs.50/-
0060 1492 3511 4734 6424 8204
0308 1627 3541 4739 6645 8486
0431 1719 3559 5004 6800 8895
0557 1922 3577 5095 6947 8958
0611 2012 3744 5127 7133 8997
0713 2344 3791 5156 7186 9098
0838 2466 3873 5182 7445 9119
0878 2552 3892 5265 7596 9219
0947 2923 3938 5295 7624 9263
1006 2932 3979 5558 7640 9514
1021 3090 4020 5727 7719 9519
1066 3360 4107 5764 7727 9577
1069 3382 4238 5873 7778 9590
1318 3431 4254 5919 7848 9749
1365 3453 4331 6017 7874 9925
1431 3463 4556 6128 7994
1452 3498 4596 6316 8004

KUMARAN SERIES Dr No:25
1st Prize Rs.100000/- 529490
2nd Prize Rs.7000/- 69194
3rd Prize Rs.3500/-
04143 10714 13530 44906 53501
77469 86766 93073 95852 97249
4th Prize Rs.200/-
0578 0608 2137 3808 4234
4408 5172 5705 7417 9896
5th Prize Rs.100/-
0107 0405 0444 1785 2857
4511 4528 6611 8369 9447
6th Prize Rs.50/-
0047 2638 4494 5790 7045 8742
0136 2702 4497 5825 7098 9228
0250 2909 4527 5973 7222 9288
0414 2991 4639 6089 7329 9339
0577 3110 4741 6133 7411 9379
0588 3282 4801 6263 7480 9394
0815 3350 4953 6312 7484 9446
0916 3613 5079 6323 7651 9678
1173 3638 5115 6391 7828 9768
1201 3640 5298 6482 7908 9781
1474 3878 5360 6550 7915 9826
1671 3889 5367 6564 7917 9901
1714 4103 5399 6713 8037 9913
1791 4250 5560 6848 8100 9987
2144 4256 5613 6907 8147 9995
2223 4313 5631 6957 8401
2598 4320 5709 6973 8699

VISHNU SERIES Dr No:25
1st Prize Rs.100000/- 737414
2nd Prize Rs.7000/- 48340
3rd Prize Rs.3500/-
00630 03283 19625 33219 34719
48228 54407 75311 76082 81683
4th Prize Rs.200/-
0484 1250 1770 2447 3013
4325 5359 6611 6762 9113
5th Prize Rs.100/-
0525 0699 0719 2002 2341
5099 5199 6447 7378 9953
6th Prize Rs.50/-
0041 1756 3362 5622 7709 9179
0066 1763 3582 5814 7711 9183
0234 2248 3586 5917 8026 9227
0342 2498 3646 6121 8062 9238
0393 2557 3647 6132 8158 9386
0547 2611 3705 6156 8170 9479
0568 2700 3734 6220 8321 9503
0755 2850 3853 6260 8400 9524
1253 2882 3910 6534 8410 9605
1304 2947 4344 6628 8539 9611
1488 3020 4540 6665 8829 9699
1508 3047 4690 6723 8847 9715
1538 3091 5356 6950 8965 9864
1625 3275 5414 7154 9044 9942
1662 3304 5566 7155 9055 9961
1711 3307 5581 7329 9151
1713 3353 5604 7447 9160

SWARNALAXMI SERIES Dr No:25
1st Prize Rs.100000/- 971110
2nd Prize Rs.7000/- 82727
3rd Prize Rs.3500/-
14280 14747 25232 36370 47692
58256 58827 71759 82433 93247
4th Prize Rs.200/-
1702 1816 2221 2736 5078
5083 5181 6554 6649 8439
5th Prize Rs.100/-
1467 3577 4235 6353 6364
6628 8383 8467 8907 9940
6th Prize Rs.50/-
0205 1982 3432 5288 7153 8599
0294 1997 3493 5343 7157 8697
0334 2127 3666 5441 7176 8714
0645 2188 3721 5524 7305 8855
0680 2364 3882 5560 7381 8959
0687 2416 4065 5911 7417 9107
0943 2447 4317 5947 7436 9303
0950 2755 4493 5984 7524 9522
1352 2776 4537 6409 7627 9537
1367 2980 4627 6418 7703 9593
1409 3069 4745 6615 7812 9624
1451 3076 4943 6673 7942 9721
1458 3092 4971 6692 8033 9931
1493 3114 4973 6785 8314 9950
1542 3151 5018 6842 8378 9951
1576 3409 5106 6931 8448
1675 3426 5250 6942 8596

LION SERIES Dr No:25
1st Prize Rs.100000/- 824790
2nd Prize Rs.7000/- 35169
3rd Prize Rs.3500/-
13525 24422 35699 46450 57302
68508 68838 79791 81711 92354
4th Prize Rs.200/-
0413 3661 4105 4725 4998
5092 6012 8310 8492 9857
5th Prize Rs.100/-
0009 0383 0511 0950 6165
6286 6577 6919 8243 8510
6th Prize Rs.50/-
0184 1586 3063 4757 6546 9027
0252 1850 3112 4793 6630 9074
0254 1972 3146 4947 6812 9235
0295 2005 3368 4979 6848 9237
0734 2146 3628 5094 7014 9241
0736 2279 3643 5120 7599 9242
0762 2325 3648 5146 7613 9263
0838 2375 3702 5547 7829 9380
0927 2408 3787 5696 7861 9413
1019 2446 3827 5705 8082 9438
1021 2556 3973 5741 8110 9547
1074 2676 3987 5763 8270 9562
1202 2739 4086 5813 8404 9588
1297 2798 4231 6204 8676 9673
1303 2813 4268 6205 8787 9967
1384 2840 4478 6279 8831
1520 2979 4497 6298 8959

# మోహన్ బాబుకు హైకోర్టులో చుక్కెదురు

## పోలీసులు అరెస్టు చేయకుండా ఆదేశాలు ఇవ్వలేమని వెల్లడి

### విష్ణుపై ఎలాంటి పోస్టింగ్‌లు పెట్టవద్దని మనోజ్‌కు సివిల్ కోర్టు ఆదేశం

**హైదరాబాద్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** టాలీవుడ్ నటుడు మోహన్ బాబుకు హైకోర్టులో చుక్కెదురయ్యింది. జర్నలిస్టుపై దాడిచేసిన ఘటనలో పోలీసులు తనను అ రెస్టు చేయకుండా ఆదేశాలు ఇవ్వాలన్న పిటిషన్‌ను హైకోర్టు శనివారం నాడు తిరస్కరించింది. మోహన్ బాబు హైదరాబాద్‌లోనే వున్నట్లు అఫిడవిట్ దాఖలు చేస్తే అ వ్వుడు ఏదైనా తెలుస్తామని హైకోర్టు పేర్కొంది. ఇతర ప్రాంతాలలో వుండి పిటిషన్ దాఖలు చేయడం వల్ల ప్రయోజనం వుండదని ధర్మాసనం స్పష్టం చేసింది. దీని పై తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది. మరోవైపు మోహన్ బాబు చిన్న కుమారుడు మనోజ్‌కు సిటీ సివిల్ కోర్టు మధ్యంతర నిషేధ ఉత్తర్వులు జారీచేసింది. సోదరుడు విష్ణు గురించి యూ ట్యూబ్ లేదా ఇతర సోషల్ మీడియా ద్వారా ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని, ఆయన పరువు నష్టం కలిగించే విధంగా మా ట్లాడవద్దని ఆదేశాలు జారీ చేసింది. కుటుంబ వివాదాల నేపథ్యంలో మనోజ్ చేసిన వ్యాఖ్యలు విష్ణును మానసికంగా ఇబ్బందులకు గురిచేశారని ఆయన తరపు న్యాయ వాదులు దాఖలు చేసిన పిటిషన్‌పై సిటీ సివిల్ కోర్టులో శనివారం నాడు వాదనలు జరిగాయి. దీనికి సంబంధించిన ఆధారాలను విష్ణు తరపు న్యాయవాదులు కోర్టుకు సమర్పించారు. దీనిని విచారించిన న్యాయమూర్తి మనోజ్ భవిష్యత్తులో తన సోదరుడు విష్ణుపై ఎలాంటి వ్యాఖ్యలు చేయరాదని మధ్యంతర నిషేధ ఉత్తర్వులు ఇచ్చారు.

# 'బెనిఫిట్‌షో'లు ఇకఉండవు

>> కిందపడిపోయారని... రేవతి మృతి చెందగా, శ్రీతేజ్ బాగా దెబ్బలు తగిలాయని వివరించారు. ఇంత జరిగినా హీరో గానీ, నిర్మాత గానీ ఏమీ పట్టించుకోకుండా వెళ్లి థియేటర్ బాల్కనీలో కూర్చుని సినిమా చూశారని కోమటిరెడ్డి ఆరోపించారు. థియేటర్ బయట పరిస్థితి ఏమీ బాగా లేదు సార్... మీరు వెళ్లిపోండి అని ఏసీపీ చెప్పినా వినిపించుకోకపోవడంతో, డీసీపీ వెళ్లి గట్టిగా మందలింపు ధోరణితో చెప్పాల్సి వచ్చిందని అన్నారు. అయినప్పటికీ, సినిమా అయిపోయే దాకా చూసి, మళ్లీ వాహనం రూఫ్ టాప్ నుంచి చెయ్యి ఊపుకుంటూ వెళ్లారని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. "అక్కడ రేవతి, ఆమె బిడ్డ పరిస్థితి గురించి సినిమా వాళ్లు ఎవరూ పట్టించుకోలేదు. సినిమా చూడ్డానికి వచ్చిన వాళ్లు స్పందించడంతో, ఆమెను, ఆమె కొడుకును ఆసుపత్రికి తరలించారు. రేవతి చనిపోయింది. ఆమె కొడుకు చికిత్స పొందుతున్నాడు. ఇవాళ ఆ బిడ్డను చూసేందుకు ఆసుపత్రికి వచ్చాను. డాక్టర్లతోనూ, ఆసుపత్రి యాజమాన్యంతోనూ మాట్లాడాను.

వెంటిలేటర్ తీసేసి, గొంతు వద్ద రంధ్రం చేసి శ్వాస అందిస్తున్నారు. పైపుల ద్వారా ఆహారం అందిస్తున్నారు... అబ్బాయి చాలా బలహీనంగా ఉన్నాడు. మృతి చెందిన రేవతికి ఆత్మశాంతి కలగాలని, ఆమె కుమారుడు త్వరగా కోలుకోవాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను. ఆ రోజున పోలీసుల అనుమతి లేకుండానే చిత్రబృందం థియేటర్ వద్దకు వచ్చింది. హీరో కాన్వాయ్ తో పాటు అనేకమంది బౌన్సర్లు థియేటర్ వద్దకు వచ్చారు. ప్రేక్షకులను బౌన్సర్లు నెట్టివేశారు. ఇక మీదట సినిమాల ప్రీమియర్ షోలకు అనుమతిచ్చే విషయంపై సమీక్ష చేపడతాం. ఎంత బడ్జెట్ పెట్టి సినిమా తీసినా, టికెట్ల రేట్లు పెంచుకోవడంపై ఆచితూచి నిర్ణయం తీసుకుంటామన్నారు. దేశ స్వాతంత్ర్యానికి సంబంధించిందా? లేక, తెలంగాణ ఉద్యమానికి సంబంధించిందా? లేకపోతే, డ్రగ్స్ మీద, ఇతర సమస్యల మీద ప్రజలకు సందేశం ఇచ్చే సినిమానా? అనే విషయాలు ఆలోచించి, అది కూడా నామమాత్రంగానే టికెట్ రేట్లు పెంచుకునేందుకు అనుమతిస్తాం. బెనిఫిట్ షోలకు అనుమతించే ప్రశ్నే లేదు. ఇలాంటివన్నీ పుష్ప2తోనే ఆపేస్తున్నాం. పుష్ప2 చిత్రం బాగుంటే అందరూ చూడండి... నేను కూడా చూశాను. ఇకపై దేవుళ్ల సినిమాలు, చరిత్రకు సంబంధించిన సినిమాలు, రాజుల సినిమాలు, తెలంగాణ ఉద్యమ సినిమాలు తప్ప ఇతర తెలుగు సినిమాలు చూడదలచుకోలేదు. ఎందుకంటే... మూడున్నర గంటలు ఉండే సినిమా చూసే బదులు చాలా పనులు చేసుకోవచ్చు. ఆ సినిమా చూసిన తర్వాత మన యువకులు కూడా చెడిపోతారు" అని మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. అంతకుముందు రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంధ్య థియేటర్ తొక్కిసలాటలో గాయపడి కిమ్స్‌లో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ తండ్రి గారిని కలిసి రూ.25 లక్షల రూపాయల చెక్కును మంత్రి తన కుమారుడు ప్రతీక్ పేరుతో ఏర్పాటు చేసిన ప్రతీక్ ఫౌండేషన్ తరుపున అందించారు. బాలుడి వైద్య ఖర్చులను పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుంది అని ధైర్యం చెప్పి భవిష్యత్తు లో అండగా ఉంటానని భరోసా కల్పించడం జరిగింది. సోదరి రేవతి మరణం చాలా బాధాకరం.. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

**బాలుడు శ్రీతేజ్ హెల్త్ బులెటిన్ విడుదల చేసిన కిమ్స్ ఆసుపత్రి**

సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడిన 9 ఏళ్ల బాలుడు శ్రీతేజ్ హైదరాబాదులోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. కాగా, శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై కిమ్స్ ఆసుపత్రి తాజాగా హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ప్రస్తుతం శ్రీతేజ్ ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడించింది. శ్రీతేజ్ కు వెంటిలేటర్ తొలగించామని, వెంటిలేటర్ లేకుండానే శ్రీతేజ్ శ్వాస తీసుకోగలుగుతున్నాడని వివరించింది. శ్రీతేజ్ కు అప్పుడప్పుడు జ్వరం వస్తోందని, అయితే నిన్నటి కంటే ఇవాళ శ్రీతేజ్ ఆరోగ్యం మెరుగైందని కిమ్స్ ఆసుపత్రి పేర్కొంది.



శనివారం రాష్ట్రపతి ముర్ముకు వీడ్కోలు పలుకుతున్న గవర్నర్ జిష్ణుదేవ్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

# అర్జున్‌ది బాధ్యతా రాహిత్యమే

>> తొక్కిసలాటలో ఒక తల్లి చనిపోయింది, కొడుకు బ్రెయిన్‌డెడ్‌తో ఆసుపత్రిలో ఉన్నడు, ఒక్కరైనా పరామర్శకు వెళ్లివచ్చారా అని ఆయన టాలీవుడ్ ప్రముఖులపై మండిపడ్డారు. 2వ తేదీన అనుమతి కోసం థియేటర్ వాళ్లు దరఖాస్తు చేసుకుంటే సంధ్య థియేటర్ లోపలికి వెళ్లేందుకు, బయటకు వచ్చేందుకు ఒకే దారి ఉండటంతో సెలెబ్రిటీ వస్తే ఇబ్బందులు తలెత్తుతాయని అనుమతి ఇవ్వడం లేదని 3న పోలీసులు థియేటర్ వాళ్లకు లేఖ రాశారన్నారు. పోలీసులు దరఖాస్తు తిరస్కరించినా 4వ తేదీన రాత్రి 9.30 సమయంలో వాహనం రూఫ్‌టాఫ్ నుంచి చేతులు ఊపుతూ ర్యాలీగా హీరో థియేటర్‌కు వచ్చారన్నారు. అతను కేవలం థియేటర్ కు వెళ్లి సినిమా చూసి వెళ్ళిపోతే అభ్యంతరం ఉండేది కాదు.కానీ థియేటర్‌కు వెళ్ళేటప్పుడు రోడ్డుపై కారు రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్ షో చేసుకుంటూ వెళ్లారని పేర్కొన్నారు.దీంతో పక్కన ఉన్న అన్ని థియేటర్ల నుంచి ఒక్కసారిగా పబ్లిక్ సంధ్య థియేటర్ వైపు రావడంతో ఒక్కసారిగా తోపులాట జరిగిందని వివరించారు.తొక్కిసలాట ఘటనలో తల్లి రేవతి చనిపోయింది. ఆమె కొడుకు కోమాలోకి వెళ్ళాడు.అంత తొక్కిసలాటలో కూడా ఆ తల్లి కొడుకు చేయి విడిచిపెట్టలేదు... బిడ్డపై తల్లి ప్రేమ అలాంటిది..కొడుకు చేయి పట్టుకుని ఆ తల్లి చనిపోయిందని తెలిపారు. ఈ తోపులాటలో పిల్లాడికి బ్రెయిన్‌డెడ్ అయ్యిందని పేర్కొన్నారు. హీరో థియేటర్ లోపల ఉండటం వల్ల లోపల కూడా తొక్కిసలాట జరిగింది.ఈ విషయాన్ని హీరోకు ఏసీపీ చెప్పినా, శాంతి భద్రతలు చేయి దాటే ప్రమాదం ఉందని చెప్పినా హీరో వినలేదని,బయటకు వెళ్లడానికి హీరో ఒప్పుకోలేదని,దీంతో డీసీపీ వెళ్లి అక్కడ నుంచి కదలకపోతే అరెస్టు చేస్తామని హెచ్చరించి హీరోను కారు ఎక్కించారు.అయినా వెళ్ళేటప్పుడు కూడా కార్ రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్ షో చేస్తూ వెళ్లారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో హీరోపై , యాజమాన్యం పై పోలీసులు కేసు పెట్టారు.బాధ్యత రహితంగా సమాధానాలు ఇవ్వడం వల్లే పోలీసులు వారి విధి నిర్వహించారని తెలిపారు.ఈ ఘటనపై కొన్ని రాజకీయ పార్టీలు పైశాచికత్వం ప్రదర్శించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.తన కొడుకు ఆ హీరో అభిమాని అని కొడుకు కోసం ఒక్కో టికెట్ రూ.3వేల చొప్పున రూ.12వేలు పెట్టి ఆ కుటుంబం సినిమా టికెట్లు కొన్నారు.థియేటర్ లో ఒక తల్లి చనిపోతే ఆ కుటుంబాన్ని,ఆ పిల్లవాన్ని హీరో పరామర్శించలేదన్నారు.అలాంటి మానవత్వం లేని వాళ్ళను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్తే పదేళ్ల మంత్రులుగా పని చేసిన వాళ్లు కూడా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఘటనలో కేసు నమోదు చేసి, కొంతమందిని అరెస్టు చేశారని చెప్పారు. ఘటన తర్వాత హీరో ఇంటికి వెళ్లి కేసు నమోదు అయ్యిందని పోలీసులు చెప్పారన్నారు. పోలీసుల పట్ల హీరో అల్లు అర్జున్ దురుసుగా ప్రవర్తించారని, విచారణలో భాగంగా హీరోను పోలీసులు పీఎస్‌కు తీసుకెళ్లారన్నారు. హీరోను పీఎస్‌కు తీసుకెళ్తుంటే కొందరు నేతలు నన్ను తిడుతూ పోస్టులు పెట్టారన్నారు. చావుకు కారణమైన వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిస్తే, తప్పు పట్టి ప్రభుత్వాన్ని బదనాం చేయాలని ఎంతో నీచమైన భాష వాడారని దుయ్యబట్టారు.సినీ పరిశ్రమను ప్రోత్సహించాలని భావించి మా ప్రభుత్వం ప్రత్యేక షోలకు అనుమతి ఇచ్చింది.ప్రాణాలు బలి తీసుకుంటే వాళ్లను ఏమీ అనొద్దు అంటే ఇదేం న్యాయం అని ప్రశ్నించారు.సినీ,సిరాజకీయ ప్రముఖులకు ప్రత్యేక చట్టం ఏమైనా చేస్తారా?అని ప్రశ్నించారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగానికి లోబడే మా ప్రభుత్వం నడుచుకుంటోందన్నారు.జైలుకు వెళ్లి వచ్చిన హీరో ఇంటికి క్యూ కట్టిన సినీ ప్రముఖుల్లో.. బాధిత కుటుంబాన్ని ఒక్కరైనా కలిసారా.సినీ ఇండస్ట్రీలో ఉన్న ప్రముఖులు ఏం కోరుకుంటున్నరో తెలియడం లేదని అన్నారు.వ్యాపారాలు చేసుకోండి... కానీ ప్రాణాలతో చెలగాటమాడటానికి మేం ఒప్పుకోము..మేం కుర్చీలో ఉన్నంత వరకు, అధికారంలో ఉన్నంత కాలం అలాంటి ఆటలు సాగవని హెచ్చరించారు.

## వారం - వర్జ్యం

తేది : 22-12-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం, మార్గశిరమాసం, దక్షిణాయనం, హేమంత ఋతువు, కృష్ణపక్షం,
సప్తమి మ.2.33
ఉత్తర పూర్తి
వర్జ్యం : మ.2.18-4.05
దు.సా.4.14-4.58
శుభసమయం : ఉ.6.00-7.00, 2) 5.50-6.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

మేషం : గతంలో చేయించిన ఇన్సూరెన్సులు ఉపయోగకారిగా పనిచేస్తాయి. నూతన పరిచయాలు పెరుగుతాయి.

వృషభం: కొంత ధనాన్ని ఆధ్యాత్మికంగా ఇస్తారు. ఉద్యోగస్థులకు అనుకూలంగా ఉంటుంది.

మిథునం: శాశ్వత ప్రయోజనాలు చేకూర్చే అధికారంగా పత్రాల మీద సంతకములు జరుగవచ్చు.

కర్కాటకం : అనుకున్న బదిలీ లభిస్తుంది. ప్రచురణ, స్టేషనరీ వ్యాపారస్థులకు అనుకూలం.

సింహం: సహోదర, సహోదరీ వర్గమునకు మీ శక్తికి మంచి సహాయ సహకారములు అందిస్తారు.

కన్య : పొదుపు చేసిన ధనాన్ని కొత్త పెట్టుబడిగా పెడతారు. క్రయ విక్రయాలలో లాభాలు.

తుల : లిటిగేషన్ మనస్తత్వము కలిగిన వారి వలన చికాకులు తప్పకపోవచ్చు.

వృశ్చికం: పిల్లల పురోగతి మీరు ఊహించిన దాని కన్నా మెరుగ్గా వుంటుంది. సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు.

ధనుస్సు: ఆశించిన విధంగా కాక పోయినా బ్యాంకు ఋణాలు మంజూరు అవుతాయి.

మకరం: గృహ ముందు కొన్ని సౌకర్యములను ఏర్పరుచుకుంటారు. పనులు సకాలంలో పూర్తి.

కుంభం: తపాలు వస్తువులను విడిపిస్తారు. కుటుంబ సభ్యులను కలిసి సంతోషంగా గడుపుతారు.

మీనం : మాటల చాతుర్యంతో అందరినీ ఆకట్టుకుని ముఖ్యమైన వనులను విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రాష్ట్రపతి ముర్ముకు ఘనంగా వీడ్కోలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు21:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది, పర్యటన విజయవంతంగా ముగిసింది. భారత రాష్ట్రపతి ఈ నెల 17 న హైదరాబాదుకు చేరుకున్నారు. ఈ 5 రోజుల పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి, సంక్షేమ పనులు, సాంస్కృతిక కార్యక్రమాలను రాష్ట్రపతి ప్రారంభించారు. ఈ పర్యటన ముగించుకుని శనివారం హాకింపేట ఎయిర్‌పోర్టు నుండి ప్రత్యేక విమానంలో ఢిల్లీ బయలుదేరే ముందు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, భారత గనుల మంత్రిత్వ శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ , మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు.

# ఇడి నోటీసులు!

>> కుమార్, విశ్రాంత ఈఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డి రూల్ బుక్‌ను అమలు చేయకుండా కెటిఆర్ చెప్పినదానికి గుడ్డిగా సంతకం పెట్టారని ఎసిబి అభియోగాలు మోపింది. ఈ అభియోగాలపైనే విచారణ చేబట్టిన ఎసి బి ఇందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే హెచ్ఎండిఎ సహా ఇతర సర్కారీ విభాగాల నుంచి సేకరించింది. ఎసిబి కేసులో కెటిఆర్‌ను పది రోజుల పాటు అరెస్టు చేయవద్దని హై కోర్టు ఆదేశాలు ఇవ్వడంతో ప్రస్తుతానికి వివరాలు సేకరించడం వరకే ఈ విభాగం అధికారులు పరిమితమవనున్నారు. కెటిఆర్‌ను విచారించే వీలుం దని తెలుస్తోంది. ఇక ఇదే కేసులో ఫిర్యాదిదారుగా వున్న సీనియర్ ఐఎఎస్ అధికారి మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ దానకిషోర్ వాంగ్మూలాన్ని ఎసిబి అధికారులు సోమ వారం నాడు నమోదు చేయనున్నారని తెలిసింది. శనివారమే ఆయన వాంగ్మూలం తీసుకోవాల్సి వున్నా పలు కారణాల చేత ఇది సోమవారానికి వాయిదా పడింది. ఎ సిబి వాంగ్మూలం తరువాత ఈడీ అధికారులు ఆయన వాంగ్మూలం తీసుకునే వీలుంది. దాన కిషోర్ వాంగ్మూలం తరువాత కెటిఆర్ సహా అర్వింద్ కుమార్, బిఎల్ఎన్ రెడ్డిలను ఎసిబి విచారించే వీలుంది. బంజారాహిల్స్‌లోని ఎసిబి ప్రధాన కార్యాలయంలో వీరి విచారణ జరిగే వీలుంది. మరోవైపు ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఈడీ అధికారులు సోమవారం నాడు కెటిఆర్ సహా అర్వింద్ కుమార్, బిఎల్ఎన్ రెడ్డిలకు ఈడీ నోటీసులు ఇవ్వనున్నట్లు సమాచారం. నోటీసుల తరువాత ఎన్ని రోజులకు విచారణ జరగనుందనేది అదే రోజు తేలనుంది.

## అసెంబ్లీ మీడియా పాయింట్

# రుణమాఫీపై ఎక్కడైనా చర్చకు సిద్ధం

### సభలో ఎన్నడూ లేనన్ని అబద్ధాలు చెప్పారు

### ఇడి, మోడీ కేసులకు భయపడే ప్రసక్తిలేదు

### మాజీ మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రైతు రుణమాఫీపై రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ చేశారు. రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లి లేదా అతడి నియోజకవర్గం కొడంగల్‌లో చర్చకు సిద్ధమా? అని ఛాలెంజ్ చేశారు. రేవంత్ వంద శాతమైందని చెబితే.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మాత్రం 70, 80 శాతం రుణమాఫీ అయ్యిందని చెబుతున్నారని గుర్తుచేశారు. రుణమాఫీపై తాను ఎక్కడైనా చర్చకు సిద్ధమని ప్రకటించారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం మీడియా పాయింట్‌లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి



మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. వానాకాలం రైతు బంధు ఎగొట్టింది ఎవడు అని మండి పడ్డారు. రేవంత్ రెడ్డి చెప్పిన మాటల్లో చిత్త శుద్ధి లేదని.. డిసెంబర్ 9వ తేదీన రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశాడని విమర్శించారు. రాష్ట్రంలో 25 శాతం మాత్రమే రుణమాఫీ అయ్యిందని... రేవంత్ రెడ్డి సభలో అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. పత్తి, కంది సాగు చేసే రైతులకు రెండో పంటకు రైతుబంధు వేయరా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో సాగు చేయని భూముల వివరాలు ఇవ్వండని మేము అడిగితే ప్రభుత్వం వివరాలు ఇవ్వడం లేదుని రైతు ఆత్మహత్యల మీద అబద్ధాలు చెప్తున్నార న్నారు. ఎన్‌సీఆర్‌బీ లెక్కల ప్రకారం కేసీఆర్ పాలనలో రైతు ఆత్మహత్యలు తగ్గాయని అని కేటీఆర్ వివరించారు. రైతు బంధు ప్రారంభమైన తరువాత రైతు ఆత్మహత్యలు తగ్గాయని స్పష్టం చేశారు. రైతు ఆత్మహత్యల శాతాన్ని తాము తగ్గించామని.. రేవంత్ రెడ్డికి చరిత్ర తెలవదు అని మండిపడ్డారు. తెలంగాణ ఎప్పటికీ మిగులు రాష్ట్రమేనని పదేండ్లలో లక్ష కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ, రైతుబంధు ద్వారా ఇచ్చాంమని వెల్లడించారు.

**ఇడికి, మోడీకి భయపడే ప్రసక్తే లేదు**

ఈడీ,మోడీలకు భయపడే ప్రసక్తి లేదని తనకు న్యాయస్థానాల మీద గౌరవం ఉందన్న కేటీఆర్‌అన్నారు. ఈడీ కేసును న్యాయస్థానంలోనే ఎదుర్కొంటానని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడించి తీరుతామని ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను హామీలపై ప్రజలు నిలదీయాలన్నారు. ఎన్ని కేసులు, శాపనార్థాల పెట్టినా ప్రజల పక్షాన పోరాడుతునే ఉంటామని హామీలు అమలు చేసే దాకా సీఎం రేవంత్‌ను వదిలిపెట్టమని కాంగ్రెస్‌ను నీడలా వెంటాడుతునే ఉంటామని పేర్కొన్నారు.

# పందిళ్ల సాగుకు ఉద్యాన శాఖ ప్రోత్సాహం

### కూరగాయల సాగుకు రూ.50 వేల ఆర్థిక సాయం

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** పందిళ్ల సాగు కింద కూరగాయల పెంపకానికి ఉద్యాన శాఖ ప్రోత్సాహం ఇవ్వాలని నిర్ణయించింది. రైతుల దృష్టిని ఉద్యాన పంటల వైపు మళ్లించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా సాగునీటి సౌకర్యం ఉన్న రైతులు పందిళ్ల సాగు చేసేందుకు ఆర్థికంగా చేయూత అందించనుంది. పందిళ్ల సాగు కింద బీర, కాకర, సొర, దొండకాయ, చిక్కుడు, బీన్స్, తదితర కూరగాయలు సాగు చేయవచ్చు. వీటికి టమాట, ఉల్లిగడ్డలా ధరల్లో హెచ్చు తగ్గులు ఉండవు. ఎప్పుడూ నికరంగా ధర ఉంటుంది. దీంతో ఓ వైపు రైతులకు లాభంతో పాటు, కూరగాయల కొరత ఏర్పడకుండా చూడాలనే ఉద్దేశ్యంతో ఉద్యాన శాఖ చర్యలు చేపట్టనుంది. రైతులు పందిళ్లతో కూరగాయల సాగు చేపట్టేలా అర ఎకరానికి రూ.50 వేల వరకు ఆర్థికంగా సాయం అందించనుంది. ఈ నిధులతో పందిళ్లకు రాతి స్తంభాలు(కడీలు), ఇనుప వైర్లు ఏ ర్పాటు చేసుకోవచ్చు. ఒక్కో రైతు 5 యూనిట్ల వరకు అంటే రెండున్నర ఎకరాల వరకు పందిళ్ల సాగు చేయవచ్చు. వీటి సాగుకు ముందుకొచ్చే రైతు లు దరఖాస్తు చేసుకున్న వెంటనే వారి పంట భూమిని అధికారులు పరిశీలించి అనుమతి ఇచ్చాక ఉద్యానశాఖకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంది. ప్రతీ గ్రామంలో కనీసం ఐదెకరాల్లో కూరగాయలు, ఆకుకూరలు సాగు చేయాలన్నది లక్ష్యం. జిల్లాలోని నేలలు, నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకొని, ఏ మండలంలో ఏయే పంటలు సాగు చేయాలనే అంశంపై ఉద్యానశాఖ కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది. గ్రామంలోకి ఇతర ప్రాంతాల నుంచి కూరగాయలు దిగుమతి కాకుండా రైతులు వారి పొలాల్లోనే సాగుచేసేలా అవగాహన కల్పిస్తున్నారు.

# ఉపరాష్ట్రపతి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయండి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

### 25, 26 తేదీల్లో ధన్‌ఖడ్ పర్యటన



**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 25, 26వ తేదీల్లోన రెండు రోజుల పాటు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పర్యటించ నున్నారు. ఈ నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్ల పై ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి శని వారం సచివాలయంలో ఉన్నతస్థాయి అధికారు లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి 25వ తేదీన మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి ఐసిఎఆర్ విజ్ఞాన కేంద్రాన్ని సందర్శిస్తారని, అక్కడే సేంద్రీయ విధానంలో సాగు చేస్తున్న 500 మంది రైతులతో ముఖాముఖిలో పాల్గొం టారని సిఎస్ తెలిపారు. 25వ తేది రాత్రి కన్హా శాంతివనంలో బస చేస్తా రని తెలిపారు. రాష్ట్రపతి పర్యటన జరిగే రెండు రోజుల పాటు బ్లూ బుక్ ప్రకారం అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో ఏర్పాట్లు చేయా లని ఆదేశించారు. రంగారెడ్డి, మెదక్ జిల్లా కలెక్టర్‌లు, ఉప రాష్ట్రపతి కార్యాలయంతో, రాష్ట్రం లోని అన్ని విభాగాల ఉన్నతాధి కారులతో సమన్వయం చేసుకుని పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సిఎస్ ఆదేశించారు. పోలీసు శాఖ పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్, బందోబస్తు చేయాలని డిజిపిని ఆదేశించారు. ఈ పర్యటనలో సరిపడా వైద్య సిబ్బందితో వైద్య సౌకర్యాలు కల్పించాలని ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. భారత ఉపరాష్ట్రపతి ప్రయాణించే దారిలో రహదారుల మరమ్మతులు చేపట్టాలని ఆర్‌అండ్‌బి శాఖకు సూచించారు. అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని టిఎస్ఎస్‌పిడిసిఎల్ ఎండిని ఆదేశించారు. అదే విధంగా అగ్నిమాపక శాఖ విభాగం తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. 26వ తేదీ ఉదయం ఢిల్లీకి తిరుగు ప్రయాణం వరకు సంబంధిత విభాగాల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సిఎస్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిజిపి జితేందర్, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, రవాణా, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, జిఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, ఫైర్ సర్వీసెస్ డిజి నాగిరెడ్డి, టిఎస్ఎస్‌పిడిసిఎల్ ఎండి ముషారఫ్ అలీ, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ హరీష్, ప్రొటోకాల్ డైరెక్టర్ వెంకట్‌రావు, రంగారెడ్డి, మెదక్ జిల్లాల కలెక్టర్లు, అధికారులు, ఆర్‌జిఐ ఎయిర్‌పోర్టు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అండగా ఉంటాం.. న్యాయ సలహాలు అందిస్తాం

### హైడ్రా సదస్సులో

### న్యాయనిపుణుల వెల్లడి

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** చెరువుల పరిరక్షణ, పునరుజ్జీవనానికి కృషి చేస్తున్న హైడ్రాకు తగిన న్యాయ సలహాలు అందించడానికి ఎళ్లప్పుడూ అందుబాటులో ఉంటామని న్యాయ నిపుణులు వెల్లడించారు. ప్రభుత్వ స్థలాలతో పాటు రహదారులు, పార్కులు కబ్జా కాకుండా కాపాడుతున్న హైడ్రాను న్యాయ నిపుణులు అభినందించారు. చెరువుల పరిరక్షణ, ప్రభుత్వ భూములను కాపాడడంలో తలెత్తుతున్న ఇబ్బందులు, న్యాయపరమైన అంశాలలో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయాలపై శనివారం హైడ్రా కార్యాలయంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సులో పలువురు న్యాయ నిపుణులతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేసిన విశ్రాంత అధికారులు పాల్గొని సూచనలు చేస్తూ అనేక అంశాలపై సందేహాలను నివృత్తి చేశారు. చెరువులను పునరుద్ధరించడం.. వరద కాలువలను సజీవంగా ఉంచడంతోనే నగరానికి వరద ముప్పు తప్పుతుందని నిపుణులు సూచించారు. గొలుసుకట్టు చెరువులు లింకు తెగిపోవడంతో 2 సెంటీమీటర్లు దాటి వర్షం పడితే నగర రహదారులు, లోతట్టు ప్రాంతాలు నీట మునుగుతున్నాయని.. చెరువుల పరిరక్షణ, ప్రభుత్వ భూముల సంరక్షణకు సంబంధించి చట్టాలున్నప్పటికీ వాటిని అమలు పటిష్టంగా అమలు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని హైడ్రా తీసుకు వచ్చి.. భవిష్యత్ తరాలకు పర్యావరణంతో కూడిన మెరుగైన జీవనాన్ని అందిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.




న్యాయనిపుణులతో సమావేశమైన హైడ్రా కమిషనర్ రంగనాథ్

చెరువు శిఖం భూముల విషయంలో ప్రైవేటు పట్టాలున్న వారు వ్యవసాయం మాత్రమే చేసుకోవాల్సి ఉందని మరే ఇతర హక్కులు ఉండవన్నారు. అలాగే చెరువుల బఫర్ జోన్లలో మట్టితో నింపేసి.. వారి స్థలం ముంపు ప్రాతంలో లేదని చూపించే ప్రయత్నాలను ఎన్ఆర్ ఎస్ఏ, సర్వే ఆఫ్ ఇం డియా, గ్రామీణ మ్యాప్‌ల ద్వారా నివారించ వచ్చునన్నారు. చెరు వులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అనుమతి లేని లేఔట్ల లోని ఇంటి స్థలాలను రిజిస్ట్రేషన్ చేయడానికి అవకాశం లేని వ్యవస్థ రావాలని సూచిం చారు. అలాగే మాస్టర్ ప్లాన్‌లో ప్రజావసరాలకు ఉద్దే శించిన స్థలాలు దుర్వి నియోగం అయితే నేరుగా చర్యలు తీసుకోవచ్చునన్నారు. హెచ్ ఎం డీఏ పరిధిలోకి గ్రామాలు చేరినప్పుడు గ్రామపంచాయతీ లే ఔట్లు ఎట్టి పరిస్థితుల్లోనూ చెల్లవని లే ఔట్లలో 30 శాతం భూమిని ప్రజావసరాలకోసం కేటాయిం చాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో హైకోర్టు సీనియర్ న్యాయవాదిమహేందర్ రెడ్డి, కె. రవీందర్‌రెడ్డి,శ్రీ సీహెచ్. జయకృష్ణ, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ ఎన్. శ్రీనివాస్ రావు, సీసీఎల్ఏ రిటైర్డ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి. మధుసూధన్, ప్రొఫెసర్ డా.పి. రాజ్ గోపాల్ తో పాటు పలువురు సీనియర్ న్యాయవాదులు, వివిధ శాఖలకు చెందిన నిపుణులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో సభ ప్రారంభ సమయపాలనపై రగడ

## హరీశ్‌రావు వర్సెస్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



**హైదరాబద్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** అసెంబ్లీలోకి స్పీకర్ రాగానే ప్రతిపక్షం సభ్యులు హరీష్‌రావు లేచి ఈ సెషన్‌లో ఏరోజు కూడా సభ సమయానికి మొదలు కాలేదని తన అభ్యంత రాలు తెలిపారు. పదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో సరైన సమయానికి సభ ప్రారంభం అయ్యే దని ఆయన గుర్తుచేశారు. అందరికి ఆదర్శంగా ఉండాల్సిన మనమేఇలా వ్యవహరించడం కరెక్టు కాదని హరీశ్ రావు స్పీకర్ అన్నారు. శనివారం ఉదయం 10:10కి సభ ప్రారంభమైంది. కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు సభను కించపరచడం రోజూ ఆనవాయితీ అలవాటుగా మారింది అన్నారు. ఎప్పుడు మొదలు పెట్టామని కాదు ప్రజా సమస్యలపై ఎంతసేపు చర్చించామన్నదే ముఖ్యమనిచెప్పారు. అలాగే అని ముఖ్య బిల్లులలో ఏరోజు చర్చకు రానివ్వలేని,ఆఖరికి వారుపెట్టిన ప్రివేలేజ్ మోషన్‌బిల్లుపై ప్రిపేర్ అయ్యి వస్తామని కోరితే సమయం ఇచ్చారని దానినికూడా ఉపయోగిం చుకో కుండా చర్చ జరుగనివ్వలేదని మండిపడ్డారు. సభకే రానీ మీ నా యకుడు సభా ప్రతిష్ఠను దిగజారు స్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజల్లో సభ జరగంలేదని దుష్ప్రచారం చేయడం మొదలైందని అన్నారు.

# మానసిక ఆరోగ్యానికి అత్యుత్తమ ప్రక్రియ ధ్యానం

### ఐక్యరాజ్యసమితిలో పండిట్ రవిశంకర్ ప్రసంగం



**న్యూయార్క్, డిసెంబరు 21:** మానసిక ఆరోగ్యానికి ధ్యానం అత్యుత్తమ ప్రక్రియ అని ఆర్ట్‌ఆఫ్ లివింగ్ వ్యవ స్థాపకుడు పండిట్ రవిశంకర్ పేర్కొ న్నారు. ప్రస్తుతంప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న మానసిక ఆరోగ్య సవాళ్లకు ధ్యానం ఒకపరిష్కార మార్గం అని రవిశంకర్ బోధించారు. ఐక్యరాజ్య సమితిలో ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ఆయన కీలక ప్రసంగం చేసారు. ధ్యానం అనేది విలాసప్రక్రియ ఎంతమాత్రం కాదని ప్రస్తుత తరుణంలో ఇదొక అవసరమని ఆయన అన్నారు. అన్ని దేశాలు కూడా శాంతిఅభ్యాసనకు ప్రాధాన్యతనివ్వాలని, యువతలో మరింతగా అవగాహణ పెంచి వారి వ్యతిరేకభావాలను అణుచుకునేందుకు ధ్యానం సరికొత్త అస్త్రంగా మలుచు కునే విధంగా వారిని చైతన్యపరచాలని కోరారు. అంతర్జాతీయ రక్షణ, భద్రత, శాంతికి ముప్పు ఏర్పడుతున్నదని ఆయన పేర్కొంటూ ప్రతి ఒకరికి ధ్యానం ప్రాధాన్యతను తెలియజెప్పాలన్నారు. చిన్నారులచేతికి ఆయుధాలు, మధ్య ప్రాచ్యం, ఆఫ్రికా దేశాల్లో పెచ్చరిల్లుతున్న హింస, ఉక్రెయిన్ యుద్ధం వంటివి సమితి ప్రసంగంలో రవిశంకర్ ప్రస్తావిం చారు. సమితి ఛాంబర్ ఆధ్వర్యం లో జరిగిన ఈకార్యక్రమంలో రవిశంకర్ ప్రపంచ శాంతి సామరస్య వాతా వరణానికి ధ్యానం వేదిక కావాలని అన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్స వాన్ని ప్రతియేటా ఇకపై ఇదేరోజున జరుపుకుంటామని అన్నారు. దైనందిన జీవి తంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు ధ్యానం ఎంతో ప్రశాం తత నిస్తుందని ఆయన వివరించారు. భారత్‌తోపాటు లీచెన్‌స్టీన్, శ్రీలంక, నేపాల్, మెక్సికో, ఆండోర్రా వంటి దేశాలతోపాటు మరి కొన్ని దేశాలు శీతా కాలంలో వస్తున్న ఈ రోజును ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ప్రకటించాలని సూచించారు. భారత్ చొరవతో ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతి నిధుల సభ కూడా ఈరోజును ధ్యానదినోత్సవంగా ఆమోదించింది. కార్య క్రమంలో జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు ఫిలెమన్ యాంగ్ మాట్లాడుతూ ధ్యానం వల్ల నమ్మకం, సాంప్రదాయాలు కూడా పెరుగుతాయని, ధ్యానమౌనం విశ్వ వాస్తవికతను ప్రతిబింబిస్తుందని అన్నారు.

# పెండింగ్ బిల్లులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి

### తీర్మానం చేసిన టిజిఒ రాష్ట్రకార్యవర్గం

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉద్యోగుల పెండింగ్ బిల్లులను యుద్ధ ప్రాతిపదికన క్లియర్ చేయాలని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్(టీజీవో) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. శనివారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలు చేసినట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, రాష్ట్రన ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. 1/1/23, 1/7/23, 1/1/24, 1/7/24 ఇవ్వాల్సిన నాలుగు కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలని తీర్మానం చేశారు. ఉద్యోగుల ఆరోగ్యం రక్షణ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు. సీపీఎస్‌ని రద్దు చేయాలని, వేతన సవరణ కమిటీ నివేదకను వెంటనే తెప్పించుకుని 40 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని తీర్మానించినట్టు తెలతిపారు. స్థానికత ప్రాతిపదికన అదనపు పోస్టులు సృష్టించి 317 జీవోను అమలు చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో పదోన్నతుల కమిటీలను సకాలంలో ఏర్పాటు చేసి పదోన్నతులను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల సమయంలో నిర్వహించిన బదలీ చేసిన ఉద్యోగులను తిరిగి పూర్వ స్థానాలకు చేర్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# నీట మునిగి తల్లి, ఇద్దరు చిన్నారుల మృతి

### చెరువులో బట్టలు ఉతకడానికి వెళ్లగా దారుణం

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 21, ప్రభాతవార్త:** బట్టలు ఉతకడానికి పిల్లలతో కలిసి చెరువు వద్దకు వెళ్లిన తల్లితో సహా ఇద్దరు పిల్లలు చెరువులో మునిగి ప్రాణాలు కోల్పోయిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలం పోమాల్ గ్రామం పెద్దచెరువు వద్ద చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సరోజ తన ముగ్గురు పిల్లలతో కలిసి పెద్ద చెరువు వద్దకు చేరుకుంది. ఆమె బట్టలు ఉతుకుతుండగా ముగ్గురు పిల్లలు ఆడుకుంటూ చెరువులోకి జారిపోయారు. బిడ్డలను కాపాడేందుకు వెళ్లి తల్లి కూడా చెరువులో మునిగి పోయింది. ముగ్గురు పిల్లల్లో తేజ అనే చిన్నారి ప్రాణాలతో బయటపడగా తల్లి సరోజతో సహా ఇద్దరు పిల్లలు నీట మునిగిపోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ చూపండి

### రాష్ట్రపతిని కోరిన మంత్రి సీతక్క

**ములుగు జిల్లా ప్రభాతవార్త:** గత ప్రభుత్వ వైఫల్యాలతో నిధుల లేమితో ఆదివాసీ పల్లెల్లో,గిరిజన తండాల్లో కుంటుపడిన అభివృద్ధిపై మంత్రి సీతక్క దృష్టి సారించారు. మారుమూల పల్లెలలో ఏళ్ల తరబడి సమస్యల వలయంలో మగ్గుతున్న ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం సీతక్క ముందడుగు వేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసి ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేలు పార్టీలకతీతంగా ఎస్టీల అభివృద్ధి పై రాష్ట్రపతితో సమావేశం నిర్వహణకు మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఒక్కతాటిపై కదిలారు. ఈ సమావేశానికి బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం వేదికగా మారింది.రాష్ట్రపతి ద్రౌపతి ముర్మూతో ప్రత్యేకంగా భేటీ అయిన వీరు మంత్రి సీతక్క అధ్యక్షతన గిరిజన ఆదివాసి ప్రజల అభివృద్ధిపై 15 నిమిషాల పాటు చర్చ జరిపారు. రాష్ట్రంలో ఎస్టీల సమస్యలపై, వారి ఆర్థిక పరిస్థితి పై,వారికి సంక్షేమ ఫలాల అభివృద్ధి కోసం చేపట్టిన వివిధ రకాల కార్యక్రమాల వివరాలను రాష్ట్రపతికి తెలియపరిచారు.గత రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో ఆదివాసుల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని,గత ప్రభుత్వ చిన్న చూపుతో అభివృద్ధిలో ఎస్టీలు మరొక పది సంవత్సరాలు



వెనక్కి వెళ్లారని ఆవేదన చెందారు.తెలంగాణ రాష్ట్రంలోని గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు వచ్చేలా ప్రత్యేక చొరవ చూపాలని రాష్ట్రపతిని ఎమ్మెల్యేలు కోరారు. గిరిజనుల పెద్దదిక్కుగా వారి అభివృద్ధికి కేంద్రం నిధులు మంజూరు అయ్యేలా చూడాలని రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యేల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన రాష్ట్రపతి గిరిజనుల సంక్షేమం కోసం కేంద్రం నుంచి ఎన్ని నిధులు వస్తున్నాయి, ఎక్కడెక్కడ ఖర్చు చేస్తున్నారు, ఇంకా ఎన్ని నిధులు కావాల్సి ఉంది అనే అంశాలపై ఎప్పటికప్పుడు ఎస్టీ ఎమ్మెల్యేలతో సమీక్షలు నిర్వహించి కేంద్రానికి నివేదిక అందజేయాలని రాష్ట్రపతి ఆమోదం ఆదేశించారు.

# భూభారతి బిల్లుకు శాసనమండలిలో ఆమోదం

### ధరణిలో లోపాలున్నందున కొత్త చట్టం

### మండలిలో బిల్లును ప్రవేశపెట్టిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** శాసనమండలి సమావేశాల్లో శనివారం మూడు సవరణ బిల్లులతోపాటు.. భూభారతి బిల్లుపైనా చర్చ జరిగింది. భూభారతి బిల్లును సభ ఆమోదించింది. భూభారతి బిల్లును రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండలిలో ప్రవేశ పెట్టారు. బిల్లు ప్రవేశ పెడుతూ..4 కోట్ల తెలంగాణ ప్రజలకు నేరుగా ఉపయోగపడే భూభారతి రానున్న కాలంలో దేశంలోని ఎన్నో రాష్ట్రాలకు మార్గదర్శి కానుందన్నారు. ఇటువంటి బిల్లును చూసి బీఆర్ఎస్ నేతలకు కన్నుకుట్టిందన్నారు. భూభారతి పూర్తిగా అమలులోకి వస్తే గత ప్రభుత్వ పెద్దలు దోచుకున్న భూముల వివరాలు బయటపడతాయని.. అప్పుడు తెలుస్తుంది ఈ చట్టం పవర్ ఏమిటో అని మంత్రి సభలో తెలిపారు. 2024 భూభారతి చట్ట మా ఇందిరమ్మ ప్రభుత్వానికి శ్రీరామరక్ష అని.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భూ భారతి చట్టం మాకు రెఫరండమేనని అన్నారు. మన దేశంలో కానీ రాష్ట్రంలో కానీ 2014కు ముందు కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు ...సంస్కరణలు ... చట్టాలు ఈనాటి వరకు కూడా రైతులకు సామాన్యులకు ఎంతో మేలు చేశాయన్నారు. 2020 నూతన రెవెన్యూ చట్టం... మరియు ధరణి పోర్టల్ కర్త, కర్మ, క్రియా అయిన ఆనాటి ముఖ్యమంత్రి... ఈనాటి ప్రతిపక్ష నేత కేసీఆర్ తెలంగాణ సమాజంలో సృష్టించిన విధ్వంసం ఏమిటో ఇక్కడ ఉన్న అందరికీ తెలుసన్నారు. గత ప్రభుత్వం చేసిన దాష్టికానికి తెలంగాణ ప్రజానీకం అనుభవించిన బాధలు అన్నీ.. ఇన్నీ కావన్నారు. ధరణి పేరిట కేసీఆర్ సర్కారు చేసిన నిర్వాకం తెలంగాణ రైతాంగం పాలిట ఒక భూతంగా మారిందన్నారు. గడీల మధ్య కూర్చొని ఇద్దరు వ్యక్తులు కుట్రపూరితంగా, మోసపూరితంగా తీసుకొచ్చిన ధరణి చట్టం వల్ల అన్నెం పుణ్యం ఎరగని అమాయక రైతులు రోడ్డున పడ్డారని పొంగులేటి ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్కా మ్యుటేషన్ చేసే ముందు విచారణ చేసే అధికారం లేకపోవడంతో భాగపంపకాలలో అన్నాదమ్ముళ్ల మధ్యన ఆస్తి తగాదాలు పెరిగాయన్నారు. ఈ నేపథ్యంలోనే భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా భూభారతి చట్టమని మంత్రి పొంగులేటి సభలో చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి విస్తృతస్థాయిలో అభిప్రాయాలను, సూచనలు సలహాలను స్వీకరించడం జరిగిందన్నారు. ఈ బిల్లు దేశానికే దిక్సూచిగా ఉంటుందని చెప్పడానికి గర్వపడుతున్నాను. ఒక విధంగా చెప్పాలంటే జాతీయస్థాయిలో నెంబర్ వన్ గా దేశానికి ఆదర్శంగా ఒక రోల్ మోడల్ గా ఈ చట్టం ఉండబోతుందన్నారు. చర్చ అనంతరం సభ భూభారతి బిల్లుకు ఆమోదం తెలిపింది.

# పటాన్‌చెరులో అంతర్రాష్ట్ర డ్రగ్స్ ముఠా అరెస్టు

### మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం

### కోటి విలువైన కిలో ఎండిఎంఎ స్వాధీనం

### సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేశ్




మీడియా సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ రూపేష్

**పటాన్‌చెరు, డిసెంబరు 21, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో డ్రగ్స్ విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న అంతర్రాష్ట్ర డ్రగ్స్ ముఠాను అరెస్టు చేసి కోటి రూపాయల విలువైన వెయ్యి గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూర్ రూపేష్ తెలిపారు. శనివారం పటాన్ చెరు పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ రూపేష్ విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ నెల 20వ తేదీ సాయంత్రం ఐదు గంటల సమయంలో స్థానిక పోలీసులకు, తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో కు అందిన నమ్మదగిన సమాచారం మేరకు పటాన్ చెరు మండల పరిధిలోని ఇస్నాపూర్ జాతీయ రహదారి సమీపంలో ఇద్దరు వ్యక్తులు అనుమా నాస్పదంగా సంచరి స్తుండగా అదుపులోకి తీసుకొని విచారించడం జరిగిందని తెలిపారు. విచారణలో మహారాష్ట్ర రాజధాని ముంబైకి చెందిన అబ్దుల్ హమీద్ షేక్, ముఖేష్ దూబె అనే ఇద్దరు వ్యక్తులు నూతన సంవత్సర వేడుకల కోసం హైదరాబాద్ లోని కస్టమర్లకు విక్రయించేందుకు హైదరా బాద్ చెందిన షేక్ అమీర్ అనే వ్యక్తి కోసం వెయ్యి గ్రాముల నిషేధిత ఎండి ఎంఏ డ్రగ్స్‌ను తీసుకొని వచ్చినట్లు తెలిపారు. దీనిని ఢిల్లీలో ఉంటున్న జెమ్మీ, జిన్ని అనే ఇద్దరు నైజీరియన్ల వద్ద కొనుగోలు చేసినట్లు నిందితులు తెలిపారు. ఢిల్లీలో గ్రాముకి వేయి రూపాయలకు కొనుగోలు చేసి, హైదరాబాదులో 4 వేల నుండి 5 వేల రూపాయలకు విక్రయిస్తున్నారని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ తయారు, రవాణా, విక్రయిస్తున్న సమాచారం తెలిస్తే వెంటనే జిల్లా నార్కోటిక్ బ్యూరో (8712656777) నెంబర్ కు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. ఈ సమావేశంలో నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీ సాయి చైతన్య, డీఎస్పీలు శ్రీధర్, రవీందర్ రెడ్డి, సీతారాం, సీఐలు వినాయక్ రెడ్డి, రమేష్ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# యజమాన్యం నిర్లక్ష్యంతో విద్యార్థి మృతి

### మూడు గంటల పాటు రోడ్డుపై బైఠాయింపు

**వనపర్తి క్రైమ్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న పెబ్బేర్ రహదారి సమీపంలో ఉన్న రేడియంట్ పాఠశాలలో విద్యార్థి విద్యుత్ ఘాతకానికి మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. పలువురు వివరాల ప్రకారం వనపర్తి జిల్లా చిన్నంబాయి మండలం పెద్ద మారు గ్రామానికి చెందిన శిరీష ,భాస్కర్ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. హరీష్ (15), గౌతమ్ ఇద్దరు ఒకే దగ్గర వనపర్తి రేడియంట్ పాఠశాల హాస్టల్ లో ఉండి విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. 9వ తరగతి చదువుతున్న హరీష్, లోకేష్ లు ఎవరికి తెలియకుండా ఉదయాన్నే పాఠశాల పక్కనే ఉన్న వేరుశనగ పొలం వద్దకు వెళ్లారని పొలానికి పెట్టిన కరెంటు వైర్లు గమనించని హరీష్ వేరుశనగ కోసం దాటేందుకు ప్రయత్నిస్తుండగా విద్యుత్ వైర్లు తగిలి అక్కడికక్కడ మృతి చెందాడు. జరిగిన సంఘటన గురించి మరో విద్యార్థి వెంటనే పాఠశాల యజమానానికి సమాచారం అందించడంతో అప్పటికే విద్యార్థి మృతి చెందాడు. మృతి చెందిన విద్యార్థి కుటుంబ సభ్యులు బిడ్డను చూసి కన్నీరు మునిరయ్యారు. ఈ సంఘటన జరగడంతో విద్యార్థులను పాఠశాలలో ఉంచి. ఉపాధ్యాయులు పాఠశాలకు తాళాలు వేసి వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘం నాయకులు, ఆయా పార్టీ నాయకులు పాఠశాలకు చేరుకుని పరిస్థితులను పరిశీలించి రోడ్డుపైనే ధర్నా చేపట్టారు. విద్యార్థి మృతికి కారణమైన పాఠశాల యజమానిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘం నాయకులు పాఠశాలను ముట్టడించారు. పోలీసులు ఆందోళనలు చేపట్టకుండా అడ్డుకున్నారు. అనంతర విద్యార్థి సంఘం నాయకులు పాఠశాల గేటును దాటుకొని పాఠశాల భవనం పైకి దూసుకెళ్లారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించి మృతి చెందిన కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు ధర్నా విరమించమని మాట్లాడారు. స్పందించిన డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ కృష్ణ విద్యార్థి సంఘం నాయకులతో మాట్లాడి నచ్చజెప్పి ప్రయత్నం చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని వారు వెల్లడించారు.

# విశ్వనగరంగా విరాజిల్లనున్న అమరావతి

**ఘంటా విజయకుమార్**

విశ్వనగరంగా ఏపీ రాజధానిని తీర్చిదిద్దే దిశలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తోంది. గత అయిదేళ్ల అంగుళం కూడా కదలని రాజధాని అమరావతి నిర్మాణం పనులు ఇప్పుడు చకచక ముందుకు సాగుతున్నాయి. దాదాపు నాలుగేళ్లుగా రాజధాని పోరుచేసిన అమరావతి అమ్మల కన్నుల్లో ఆనంద భాష్పాలు నిండగా అంతర్జాతీయ స్థాయి రాజధాని రూపుదిద్దుకుంటుంది. ఈ రాజధాని విషయంలో గతాన్ని ఇప్పుడు తలుచుకోకుండా ముందుకు ఒక స్థిర సంకల్పంతో సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందుకు కేంద్రం ప్రపంచబ్యాంకు, ఆసియా బ్యాంకు సహకరిస్తున్నాయి. భారీగా విరాళాలు ఇవ్వడానికి ముందుకు రావడమే కాకుండా, కొంత మొత్తాలను మంజూరు చేసాయి. ఇక రాజధాని అమరావతిలో మరో రూ. 24,276.83 కోట్ల పనులు చేపట్టేందుకు సీఆర్‌డీఏ అథారిటీ ఆమోద ముద్ర వేసింది. రాజధానిలో ప్రధాన రహదారులు, రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన అన్నదాతలకు స్థలాలు కేటాయించిన ఎల్‌పీఎస్ లేఅవుట్‌లలో మౌలిక సదుపాయాల కల్పన, అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్, విభాగాధిపతుల కార్యాలయ భవనాల (టవర్ల) నిర్మాణాలకు సంబంధించిన ప్రతిపాదనలకు సీఆర్‌డీఏ నిర్ణయించింది. దీనితో కలిపి ఇప్పటివరకు రూ. 45,249.24 కోట్ల పనులకు ఆమోదం లభించింది. దీంతో టెండర్లు పిలువడానికి ప్రభుత్వం సిద్ధమవుతుంది. రాజధానిలో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రభుత్వ భవనాలను నిర్మించడానికి మొత్తం రూ. 62,000 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసారు. ఆ దిశలో మిగతా పనులకు వీలైనంత త్వరలో అనుమతులు తీసుకుని టెండర్ల ప్రక్రియను వేగవంతం చేస్తారు. ఇదేక్రమంలో 20 సివిల్ పనులను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పనులకు 11 వేల 467 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని స్పష్టం చేసింది. ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ సంయుక్తంగా ఇవ్వనున్న రుణంతో ఈ పనులు చేపట్టేలా కార్యాచరణ సిద్ధమౌతుంది. ప్రభుత్వం ఆమోదించిన పనుల్లో గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు, ఉద్యోగుల నివాస అపార్ట్‌మెంట్లు, ఐఎఎస్ అధికారులు, ఎమ్మె ల్యే, ఎమ్మెల్సీ నివాసాల నిర్మాణాలున్నాయి. న్యాయమూర్తులు, మంత్రులు, సీనియర్ ఐఎఎస్ అధికారుల బంగ్లాల నిర్మాణం కోసంనిధుల మంజూరుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రభుత్వ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా సచివాలయ టవర్లు, అసెంబ్లీ, రాజధాని పరిధిలో మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం నిధులను వెచ్చించాలని నిర్ణయించింది. హ్యాపీ నెస్ట్ ప్రాజెక్ట్‌లో



భాగంగా 1200 ఫ్లాట్స్‌తో నిర్మించనున్న12 టవర్ల నిర్మాణానికి రూ.984కోట్లు ప్రభుత్వం ఖర్చుచేయనుంది. అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగును వెడల్పు చేయటంతో పాటు శాఖమూరు, నీరుకొండ దగ్గర రిజర్వాయర్ నిర్మాణం కోసం రూ.1585 కోట్లు వెచ్చించనుంది. రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ లే అవుట్‌లలో రోడ్లు, మౌలిక వసతుల కోసం ఇప్పటికే 3,859కోట్లు కేటాయించింది ప్రభుత్వం. జనవరిలో పనులు ప్రారంభించి, మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేసేలా అడుగులు వేస్తోంది. అమరావతి అభివృద్ధిలో భాగంగా తొలిదశలో రూ.15వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. అత్యున్నత ప్రమాణాలతో అమరావతిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. ట్రంకురోడ్లను నిర్మిస్తారు. వరద నీటి నిర్వహణ పనులు, రిజర్వాయర్ల పునరుద్ధరణ, వరదను తట్టుకునే వ్యవస్థలను నిర్మిస్తారు. స్వచ్ఛమైన నీటిసరఫరా వ్యవస్థ, రోడ్లు, పార్కులు, హరిత నిర్మాణాలు చేపడుతారు. అత్యున్నత ప్రమాణాలతో ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వంయోచిస్తోంది. అందుకు అనుగుణంగానే అడుగులు పడుతున్నాయి. రాష్ట్రానికి మూడు రాజధానులుంటాయని ప్రకటించడంతో అమరావతి ఉద్యమానికి బీజం పడింది. గతంలో ప్రభుత్వం ప్రకటించినట్లుగా రాష్ట్ర రాజధానిగా అమరావతినే ఉంచాలని కోరుతూ రాజధాని కోసం భూమిని ఇచ్చిన రైతులు ఈ ఉద్యమంలోపాల్గొన్నారు. 2014-2018 ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతం భారతదేశంలోని అత్యంత ప్రాచీన మానవ ఆవాస స్థానాలలో ఒకటి. ఈ ప్రాంతానికి కనీసం రెండు సహస్రాబ్దాల నాటి చరిత్ర ఉంది. శాతవాహనులు, ఇక్ష్వాకుల వంటి చారిత్రికక రాజవంశాలు ఈప్రాంతాన్ని పాలించాయి. ధాన్యకటకం వంటి నగరాలతో ఈ ప్రాంతానికి సంబంధంఉంది. ప్రస్తుతంమంత్రులు, జడ్జిలు, ఇతర బంగ్లాలకు రూ.41 వేలకోట్ల టెండర్లు పిలిచామని గుర్తుచేశారు. అందులో రూ.30వేల కోట్ల టెండర్లకు సంబంధించి పనులు ఇప్పటికే మొదలయ్యాయని వివరించారు. అమరావతి రాజధాని పనులపై మంత్రి నారాయణ మీడియా సమావేశం నిర్వహించారు. నీరుకొండ, కృష్ణాయ పాలెం, శాఖమూరి వద్ద రిజర్వాయర్ నిర్మాణం చేపడతామని, ఉండవల్లి వద్ద 7,350 క్యూసెక్కులు పంపింగ్ చేసేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు సైతం రూ.15 వేలకోట్ల రుణం ఇస్తుందని గుర్తుచేశారు. ఇంజినీర్ల కమిటీ నివేదిక ప్రకారం సీఆర్‌డీఏ ముందుకెళ్తుంది. 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో మూడుకాలువలు వస్తున్నాయన్నారు. వైకుంఠపురం, లామ్‌సహా మిగతాచోట్ల రిజర్వాయర్‌లు పెట్టాలని నెదర్లాండ్స్ కంపెనీ సూచించిందని తెలిపారు. మళ్లీ టెండర్లు పిలవాలంటే కనీసం 1015శాతం ధరలు పెరుగుతాయి. ప్రభుత్వం నియమించిన సాంకేతిక కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు 2014-19 మధ్య పనులు చేపట్టి, గత ఐదేళ్లుగా నిలిచిపోయిన టెండర్లను రద్దు చేసేందుకు సీఆర్డీ అథారిటీ ఆమోదం తెలిపింది. రహదారులు, అఖిల భారత సర్వీసు అధికారుల క్వార్టర్స్, అసెంబ్లీ, హైకోర్టు భవనాలు, న్యాయవాదుల బంగ్లాలు, మంత్రుల నివాసాలతో పాటు ఇతర నిర్మాణాలకు ప్రస్తుత అంచనాల మేరకు డిసెంబర్ 31లోగా మళ్లీ టెండర్లు పిలుస్తామని మంత్రి వెల్లడించారు. ఐకానిక్ భవనాలుగా నిర్మిస్తున్న హైకోర్టు, అసెంబ్లీ భవనాలకు మాత్రం జనవరి చివరిలోగా టెండర్లు పిలుస్తామని చెప్పారు. అన్ని పనుల్ని మూడేళ్లలో పూర్తిచేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు నారాయణ వివరించారు. రాజధాని అమ రావతిలో శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, అఖిల భారత సర్వీసు(ఏఐఎస్)ల అధికారుల కోసం నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్ టవర్లలో పెండింగ్ పనులు పూర్తి చేయడంపై సీఆర్‌డీఏ దృష్టిసారించింది. ఈ క్రమంలోనే రూ. 524.70కోట్లతో అంచనాలనుసిద్ధంచేసింది. ఇందు కోసం నూతన టెండర్లు పిలిచేందుకు సీఆర్‌డీఏనుంచి అనుమతి లభించింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అఖిల భారత సర్వీసుల అధికారులకు రాజధాని పరిపాలన నగరంలో, సీడ్‌యాక్సెస్ రహదారికి పక్కనే సిల్ట్, ఆపైన 12 అంతస్తులతో (ఎస్+12) 18 టవర్లు నిర్మిస్తున్నారు. 432అపార్ట్‌మెంట్ యూనిట్‌లు(ఫ్లాట్‌లు) సిద్ధం చేస్తున్నారు. టెండర్లు పిలిచి, పనులు అప్పగించినప్పటి నుంచి తొమ్మిది నెలల్లోగా టవర్లను అందుబాటులోకి తేవాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటివరకు ఈటవర్లపై సీఆర్‌డీఏ రూ.444.05 కోట్లు ఖర్చుచేసింది. వైఎస్సార్సీపీ సర్కార్అమరావతిపై కక్షగట్టి పనులు నిలిపేసింది. ఐదు సంవత్సరాల విరామంతర్వాత ఇప్పుడు వాటిని మళ్లీ చేపట్టి, పూర్తి చేయాలంటే అంచనావ్యయం గణనీయంగా పెరుగుతోంది. 18 టవర్ల నిర్మాణాన్ని 2017లో రూ.700కోట్ల అంచనా వ్యయంతోప్రారంభించారు. 2019లో వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చేనాటికే 18టవర్ల సివిల్‌స్ట్రక్చర్ల నిర్మాణం దాదాపుగా పూర్తయింది. 2014-2019 మధ్యవాటి నిర్మాణానికిసీఆర్‌డీఏ రూ.395.65కోట్లు వెచ్చించింది. ప్రధానంగా క్లబ్‌హౌస్, వాటర్ సంప్, పోడియం వంటి నిర్మాణాలు, ఫ్లోర్‌లు, ఫాల్‌సీలింగ్ వంటి ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్ పనులు, ప్లంబింగ్, ఎలక్ట్రికల్ వంటి పనులు, రోడ్లు, మురుగునీటి పారుదల వ్యవస్థలు, ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్‌లు, ట్రాన్స్‌ఫార్మర్‌లు, చిల్లర్ యూనిట్లఏర్పాటు వంటి పనులు మిగిలాయి. మొత్తం టవర్లు పనుల పూర్తికి పన్నులతో కలిపి రూ.524.70కోట్లు ఖర్చుఅవుతుందని సీఆర్‌డీఏ అంచనా వేసింది. అంటే ఇప్పటికే ఖర్చుచేసిన రూ. 444.05 కోట్లుకలిపితే రూ.968.75 కోట్లు కానుంది.

రాజధాని అమరావతి నిర్మాణంలో ఏపీలోని నిరుద్యోగ యువతను భాగస్వాముల్ని చేయడం ద్వారా వారికి ఉపాధి కల్పించే దిశగాకూటమి ప్రభుత్వం సమాయత్తమవుతోంది. వివిధరంగాల్లోని వారికిమెరుగైన శిక్షణద్వారా వృత్తి నైపుణ్యాలు పెంచిరాజధాని నిర్మాణంలో భాగస్వాముల్ని చేయనున్నారు. దీని కోసం సీఆర్‌డీఏ, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ అకాడమీ ఆఫ్‌కన్స్ట్రక్షన్ సంయుక్తంగా పనిచేస్తున్నాయి. ఎల్‌అండ్‌టీ, ఏషియన్ పెయింట్స్, జేసీబీ సంస్థ సహకారంతో భవన నిర్మాణం రంగంలో ఉపాధి పొందేలా శిక్షణఇస్తున్నారు. ఆయా విభాగాల్లో పనిచేసిన అనుభవం ఉన్నవారికి తుళ్లూరులోని సీఆర్‌డీఏ కార్యాలయంతోపాటు ఆత్కూరులోని స్వర్ణభారత్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వసతితో శిక్షణ ఇవ్వనున్నారు. రాజధాని పనులు ప్రారంభమయ్యే నాటికి ఏపీలోని సుమారు 10,000లమంది కార్మికుల్ని రాజధాని పరిధిలోని భవన నిర్మాణంరంగంలో భాగస్వాములను చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. భవిష్యత్‌లో ఏర్పాటయ్యే ఐటీ పరిశ్రమల కోసం బీటెక్, ఎంసీఏ, బీసీఏ, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ చదివిన నిరుద్యోగులకు వివిధ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్రకార్యాలయంలో ఉన్న ఎంపవర్‌మెంట్ సెంటర్‌లో కోర్సును బట్టి 60నుంచి 90రోజులపాటు 18నుంచి30ఏళ్లలోపు వారికి శిక్షణ ఇవ్వనున్నారు. రాష్ట్రంలోని ఏప్రాంతం వారైనా ఈ కోర్సుల్లో శిక్షణ పొందవచ్చు. మంగళగిరితో పాటు రాజధాని పరిధిలోని29 గ్రామాల్లో ఇప్పటికే నైపుణ్యగణన పూర్తయ్యింది. దాదాపు 43,000ల మంది వివరాలు నమోదు చేసుకున్నారు. ఆయారంగాల్లో ప్రవేశం ఉన్న వారిని ఇప్పటికే గుర్తించారు. వీరికి అవగాహన కల్పించడానికి గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తూస్థానికంగా ఉన్నఉపాధి అవకాశాల్ని వివరిస్తున్నారు. త్వరలో ఆయా జిల్లాల్లో ఉన్న న్యాక్ సెంటర్ల ద్వారా శిక్షణ ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

# ఇంకా బాలారిష్టాలే!

మహారాష్ట్ర

**ఎ.వి.వి ప్రసాద్**

ఫలితాలు వచ్చిన పది రోజుల తర్వాత ప్రభుత్వం ఏర్పడింది. ఆ తర్వాత పది రోజులకు కేబినెట్ విస్తరణ జరిగింది. ఆ తర్వాత పది రోజులు గడచినా ఏ మంత్రిది ఏ శాఖో తెలియని అయోమయ స్థితిలో ప్రభుత్వం నడుస్తోంది. ఎందుకిన్ని బాలారిష్టాలు? పోనీ ఇప్పటికైనా దారిలోకి వచ్చిందా? అంటే అదీలేదు. ప్రభుత్వం ఏర్పాటైంది. మంత్రులు చిద్విలాసంగా కనిపిస్తున్నారు. కానీ ఏదోలోపం, ఏదో అసంతృప్తి. నిజంగా ప్రభుత్వం ఏర్పాటైందా? అనే సందేహం ప్రజలలో ఎక్కువవుతోంది. ఫడ్నవిస్ 'సంకీర్ణ ప్రభుత్వం' ఏర్పాటులో ఏదో 'అసమతౌల్యత' స్పష్టంగా కనబడుతోంది. డిప్యూటీ సిఎంలుగా ఉన్న షిండే, అజిత్ పవార్‌లు సంకీర్ణాన్ని చెరో పక్కకు లాగుతున్నారా? అనే అనుమానం కూడా కలుగుతోంది. 'మహాయుతి' మిత్రపక్షాలైన షిండే శివసేన, అజిత్ ఎన్‌సిపిల నుంచి ఎంపిక చేసిన ఎమ్మెల్యేలతో మొత్తం 39 మంది సభ్యులుగా డిసెంబర్ 15న మంత్రివర్గ విస్తరణ జరిగింది. ఇది జరిగి వారం రోజులు గడచినా ఆ మంత్రులెవరికి వారి శాఖలు ఏమిటో తెలియదు. సచివాలయానికి వస్తున్నారు, వెళ్తున్నారు, ఎవరికి తోచిన కాలక్షేపం వారు చేస్తున్నారు. ముఖ్యమంత్రి, ఇద్దరు డిప్యూటీ సిఎంలు మాత్రమే తమకు ఖారరైన సీట్లలో కూర్చొంటున్నారు. ఏమంత్రికి ఏ శాఖ ఇవ్వాలనే అంశంపై మూడు పక్షాల మధ్య ఇంకా ఏకభిప్రాయం రాలేదనీ, అందుకే ఇంత ఆలస్యమవుతున్నదనీ అంటున్నారు. పైగా వారందరు 'రెండున్నర సంవత్సరాల' మంత్రులు కావడంతో ఏశాఖ ఎవరికి ఇచ్చినా, వారికి తమ శాఖ లోతు పాతుల గురించి తెలిసేలోగానే సీట్లు ఖాళీ చేయ వలసి వస్తుంది. రెండున్నరేళ్లలో ఖాళీ చేసే కుర్చీ ఏదైతేనేమిటనే 'నిరుత్సాహం' కూడా ఇప్ప టికే వారిలో బాగా ఆవరించింది. ఈ పరిస్థితిలో సమర్థవంతమైన ప్రభుత్వం ఏర్పడుతుందా? అన్నది మరోసందేహం. మూడు పార్టీలకు కలిపి ప్రభు త్వాన్ని ఏర్పాటు చేయగల సీట్లు ప్రజలు ఇచ్చినా బాలారిష్టాలు తప్పకపోవడంతో ఫడ్నవిస్ ప్రభు త్వం ఇంకా గందరగోళ స్థితిలోనే కొట్టు మిట్టాడుతోంది. మంత్రులకే కాదు, సిఎం, డిప్యూటీ సిఎంలకు కూడా ఇంత వరకు శాఖలు ఖరారు కాకపోవడమే విచిత్రం.

నెల రోజులుగా వివిధ దశల్లో ప్రభుత్వ కూర్పు జాప్యం కావడానికి షిండేనే కారణమనే అభిప్రాయం అధికార వర్గాల నుండి వినిపిస్తోంది. గత ప్రభుత్వంలో ముఖ్య మంత్రిగా ఉన్న ఏక్‌నాథ్ షిండే కొత్త ప్రభుత్వంలో కూడా అదే పదవి ఆశించారు. అయితే 'మహాయుతి' కూటమి ఏర్పాటుకు ఆ ప్రభుత్వం ఏర్పాటుకు ప్రధాన కారణం తానే గనుక సిఎంతోపాటు కీలక పదవులన్నీ తమకే కావాలని బిజెపి పట్టు పట్టింది.



ఫడ్నవిస్

షిండేకు శాసన సభ్యుల మద్దతు బాగానే ఉన్నా, బిజెపిని ఎదిరించి నిలిచే పరిస్థితిలేదు గనుక చివరి దాకా బెట్టు చేసి చివరికి అన్నీఒప్పుకొంటూ వస్తున్నారు. ఈ పరిణామాలన్నిటి వెనుక అజిత్ కూడా తనవంతు పాత్ర పోషిస్తున్నారు. తాను బయటికి వెళ్లి 'అఘాడి' లో ఉన్న శరద్‌పవార్ ఎన్‌సిపిలో తిరిగి కలిసినా అక్కడ ప్రభుత్వం ఏర్పాటు కాగల 'నంబర్లు' లేక పోవడంతో బిజెపి గ్రూపులో ఉండడమే శ్రేయస్క రమని భావించి ఇచ్చిన వాటితో సరిపుచ్చుకొంటున్నారు. అయితే ఆయన కూడా మధ్యమధ్యలో బెట్టుచేసి తనకు రావలసిన 'వాటా' కోసం యధాశక్తి ప్రయత్నిస్తున్నారు. ఈ కారణం వల్లనే మంత్రివర్గ విస్తరణ జరిగినా ఏమంత్రికి శాఖలు ఇంకా దక్కలేదని తెలుస్తోంది. పుణేజిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా ఉండాలన్నది అజిత్ ఆకాంక్ష. ప్రభుత్వం ఏర్పా టైతే ఆ జిల్లాకు తననే ఇన్‌ఛార్జి మంత్రిగా ఉండాలని ఎన్నికల ముందే బిజెపికి విన్నవించారు. అప్పట్లో అందుకు తగిన హామీని కూడా పొందారు. కానీ ఇప్పుడు ఆ స్థానాన్ని తాను తీసుకోవాలని బిజెపి భావిస్తుండడంతో కూర్పు జటిలంగా మారింది. గత ప్రభుత్వంలోని పది మంది మంత్రులకు ఈసారి అవకాశం లభించకపోవడం కూడా బాలారిష్టాల సెగను ఎగదోస్తోంది. 16 మంది కొత్తవారిని ఈసారి మంత్రి పదవికి ఎంపిక చేశారు. బిజెపికి మొత్తం 19 మంది మంత్రు లుండగా షిండే శివసేనకు 11 బెర్త్‌లు, అజిత్ ఎన్సీపికి 9బెర్తులు లభించాయి. అయితే షిండే, అజిత్‌లు మరికొన్ని మంత్రి పదవులు డిమాండ్ చేస్తుండడంతో అదికూడా ప్రతిష్టంభనకు కారణ మవుతోంది. తమకు మంత్రులను తక్కువగా ఇచ్చారు గనుక శాఖలైనా కీలక మైనవి ఇవ్వాలని అజిత్ డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యులైన ఛగన్ భుజబల్, దదిలీప్ వాల్సే పాటిల్‌కు ఈసారి అవకాశం ఇవ్వకపోవడంతో వారు అజిత్‌కు, గుడ్‌బై చెప్పే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. వారు బిజెపివైపు చూస్తున్నారనీ, భుజబల్ బయటకు వెళ్తే ఆయన వెంట మరి కొందరు వెళ్లే అవకాశం కూడా లేకపోలేదనీ పరిశీలకులు భావిస్తున్నారు. శరద్‌పవార్ గ్రూపు నుంచిఅజిత్ గ్రూప్ బయటకు రావడానికి 'ఇడి' విచారణలే అసలు కారణం. బిజెపితో కలిసుంటే ఆ భయం నుంచి తేలికగా బయటపడ వచ్చనే అభిప్రాయం కూడా అజిత్ 'బేషరతు' మద్దతుకు కారణంగా చెప్పవచ్చు. అయితే ఫడ్నవిస్‌కు చాలా అనుకూలమైన నేతగా అజిత్‌కు గుర్తింపు రావడంతో ఆయనకు, ఆయన మంత్రులకు కోరుకుంటున్న శాఖలే లభించవచ్చని అంటున్నారు. కేబినెట్‌లో మొత్తం 43 మంత్రులకు అవకాశం ఉంది. ఇప్పుడు 39 మంది మంత్రులు, సిఎం, ఇద్దరు డిప్యూటీ సిఎంలు కలిసి 42 మంది ఉన్నారు. అంటే ఇక ఒక్కరిని మాత్రమే ముందు ముందు నియమించవచ్చు. రెండున్నరేళ్ల తర్వాత 40 మంది మంత్రులు రెండోబ్యాచ్ వస్తుంది గనుక ఐదేళ్ల కాలం పూర్తయ్యేసరికి 80 మంది మాజీలుగా మిగులుతారు. ఇంత మందికి లభించే 'లాంఛనాలు' అన్నీ కలిపి రాష్ట్ర ఖజానాపై అంతులేని భారం పడుతుంది. ఈ రెండున్నర ఏర్పాటు పార్టీలకు అవసరమైతే కావచ్చుగాని ప్రభుత్వానికి అవసరమా? అన్నది ఆలోచించాలి. ఇది కూడా బాలారిష్టాలలో భాగమేమరి.

# ప్రోరోగ్ దిశగా జస్టిన్‌ట్రూడో ఫోకస్!

కెనడా

**గన్ని మోహన్**

ఉత్తర అమెరికా దేశమైన కెనడాలో ఇప్పుడు పాలకపక్షం సంక్షోభం దిశగా వెళుతోంది. అధికారంలో ఉన్న ప్రధాని జస్టిన్ ట్రూడోకు పదవీగండం ముప్పు రోజురోజుకూ పెరుగుతోంది. అధికారంలో ఉన్న ఎంపిలే ఆయన దిగిపోవాలని కోరుకుంటున్నారు. ఇప్పుడు కొత్తగా న్యూ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ కెనడా నాయకుడు జగ్మీత్‌సింగ్ ప్రధాని ట్రూడోపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతామని ప్రకటించారు. ఆయన ధరలను అదుపుచేయలేకపోతున్నారని, ఇళ్లను నిర్మించలేకపోవడంవల్ల పక్కా గృహవసతి కల్పించలేకపోతున్నారని జగ్మీత్‌సింగ్ ఆరోపణలు గుప్పించారు. అత్యంత సంపన్న దేశంగా కొనసాగుతున్న కెనడాలో 2015నుంచి ప్రధానిగా కొనసాగుతూ వస్తున్న ట్రూడోకు ఇప్పుడు అవిశ్వాసం ప్రమాదం పొంచిఉంది. ఆయన పాలసీ విధానాలు నచ్చకపోవడంతోపాటు తాను నిర్వహిస్తున్న ఆర్థిక శాఖను వేరొకరికి మార్చడంతో ఉప ప్రధాని క్రిస్టియా ఫ్రీలాండ్ రాజీనామా చేసారు. కేబినెట్‌లో అత్యంత శక్తివంతురాలైన ఆమె రాజీనామా ఇప్పుడు ట్రూడో వర్గంలోప్రకంపనలు రేపింది. అంతేకాకుండా ఆమె తన రాజీనామా లేఖను పంపిస్తూ ట్రూడో ప్రజాదరణ కోల్పోతున్నారని, లిబరల్ పార్టీకి కొత్త నాయకత్వం అవసరమన్న అభిప్రాయం వ్యక్తంచేసారు. దీనికితోడు అమెరికాకు కొత్త అధ్యక్షుడుగా వచ్చిన డొనాల్డ్ ట్రంప్ కెనడాతో ఉన్న సరిహద్దు వెంబడి డ్రగ్స్ అక్రమ రవాణాను కట్టడిచేసి, అక్రమ వలసలను అరికట్టకపోతే సుంకాలను భారీగా విధించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అయినా కూడా విఫలమైతే అమెరికాలో 51వ రాష్ట్రంగా కెనడా చేరాల్సిందేనని తేల్చిచెప్పారు. కొత్త అధ్య క్షుడు ట్రంప్ వ్యాఖ్యలు కూడా కెనడా లిబరల్ పార్టీ నేతలకు సుతరాము రుచించలేదు. దీనికంతటికీ కారణం ట్రూడోవైఫల్యాలేనని పేర్కొంటూఆయన దిగిపోవాలని కోరుతున్నారు. గతంలో ఒకసారి అవిశ్వాస తీర్మానాన్ని జగ్మీత్‌సింగ్ ఆధ్వర్యంలోని ఎన్డీపీ సాయంతోనే నెట్టుకొచ్చారు. దిగువసభ హౌస్‌ఆఫ్ కామన్స్‌లో అధికార పార్టీకి మెజార్టీ లేకపోవడంతో ఆయన కలిసివచ్చే సంకీర్ణాలపైనే ఆధారపడి నెగ్గుకొస్తున్నారు. ఇప్పుడదే జగ్మీత్ సింగ్ ఖలిస్తానీ వేర్పాటు వాదానికి కరుడుగట్టిన మద్దతుదారు. అందువల్లనే ట్రూడో ఖలిస్తానీ వాదులపట్ల కొంతమేర ఆపేక్షభావం ప్రదర్శించారు. ఇదే ఇప్పుడు భారత్‌తో దౌత్యబంధాలకు బ్రేక్‌పడేలా చేసింది. ఇంటాబయటా కూడా వ్యతిరేకత చవిచూస్తున్న ట్రూడో వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో ఇదేతీరులో కొనసాగితే అధికారలిబరల్ పార్టీ ఓటమిఖాయం అన్నభావన ఆయన సొంత పార్టీలోనే వ్యక్తమవుతోంది. ట్రూడో ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకు తమపార్టీ సిద్ధంగా ఉందని,



జస్టిన్ ట్రూడో

కెనడియన్ల తమకోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం ఇస్తామని, దిగువసభ వచ్చే సమావేశంలోనే తీర్మానాన్ని ముందుకు తెస్తామని ఎన్డీపీ నేత ప్రకటించారు. ఈ తీర్మానానికి అన్నిపార్టీల మద్దతు లభించిందంటే తొమ్మిదేళ్ల ట్రూడో పాలన ఇక ముగిసినట్లే భావించాలి. ఇదే సమయంలోట్రూడో కూడా ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారనే చెప్పాలి. ఓంటోరియో ఎంపి డేవిడ్ మెక్ మ్యూన్టీనికెనడా ప్రజాభద్రత, లాఎన్‌ఫోర్స్‌వమెంట్ మంత్రిగా నియమించారు. ఒంటారియో జిల్లాకు చెందిన నతానియేల్ ఎర్క్‌షైన్స్మిత్‌ను కొత్త గృహనిర్మాణ మంత్రిగా ప్రకటించి వారిచేత ప్రమాణం చేయించారు. వచ్చేఏడాది ఎన్నికలకు వెళుతున్న తరుణంలో దిగువ సభలోలేని మెజార్టీని మళ్లీ రాబట్టుకోవాలంటే జగ్మీత్‌సింగ్ లాంటి పార్టీల మద్దతు ట్రూడోకు ఎంతోఅవసరం. అసమ్మతిగళంవిప్పిన ఎంపిలను ముందు దారికితెచ్చుకోడానికే వారి వర్గంలోని వారికి మంత్రిపదవులు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆర్థికమంత్రిగా రాజీనామా చేసిన ఫ్రీలాండ్ స్థానంలో గినెట్టె పెటిట్ పాస్‌టేలర్ వచ్చారు. మరో మహిళా ఆర్థిక మంత్రిగా వచ్చిన టేలర్ తమ మద్దతుదారులు అందరూ ట్రూడో వైపే నిలుస్తారని చెపుతున్నారు. ఎన్ని ఎత్తులకు పైఎత్తులువేసినా మెజార్టీ లేకపోవడమే ట్రూడోకు పెద్దశాపంగా మారింది. స్వదేశంలో సవాళ్లు అధిగమించినా అమెరికాలో వచ్చే కొత్తప్రభుత్వంనుంచి కొత్త సవాళ్లు కూడా ఎదుర్కోనాల్సి ఉంటుంది. వీటన్నింటినీ అధిగమించాలంటే ట్రూడోముందస్తు వ్యూహంగా పార్లమెంటును నిరవధిక వాయిదా కూడా వేయవచ్చు. దీనివల్ల అవిశ్వాసం అనేది వాయిదా పడుతుంది. ఏదోఒక సాకుతో ఈ నిరవధికవాయిదా ఎన్నికలు సమీపించే వరకూఅమలు చేసి ఆ తర్వాత ఎన్నికలకు వెళ్లడంవల్లతమకు ఇబ్బందులుండవని ట్రూడో భావిస్తున్నారు. ఆచరణలో సాధ్యమే అయినా ప్రజాసర్వేలో లిబరల్ పార్టీపట్ల వ్యతిరేకత ఎక్కువవుతోందని తేలింది. ఒకవేళ పార్లమెంట్‌ను నిరవధిక వాయిదావేసి అవిశ్వాసంనుంచి తప్పించుకోగలిగినా ఎన్నికల్లో వ్యతిరేక ఫలితాలువస్తే ట్రూడోకు రాజకీయ భవిష్యత్తు సందిగ్ధంలోపడుతుంది. ప్రస్తుతం హౌస్‌ఆఫ్ కామన్స్‌కు శీతాకాలం వల్ల విరామం వచ్చింది. తిరిగి జనవరి 27వ తేదీ ప్రారంభమవుతుంది. మార్చి ఆతర్వాత అవిశ్వాసం నోటీసు వచ్చినా ఆ తీర్మానంనెగ్గడం ప్రతిపక్షాలకు అంత సులువుకాదు. కొన్ని వారాల వ్యవధిపడుతుంది. అలా కాకపోయినా కెనడా గవర్నర్ జనరల్‌మేరి సైమన్‌కకు ట్రూడోను తొలగించే అధికారంఉంది. గవర్నర్‌కు అధికారంఉన్నా సభలో మెజార్టీసాధించి హౌస్‌ఆఫ్‌కామన్స్ నమ్మకం ఉన్న ప్రధానిని ఏకపక్షంగా తొలగించే అవకాశంలేదు. అందువల్ల హౌస్‌ఆఫ్‌కామన్స్‌లో తమకు కలిసివచ్చే చిన్న పార్టీలను ట్రూడో ప్రసన్నం చేసుకోవచ్చు. ఇవన్నీ కాదనుకుంటే పార్లమెంటును ప్రోరోగ్‌చేయవచ్చు. అదేజరిగితే కొన్నివారాలపాటు సభనువాయిదాలు వేసుకుంటూ పోవడంవల్ల జస్టిన్‌ట్రూడోకు కొంత ఊపిరిపీల్చుకునే ఛాన్స్ వస్తుంది. ఈలోపు ప్రభుత్వంలో ఎదురైన వ్యతిరేకత, సంక్షోభాన్ని అధిగమించేందుకు ట్రూడో కొత్తప్లాన్లతో సిద్ధంకావచ్చు. ఈ అస్త్రంతో అవిశ్వాసం జాప్యం చేసుకోగలిగినా సొంత పార్టీనుంచి వచ్చే తిరుగుబాటును సర్దుబాటు చేసుకోలేకపోతే కెనడా ప్రధాని ట్రూడోకు స్థానభ్రంశం అనేది తప్పదు.

# జమిలి ఎన్నికలు రాష్ట్రాల అస్తిత్వానికి ముప్పే!



డాక్టర్ కత్తి పద్మారావు

భారత రాజ్యాంగాన్ని నిరంతరం సంక్షోభంలో ఉంచే అనేక ప్రతిపాదనలు, కార్యక్రమాలు, తీర్మానాలు జరుగుతూ వస్తున్నాయి. డిసెంబర్ 12వ తేదీ కేంద్ర కేబినెట్ ఒక తీర్మానాన్ని చేసింది. ఇందుకు గాను లోక్‌సభకు దేశంలోని అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన రెండు బిల్లులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీనికి సంబంధించి రాజ్యాంగం 129వ సవరణ బిల్లును సైతం ఆమోదించింది. ఇది పూర్తిగా భారతదేశ రాజ్యాంగ సూత్రాలకు, రాష్ట్రాలస్వయం ప్రతిపత్తికి విఘాతం కలిగించే తీర్మానం అని ప్రతిపక్షాలు వక్కాణించాయి. ఈసందర్భంగా తమిళనాడు సి.ఎం.స్టాలిన్ జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యతిరేకం అని, ప్రాంతీయ ఆకాంక్షలకు గొంతులేకుండా పోతుంది అని, సమాఖ్యవ్యవస్థ దెబ్బతింటుందన్నారు. ఇకపోతే ఒక దేశం, ఒకే ఎన్నిక బిల్లును కేంద్ర కేబినెట్ ఆమోదించడాన్ని ప్రతిపక్షాలు ఆక్షేపించాయి. ఈ రాక్షస అప్రజాస్వామిక ప్రతిపాదనను తిరస్కరిస్తున్నట్లు తెలిపాయి. పార్లమెంటులో అడ్డుకుంటామనిస్పష్టం చేశాయి. నిరంకుశత్వానికి తలొగ్గబోమని తేల్చి చెప్పాయి. అప్రజాస్వామిక ప్రతిపాదనలతో జమిలి ఎన్నికల నిర్వహణకు కేంద్రం సిద్ధమవుతోందని, ఇది అచరణ సాధ్యం కాని ప్రక్రియ అని వక్కాణించాయి. దీంతో ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కేస్తారని ప్రాధాన్యతలు మార్చేస్తారనిఆందోళన వ్యక్తం చేశాయి. నిజానికి ఇది డా.బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తిగా భిన్నమైనతీర్మానం. ఫెడరల్ వ్యవస్థపై వేస్తున్న గొడ్డలి వేటు. నిజానికి ఇప్పుడు సామాజిక రాజకీయ అస్తిత్వ రాజకీయాల్లో ఇది అసాధ్యమైనవని, నిజానికి 1951-52లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల నుంచి 1967 దాకా లోక్‌సభకు, శాసన సభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహించినప్పుడు లేనిది ఇప్పుడు అభ్యంతరం ఎందుకు అన్నది బిజెపి ప్రశ్న. వాస్తవం ఏమిటంటే 1967 దాకా దేశమంతటా కాంగ్రెస్ మాత్రమే అధికారంలోఉంది. దానికి కేరళలో నంబూద్రిపాద్ నాయకత్వంలోని కమ్యూనిస్టు ప్రభుత్వం మాత్రమే మినహాయింపు. 1967లోనే మొట్ట మొదటిసారి దేశమంతటా గుత్తాధిపత్యానికి గండిపడింది. తొమ్మిది రాష్ట్రాలలో ప్రతిపక్ష ఐక్యకూటమిలోని సంయుక్త విధాయక్ దళ్ (ఎస్.వి.డి.) మంత్రివర్గాలు ఏర్పాటయ్యాయి. వీటిలో బిజెపికి పూర్వరూపమైన భారతీయ జనసంఘ్ కూడా భాగస్వామే. 1967 ఎన్నికలలోనే తమిళనాడులో కాంగ్రెస్ అధికారం కోల్పోయింది. అప్పటి నుంచి కాంగ్రెస్ అక్కడ అధికారంలోకి రానేలేదు. బిజెపికి ప్రభుత్వం ఏర్పాటుచేసే అవకాశమే రాలేదు. ఎస్.వి.డి. ప్రభుత్వాలు రెండురెండున్నరేళ్లు మాత్రమే అధికారంలో కొనసాగాయి. అందుకే మొట్టమొదటిసారి కొన్ని రాష్ట్రాలలో విడిగా ఎన్నికలు నిర్వహించవలసి వచ్చింది. ఆ తరువాత దాదాపు అనేక రాష్ట్రాలలో ప్రభుత్వాలు ఏర్పడడం పడిపోవడం మామూలైపోయింది. రాష్ట్రాలలో ప్రభుత్వాలు పడిపోతే లోక్‌సభ ఎన్నికలయ్యే దాకా శాసనసభ ఎన్నికలు నిర్వహించకుండా ఉండే అవకాశంలేదు. నిర్వహిస్తే అవి జమిలి ఎన్నికలు కావు. 1989 తరవాత కేంద్రంలోనూ సంకీర్ణ ప్రభుత్వాల సంప్రదాయం వచ్చింది. సంకీర్ణ ప్రభుత్వాలలో ఏ భాగస్వామ్య పక్షమైనా మద్దతు ఉపసంహరిస్తే, ఆ ప్రభుత్వం పడిపోతే మధ్యంతర ఎన్నికలు నిర్వహించక తప్పలేదు. రాష్ట్రాలలోనూ ఇదే పరిస్థితి, కేంద్రంలోకానీ, రాష్ట్రాలలో కానీ ఒకే పార్టీ ప్రభుత్వాలున్నా వాటిమీద అవిశ్వాస తీర్మానాలు నెగ్గితే మళ్లీ ఎన్నికలు నిర్వహించక తప్పదు. రాష్ట్రాల ప్రభుత్వాలు పడిపోతే ఆరు నెలల దాకా రాష్ట్రపతి పాలన విధించవచ్చు. ఆ తరవాతైనా విడిగా ఎన్నికలు నిర్వహించాల్సిందే. కేంద్రంలో అదే పరిస్థితి ఏర్పడితే రాష్ట్రపతి పాలనకు అవకాశం లేదు. అప్పుడైనా మధ్యంతర ఎన్నికలు నిర్వహించాల్సిందేగా! కేంద్రంలో ఏ పక్షానికి మెజారిటీ దక్కకపోతే హంగ్ పార్లమెంటు ఏర్పడుతుంది. అప్పుడు పరిష్కారం మళ్లీ ఎన్నికలు నిర్వహించాల్సిందే. జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే 1951నాటి ప్రజా ప్రాతినిధ్య చట్టం ఎన్నికలు నిర్వహించడం, దాని విధి విధానాలకు సంబం




ధించిన 324వ అధికరణం లోక్‌సభ, రాజ్యసభ కాల పరిమితికి సంబంధించిన 83వ అధికరణం, శాసనసభల కాల పరిమితిని నిర్దేశించే 172(1) అధికరణం, లోక్‌సభను రద్దు చేయడానికి రాష్ట్రపతికి అధికారం ఇచ్చే 85(2)బి అధికరణం శాసనసభలను రద్దు చేయడానికి గవర్నర్లకు అధికారం ఇచ్చే 174(2)బి అధికరణం, రాష్ట్రపతి పాలన విధించడానికి వీలు కల్పించే 356వ అధికరణం సవరించాల్సి ఉంటుంది. ఇలా అనేక అధికరణాలను కూడా సవరించాల్సిన అఘత్యం ఏర్పడుతుంది. భారత రాజ్యాంగాన్ని ఏదో ఒక రూపంలో సవరించాలని, రాజ్యాంగ వ్యవస్థలో ఉన్న మౌలిక స్వభావాన్ని దెబ్బతీయాలని బిజెపి నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంది. అంబేద్కర్ ప్రజాస్వామ్యమే రాజ్యాంగ రక్షణకు జీవగర్ర అని చెప్పాడు. అంబేద్కర్ ఆలోచనల్లో స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, హేతువు, మానవ అనుభవం. చట్టం సహజసిద్ధమైన హక్కులు, సామాజిక సంబంధాలలో వ్యక్తుల, ప్రాధాన్యత ప్రజాస్వామ్య మౌలిక లక్ష్యాలు. నిజానికి ఈ రోజున పార్లమెంట్లో జరుగుతున్న వాద వివాదాలు మనం చూస్తే సామాజిక విశ్లేషకులు ఆశ్చర్యపోతున్నారు. ఆశ్చర్యపోతూ ఇలా విశ్లేషిస్తున్నారు. 17వ లోక్‌సభ కేవలం 55 రోజుల పాటే సమావేశమైంది. పార్లమెంట్లో ఆమోదించే అనేక బిల్లులు ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతా యి. కాని వాటి గురించి కూడా పార్లమెంట్లోనూ, బయటా జరగాల్సిన చర్చ జరగడం లేదు. చర్చ లేకుండా వాటిని ఆమోదించినా ఎవరూ పట్టించుకోవడం లేదు. 17వ లోక్‌భలో 35 శాతం బిల్లులపై కేవలం గంటలోపే చర్చ జరిగి ఆమోదం పొందాయి. 18వ లోక్‌సభ ముగిసే నాటికి పరిస్థితి ఎలా ఉంటుందో ఎవరూ చెప్పలేరు. అసలు మోడీ, అదానీ ఏక్ హై అని పార్లమెంట్లో నినాదాలు చేస్తూ, నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్న ప్రతిపక్షాలకు మీడియాలోనూ, బయటా ఎంత ప్రాధాన్యత లభిస్తోంది? అదే సమయంలో కాశ్మీర్ స్వతంత్రతను సమర్థించిన అమెరికన్ పారిశ్రామిక వేత్త జార్జి సోరోస్‌తో కాంగ్రెస్కు సంబంధాలున్నాయని బిజెపి నేతలు చేస్తున్న వాదనలను ఎంత మంది పట్టించుకుంటున్నారు? నిజానికి ఈఅంశాలు ఎన్నికల ప్రచారంలోనూ చర్చకువచ్చాయి కాని ఈ ఆరోపణల ఆధారంగాప్రజలు ఓటింగ్ చేశారని చెప్పేందుకు కచ్చితమైన ఆధారాలు ఏమీ లేవు. కాని పార్లమెంట్ సమావేశాల సమయంలోనే వీటిని ప్రస్తావించి సభను భగ్నం చేసేందుకు ఇరు పక్షాలుఎందుకు పూనుకుంటున్నాయి? నిజానికి పార్లమెంట్ సజావుగాజరగాలని అధికార ప్రతిపక్షాల్లో ఎవరు అనుకుంటున్నారో చెప్పడం కష్టం. ఉభయ పక్షాలూ తాము అధికారంలో లేనప్పుడు పార్లమెంట్ ప్రతిష్టంభనను ఆయుధంగా వాడుకున్న వారే. 1987లో బోఫోర్స్ కుంభకోణంపై ప్రతిపక్షాలు 45 రోజులపాటు సభ స్తంభించిపోగా 2010లో శీతాకాల సమావేశాలు మొత్తం 2జీ కుంభకోణంపై అట్టుడికిపోయాయి. 2012లో బొగ్గు కుంభకోణంపై ఆరు రోజుల పాటు సభలు జరగలేదు. అప్పుడు భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సమావేశాలను స్తంభింప చేసేందుకు వెనుకాడలేదు. పార్లమెంట్‌ను స్తంభింపచేయడం ప్రజాస్వామ్యానికి మంచిది, అదేమంత అప్రజాస్వామికం కాదు అని రాజ్యసభలో ప్రతిపక్ష నేత అరుణ్‌జైట్లీ నాడు వ్యాఖ్యానించారు. పార్లమెంట్ను సరిగ్గా పనిచేసేందుకు అనుమతించకపోవడం కూడా ప్రజాస్వామ్య లక్షణమే అని లోక్‌సభలో ప్రతిపక్ష నేత సుష్మాస్వరాజ్ కూడా వ్యాఖ్యానించారు. 2001లో తెహెల్కా కుంభకోణంపై కూడా కాంగ్రెస్ 17 రోజులు పార్లమెంట్ను. స్తంభింప చేసినప్పుడు కూడా తన్నుతాను సమర్థించుకుంది. ఇప్పుడు కూడా పార్లమెంట్ ప్రతిష్టంభనను ఆయుధంగా వాడుకున్నవారే. నిజానికి రాజ్యాంగ కృషిలో అంబేద్కర్ చేసిన త్యాగం అసమానమైనది. ఒకసారి మనం గుర్తు చేసుకుంటే తరుచుగా రాజ్యాంగ రచనా ప్రణాళిక సంఘం సమావేశాలకు అంబేద్కర్, అతని కార్యదర్శి మాత్రమే హాజరయ్యేవారు. ఇతర సభ్యులు మొత్తం కార్యభారమంతా అంబేద్కర్‌పై వదిలిపెట్టి నిశ్చింతగా వుండేవారు. అంబేద్కర్ ఎంతోదీక్షతో కృషిచేసి అయిదు నెలలలో రాజ్యాంగముసాయిదా ప్రతి తయారుచేశారు. ఎంతో శ్రమకోర్చి ప్రపంచ దేశాల్లో భారతీయులు గౌరవంగా తలెత్తుకొని తిరిగే ఒక మహత్తర హేతువాద, లౌకికవాద, భావజాలంతో రచించిన రాజ్యాంగ పునాదిని, మౌలిక స్వభావాన్ని దెబ్బతీసే కేంద్ర క్యాబినెట్ తీర్మానం నెరవేరడం అసాధ్యమేననిపిస్తోంది.

# అగ్రరాజ్యానికి షట్‌డౌన్ గండం గట్టెక్కినట్టే!

## కీలక బిల్లుకు అమెరికా కాంగ్రెస్ ఆమోదం



వాషింగ్టన్, డిసెంబరు 21: అగ్రరాజ్యం యుఎస్‌కు షట్‌డౌన్ గండం తప్పినట్లే. డొనాల్డ్ ట్రంప్ డిమాండ్లతో నిలిచిపోయిన కీలక నిధుల బిల్లును ప్రతినిధుల సభ ఆఖరి క్షణంలో ఆమోదించింది. శుక్రవారం అర్ధరాత్రితోగా ఉన్న గడువుకు కొన్ని గంటల ముందు శుక్రవారం సాయంత్రం (అమెరికా కాలమానం ప్రకారం) స్పీకర్ మైక్ జాన్సన్ ప్రవేశపెట్టిన కొత్త ప్రణాళికకు ప్రతినిధుల సభ ఆమోదం తెలిపింది. అయితే, కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లేవనెత్తిన డిమాండ్లను ఈ ప్రణాళిక నుంచి తొలగించారు. తర్వాత ఈ బిల్లును సెనేట్‌కు పంపగా అక్కడ కూడా ఆమోదం లభించింది. దీంతో అమెరికాకు షట్ డౌన్ ముప్పు తొలగిపోయినట్లైంది.

ప్రభుత్వ కార్యకలాపాలు, జీతాలకు సంబంధించి ప్రభుత్వానికి నిధులు సమకూర్చేలా బైడెన్ ప్రభుత్వం బిల్లును తీసుకొచ్చింది. దీన్ని తొలుత ట్రంప్ తిరస్కరించారు. సమాఖ్య ప్రభుత్వ కార్యకలాపాలకు నిధులు సమకూర్చడంతోపాటు, విపత్తు ఆర్థిక బాధ్యతలు నిర్వర్తించేందుకు ఈ బిల్లులో రెండేళ్లపాటు రుణాలపై పరిమితిని ఎత్తివేయాలంటూ డిమాండ్ చేశారు. దీంతో ట్రంప్ ప్రతిపాదనను చేరుస్తూ ప్రతినిధుల సభ స్పీకర్ మైక్ జాన్సన్ గురువారం సరికొత్త బిల్లును సభలో ప్రవేశపెట్టారు. అయితే, దీన్ని ప్రతినిధుల సభ 235-174తో తిరస్కరించింది. ఏకంగా 38 మంది రిపబ్లికన్ సభ్యులే డెమోక్రాట్లతో కలిసి బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడం గమనార్హం. మరోవైపు, ఈ పరిణామాలపై శ్వేతసౌధం కూడా కీలక వ్యాఖ్యలు చేసింది. షట్‌డౌన్ వస్తే అధికార మార్పిడికి అంతరాయం కలుగుతుందని హెచ్చరించింది. దీంతో ట్రంప్ కాస్త వెనక్కి తగ్గాల్సి వచ్చింది. అటు రిపబ్లికన్ల నుంచే వ్యతిరేకత రావడంతో ఈ బిల్లులో మళ్లీ మార్పులు చేశారు. ట్రంప్ చేసిన డిమాండ్లను తొలగించి సమాఖ్య కార్యకలాపాలకు నిధులు, విపత్తు సహకారం వంటి అంశాలతో 118పేజీల మరో కొత్త ప్యాకేజీ బిల్లును స్పీకర్ మైక్ జాన్సన్ శుక్రవారం ప్రవేశపెట్టారు. దీనికి ఎట్టకేలకు గ్రీన్‌సిగ్నల్ లభించింది. 366-34తో ప్రతినిధులసభ ఆమోదం తెలిపింది. మెజారిటీ రిపబ్లికన్లు ఈ కొత్త బిల్లుకు అనుకూలంగా ఓటేశారు. అనంతరం దీన్ని సెనేట్‌కు పంపించారు. ప్రస్తుతం సెనేట్‌లో డెమోక్రాట్ల ఆధిక్యంలో ఉన్నారు. దీంతో అక్కడ కూడా 85-11తో ఆమోదం పొందింది. తర్వాత దీన్ని అధ్యక్షుడుజోబైడెన్ వద్దకు పంపించారు. ఆయన సంతకం చేస్తే ఇది చట్టంగా మారుతుంది. అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో 2018-19 మధ్య దాదాపు 35 రోజులపాటు ప్రభుత్వం మూతపడింది. దేశ చరిత్రలోనే అది సుదీర్ఘమైన షట్‌డౌన్‌గా నిలిచింది.



శనివారం ఒప్పందాలపై సంతకాలు చేస్తున్న ఇస్రో, ఈసాల ఛైర్మన్లు

## వ్యోమగాముల శిక్షణ, పరిశోధనల కోసం ఈసాతో ఇస్రో ఒప్పందం


శ్రీహరికోట (తడ), డిసెంబరు 21 ప్రభాతవార్త: అంతరిక్ష పరిశోధనలు, మానవ సహిత యాత్రలో పంపించే వ్యోమగాములకు శిక్షణ తదితర అంశాల్లో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (ఈసా)లు పరస్పరం ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందంపై ఇస్రో ఛైర్మన్, అంతరిక్ష పరిశోధన కార్యదర్శి డాక్టర్ ఎస్.సోమనాథ్, ఇఎస్ఎ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జోసఫ్ ఆష్ బాచర్‌లు సంతకాలు చేశారు. ఈ మేరకు శనివారం ఇస్రో ఒక ప్రకటన విడుదల చేసింది. భవిష్యత్‌లో భారతదేశం అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా కూడా ఈ ఒప్పందం కీలకంగా మారనుంది. మానవ మరియు బయో మెడికల్ పరిశోధన ప్రయోగాల అమలులో ఈసా సౌకర్యాల వినియోగంతో సహా వ్యోమగామి శిక్షణ, ప్రయోగాల అభివృద్ధి వంటివి ఇందులో ఉన్నాయి. ఈ పరస్పర ఒప్పందాల మేంకు రెండు ఏజన్సీలు సహకరించుకుంటాయని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

ఇటీవల ఈసాకు చెందిన ఉపగ్రహాలను ఇస్రో రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన తర్వాత ఈ రెండు సంస్థల మధ్య బంధం బలపడింది.

## నెలాఖరులో స్పేడెక్స్ ఉపగ్రహాల ప్రయోగం

### అంతరిక్ష స్పేస్ నిర్మాణానికి ఇది ఎంతో ఉపయోగం

శ్రీహరికోట (తడ), డిసెంబరు 21 ప్రభాతవార్త: భవిష్యత్‌లో అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్న ఇస్రోకు ఉపయోగకారిగా ఉండే డాకింగ్ ఉపగ్రహాలను ఈ నెలాఖరులో శాస్త్రవేత్తలు ప్రయోగిస్తున్నారు. శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి మొదటి ప్రయోగ వేదిక ద్వారా పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్‌తో రెండు స్పేడెక్స్ ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చేందుకు శాస్త్రవేత్తలు ప్రయోగిస్తున్నారు. ఈ ఉపగ్రహాలు ఇప్పటికే షార్‌ను చేరుకొని తుది పరీక్షలు జరుపుకుంటున్నాయి. ఇస్రోకు సంబంధించి ఉపగ్రహాలను మోసుకెళ్లే సామర్థ్యం కలిగిన రాకెట్లలో పిఎస్ఎల్‌వి-సి60, 99వ రాకెట్. పిఎస్ఎల్‌వి లోని అనుసంధాన భవనంలో వివిధ దశలను నిర్మాణం జరుపుకొని రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేశారు. శనివారం షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ జెండా ఊపి ఈ రాకెట్‌ను ప్రయోగ వేదిక వద్దకు వెళ్లే పనులకు శ్రీకారంచుట్టారు. ఈ రాకెట్ ప్రస్తుతం మెల్లగా కదిలి లాంచ్ ప్యాడ్‌కు చేరుకుంటోంది. ఈ నెలాఖరున ప్రయోగం ఉంటుందని, త్వరలోనే ఖచ్చితమైన సమయం వివరాలు తెలియజేస్తామని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ స్పేడెక్స్ ఉపగ్రహాలు డాకింగ్ టెక్నాలజీని పరీక్షించడానికి ఉపయోగపడతాయని వారు తెలిపారు.




భారత్ ప్రయోగిస్తున్న స్పేడెక్స్ ఉపగ్రహాలు



## కర్ణాటకలో కారుపై పడిన కంటెయినర్ ట్రక్కు

### ప్రమాదంలో ఆరుగురు దుర్మరణం

బెంగళూరు, డిసెంబరు 21: కంటెయినర్ ట్రక్కు కారుపై జారిపడి ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. కర్నాటక రాష్ట్రంలోని నీలమంగళ పట్టణ సమీపంలో శనివారం ఈ ఘటన చోటు చేసుకుంది. మరణించిన ఆరుగురిలో ఇద్దరు చిన్నారులున్నారు. వివరాలిలా ఉన్నాయి. నీలమంగళ పట్టణానికి చెందిన ఓ కుటుంబం గత అక్టోబరులో కొత్త కారును కొనుగోలు చేసింది. శనివారం ఉదయం కారులో జాలీగా తిరిగొద్దామని కుటుంబంలోని నలుగురు బయలుదేరారు. వారి కారు జాతీయ రహదారి నాలుగుపై వెళ్తుండగా బెంగళూరు నుంచి తుమకూరు వెళ్తున్న కంటెయినర్ ట్రక్కు వారికి సమాంతరంగా వచ్చింది. అదే సమయంలో కంటెయినర్ ట్రక్కు ముందు వెళ్తున్న కర్ణాటక మిల్క్ ఫెడరేషన్‌కు చెందిన పాల ట్రక్కును ఢీకొట్టింది. ఆ వెంటనే అదుపుతప్పి పక్కనే వెళుతున్న కారు, బైకుపైకి ఒరిగిపోయింది. ఈ ప్రమాదంలో కారులోని నలుగురు, బైకుపై వెళ్తున్న ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారని, ప్రస్తుతం మృతదేహాలు నీలమంగళ ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్నాయని బెంగళూరు రూరలన ఎస్పీ సికె బాబా తెలిపారు. నడిరోడ్డుపై ఘోర ప్రమాదం జరగడంతో జాతీయ రహదారిపై మూడు కిలోమీటర్ల మే ట్రాఫిక్ నిలిచిపో యిందని ఆయన చెప్పారు. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేసే పనిలో ఉన్నారని అన్నారు.

## తైవాన్‌కు అమెరికా భారీగా రక్షణ సాయం

### బైడెన్ ప్రభుత్వ కీలక నిర్ణయం

వాషింగ్టన్, డిసెంబరు 21: అమెరికా అధ్యక్షపదవి నుంచి వైదొలగనున్న బైడెన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ద్వీపదేశం తైవాన్‌కు భారీ రక్షణ సాయం అందించాలని బైడెన్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు 571.3 మిలియన్ డాలర్ల రక్షణ సాయానికి అమెరికా ఆమోదం తెలిపింది. అంతేకాకుండా 265 మిలియన్ డాలర్ల విలువైన మిలటరీ ఆయుధాలను విక్రయించేందుకు అమెరికా విదేశాంగ శాఖ అంగీకరించింది. చైనా, తైవాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న తరుణంలో బైడెన్ తీసుకున్న నిర్ణయం చర్చనీయాంశమైంది. నిజానికి అమెరికా, తైవాన్ మధ్య అధికారిక దౌత్య సంబంధాలు లేవు. కానీ, చైనా నుంచి తైవాన్‌కు ముప్పు పొంచి ఉండటంతో నిబంధనలకు కట్టుబడి ఆ దేశానికి రక్షణ సాయం చేసేందుకు అమెరికా ముందుకొచ్చింది. గత కొన్నాళ్లుగా తైవాన్, చైనా మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తైవాన్ ద్వీపం చుట్టుపక్కల సముద్ర జలాల్లో చైనా దూకుడు పెంచింది. మూడు దశాబ్దాల్లో ఎన్నడూ లేని స్థాయిలో డ్రాగన్ తన బలగాలను తైవాన్ చుట్టుపక్కల మోహరించి తైవాన్ జలసంధిలో సైనిక కార్యకలాపాలను పెంచింది.



తైవాన్ అధ్యక్షుడు లాయ్ చింగ్ తె అమెరికాకు చెందిన హవాయి, గువామ్‌లో పర్యటించడం బీజింగ్‌కు ఆగ్రహం కలిగించింది. ఈ నేపథ్యంలో తైవాన్ చుట్టుపక్కల భారీగా సైనిక మోహరింపులు మొదలుపెట్టింది.

ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగిస్తున్న తైవాన్ చైనా సార్వభౌమాధికార వాదనలను తిరస్కరించడం కూడా ఉద్రిక్త పరిస్థితులకు కారణమే. ఈ నేపథ్యంలో తైవాన్‌కు అమెరికా రక్షణ సాయం చేయడం ఆసక్తి రేకెత్తిస్తోంది. తైవాన్ రక్షణ వ్యవస్థను మెరుగు పరిచేందుకు, మిలిటరీ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్, యుద్ధ సామగ్రి కొనుగోలు కోసం 571.3 మిలియన్ డాలర్ల ఆర్థిక సాయం చేయా లని విదేశాంగశాఖ కార్యదర్శిని అధ్యక్షుడు బైడెన్ ఆదేశించారు అని వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది. భద్రత హామీ ఇచ్చినందుకు అమెరికాకు తైవాన్ కృతజ్ఞతలు తెలిపింది.

## కేజ్రీవాల్ విచారణకు గవర్నర్ అనుమతి

హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త: ఢిల్లీ లిక్కర్ స్కాంలో చాలా రోజుల తరువాత మరోసారి కదలిక వచ్చింది. ఈ కేసులో శనివారం కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా వున్న ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను విచారించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ)కు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా అనుమతులు మంజూరు చేశారు, ఈ మేరకు లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. లిక్కర్ స్కాంలో మనీలాం డరింగ్ అంశంపై కేజ్రీవాల్‌ను విచారించేందుకు ఈడీ అధికారులు లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాను కోరుతూ ఈ నెల ఐదవ తేదీన లేఖ రాశారు. మనీలాండరింగ్‌కు సంబంధించి కేసు ల్లో ప్రజాప్రతినిధులను విచారించాలటే ముం దస్తు అనుమతులు తప్పనిసరి. ఈ నేపథ్యం లోనే ఈడీ అధికారులు లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా కు లేఖ రాశాకు, కాగా తనను ఈడీ విచారించడాన్ని నిలిపి వేయాలని కోరుతూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టి వేయడం తెలిసిందే. కాగా లిక్కర్ స్కాం కేసులో కేజ్రీవాల్‌ను ఈ ఏడాది మార్చి 21వ తేదీన ఈడీ అధికారులు అరెస్టు చేయడం విదితమే. కాగా జూన్ 27వ తేదీ నుంచి సిఐబి కస్టడీలో భాగంగా కేజ్రీవాల్ జుడిషియల్ కస్టడీలో భాగంగా తిహర్ జైల్లో నిర్బంధంలో వుండగా సెప్టెంబర్ నెలలో ఆయనకు బెయిల్ వచ్చింది.

ఢిల్లీ లిక్కర్‌స్కాంలో కీలక పరిణామం




### దళిత విద్యార్థులకు అంబేద్కర్ సమ్మాన్ ఉపకారవేతనం

#### ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తరుణంలో కేజ్రీవాల్‌మరో కొత్త వరం

న్యూఢిల్లీ, డిసెంబరు 21: దేశ రాజధాని ఢిల్లీఅసెంబ్లీ ఎన్నికలకు రోజులు దగ్గరపడుతున్న కొద్దీ ఆమ్ ఆద్మీపార్టీ దూకుడు పెంచింది. రోజురోజుకూ ప్రత్యేక వరాలను కురిపిస్తోంది ఇప్పటివరకూ పదిలక్షలు ఆటోడ్రైవర్లకు బీమా, కుటుంబంలో కుమార్తెకు విద్య, 60 ఏళ్లు దాటిన అందరికీ వయోజన స్వాస్థ్య సమ్మాన్ పథకం ప్రకటించింది. తాజాగా ఇపుడు దళిత విద్యార్థులకు అంబేడ్కర్ సమ్మాన్ ఉపకార వేతనం పథకాన్ని ప్రకటించింది. దళిత విద్యార్థులను చదువులో మరింత ప్రోత్సహించేందుకు గాను ఈపథకాన్ని ప్రవేశపెడుతున్నట్లుకేజ్రీవాల్ ఆధ్వర్యంలోని ఆమ్ ఆద్మీపార్టీప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అంబేడ్కర్‌పై చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారం రేగిన తరుణంలోకేజ్రీవాల్ దళిత విద్యార్థులకు ప్రత్యేక పథకం ప్రకటించడం ఓటు బ్యాంకును మరింత పటిష్టంచేస్తుందని నిపుణుల అంచనా. విదేశీ యూనివర్సిటీలకు ఎంపికయిన దళిత విద్యార్థులకు కూడాఆప్ ప్రభుత్వంచేయూతనిస్తుందని ప్రకటించారు. విదేశీ యూనివర్సిటీల్లో ఢిల్లీలోని దళిత విద్యార్థి ఏఒక్కరూ చదువుకోలేకపోయామన్న ఆందోళన వారికి ఉండకూడదని నిధుల కొరత వారికి ఉండకూడదన్న లక్ష్యంతోఈ పథకం ప్రవేశపెట్టామన్నారు. భారత రాజ్యాంగ రూపశిల్పి అంబేడ్కర్ తాను లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్, పొలిటికల్ సైన్స్ చదువుతుండగా ఆర్థిక ఇబ్బందులవల్లనే వదులుకుని రావాల్సి వచ్చిందని తెలిపారు. అంబేడ్కర్ తర్వాత భారత్‌కు వచ్చి నిధులు అందుబాటులోకి తెచ్చుకుని తన ఎల్ఎస్ఈ ఉన్నత విద్యను పూర్తిచేసారని కేజ్రీవాల్ తెలిపారు.

## పాకిస్థాన్‌లో సైనిక స్థావరాలపై దాడి కేసు..

# 25 మంది పౌరులకు సైన్యం జైలుశిక్ష



ఇస్లామాబాద్, డిసెంబరు 21: పాకిస్థాన్ మిలిటరీ కోర్టు 25 మంది పౌరులకు జైలు శిక్ష విధించింది. గతేడాది మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్‌ను అరెస్టు చేయడంతో నిరసనలు చేపట్టిన వీరు సైనిక స్థావరాలపై దాడి చేయడమే అందుకు కారణం. దీంతో తాజాగా పౌరులకు శిక్ష విధించింది. అల్‌ఖాదిర్ ట్రస్టు కేసులో గతేడాది మేలో తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ (పిటిఐ) అధినేత, మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ అరెస్టును నిందిస్తూ ఆయన మద్దతుదారులు నిరసన చేపట్టారు. ఇవి అల్లర్లకు దారి తీశాయి. రావల్పిండిలోని ఆర్మీ ప్రధాన కార్యాలయంతోపాటు ఫైసలాబాద్‌లోని ఐఎస్ఐ భవనం సహా అనేక స్థావరాలపై ఆందోళనకారులు దాడులు చేశారు.

సైనిక స్థావరాలపై దాడి కారణంగా దేశవ్యాప్తంగా వందలాది మంది అనుమానితులను అరెస్టు చేశారు. విచారణ నిమిత్తం 103 మందిని సైనిక అధికారులకు అప్పగించారు. తాజాగా ఈ ఘటనపై మిలిటరీ కోర్టు విచారణ చేపట్టింది. 25 మంది పౌరులను దోషులుగా తేల్చింది. వీరికి రెండు నుంచి పదేళ్ల వరకు జైలు శిక్షను విధించింది. మిగిలిన వారికి కూడా శిక్ష విధిస్తామని, గడువు ప్రక్రియ ముగిసిన తర్వాత ఈ అంశాన్నిపరిశీలిస్తామని న్యాయస్థానం తెలిపింది. కాగా పలు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇమ్రాన్‌ఖాన్ ప్రస్తుతం అడియాలా జైలులో ఉన్న సంగతి తెలిసిందే. ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఐటిఐ పార్టీ మద్దతుదారులు గత నెలలో కూడా ఆందోళనలు చేపట్టారు. దాంతో రాజధాని ఇస్లామాబాద్ రణరంగంగా మారింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోగా, వందలాది మంది గాయపడ్డారు.

## బంగ్లా పిల్లలుంటే చెప్పండి

### ఢిల్లీలోని స్కూళ్లకు సర్క్యులర్ పంపిన కార్పొరేషన్ అధికారులు



న్యూఢిల్లీ, డిసెంబరు 21: పాఠశాలల్లో బంగ్లాదేశ్‌కు చెందిన పిల్లలుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అక్కడి పాఠశాలలకు సర్క్యులర్ జారీ చేసింది. వారికి జనన ధృవీకరణ పత్రాలు జారీ కాని విషయం నిర్ధారించుకోవాలని సూచించింది. ఢిల్లీలో నివసిస్తున్న అక్రమ వలసదారులను గుర్తించాలని ఇదివరకే లెఫ్టినెంట్ జనరల్ కార్యాలయం ఆదేశాలు జారి చేసిన విషయం తెలిసిందే. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడానికి సన్నద్ధమవుతున్న తరుణంలో అధికార ఆప్, బిజెపి మధ్య వలసదారుల సమస్య అనే అంశం కీలకం కానుంది. ఢిల్లీలోని వివిధ ప్రాంతాలలో బంగ్లాదేశ్ అక్రమ వలసదారులు చేసిన ఆక్రమణలను వెంటనే తొలగించాలని అన్ని మున్సిపల్ జోన్‌లను కార్పొరేషన్ ఆదేశించింది. డిసెంబర్ 31 లోగా ఎంసిడి డిప్యూటీ కమిషనర్ ద్వారా యాక్షన్ టేకప్ రిపోర్ట్‌ను సమర్పించాలని కోఇరంది. ఢిల్లీలోని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ ఇస్తున్నప్పుడు అక్రమ వలసదారులను గుర్తించడానికి విద్యాశాఖ తగిన చర్యలు తీసుకుంటోంది. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వలస వచ్చిన వారి పిల్లలను గుర్తించేందుకు డ్రైవ్‌లను చేపట్టాలని కోరాము అని డిప్యూటీ కమిషనర్ పేర్కొన్నారు. ఈ ఆదేశాలపై ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపి సంజయ్‌సింగ్ స్పందిస్తూ అక్రమ వలసదారుల పేరుతో మున్సిపల్ కార్పొరేషన్ పూర్వాంచల్ నుంచి వలస వచ్చిన ప్రజలను అవమానపరుస్తోందని అన్నారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా వారిని రోహింగ్యా, బంగ్లాదేశీ చొరబాటుదారుల జాబితాలో చేర్చారని మండిపడ్డారు. ఈ ఆర్డర్ ద్వారా ఉత్తరప్రదేశ్, బీహార్ నుంచి వలస వచ్చిన పేదలను అగౌరవపరచాలని వారి నివాసాలు, దుకాణాలను కూల్చాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మోడీ పాలనలో 9 వేల మంది మిలిటెంట్ల లొంగుబాటు

### కేంద్ర మంత్రి అమిత్ షా

అగర్తలా, డిసెంబరు 21: ప్రధాని నరేంద్రమోడీ పదేళ్ల పాలనలో దేశంలో ఉగ్రదాడులు తగ్గుముఖం పట్టాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఈ పదేళ్లలో ఈశాన్య భారత్‌లో దాదాపు 9 వేల మంది సాయుధ మిలిటెంట్లు లొంగిపోయారని అన్నారు. అగర్తలలో జరిగిన నార్త్ ఈస్టర్న్ కౌన్సిల్ 72వ ప్లీనరీ సమావేశంలో అమిత్ షా పాల్గొని, ప్రసంగించారు. 20 శాంతి ఒప్పందాల ద్వారా ఈశాన్య భారత్‌లో ప్రధాని శాంతి నెలకొల్పారని రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేశారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈశాన్య భారత్‌లో రైలు అనుసంధానత కోసం రూ.81 వేల కోట్లు, రోడ్ల నిర్మాణానికి రూ.41 వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. అంతేకాకుండా ఈ రాష్ట్రాల్లో సేంద్రియ సాగుపై కేంద్ర ప్రభుత్వంపై దృష్టి సారించిందిదని తెలిపారు. దీనికోసం ఇప్పటికే నేషనల్ ఆర్గానిక్ కార్పొరేషన్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేసిందన్నారు. సేంద్రీయ ఉత్పత్తుల ప్యాకేజింగ్, మార్కెటింగ్, ఎగుమతి కోసం ఎన్ఓసిఎల్‌తో ఒప్పందాలు కుదుర్చుకోవాలని ఈశాన్య రాష్ట్రాల సిఎంలు అభ్యర్థించారన్నారు. నాలుగు దశాబ్దాలుగా ఇక్కడి పోలీసులు వేర్పాటువాదులతో పోరాడారని ప్రస్తుతం వారి దాడులు తగ్గాయి, ఇకపై ప్రజలకు సత్వర న్యాయం చేసేలా పోలీసు యంత్రాంగం తీరులో మార్పు రావాల్సిన సమయం ఆసన్నమైందని హోం మంత్రి పేర్కొన్నారు.



## నేనేమీ అత్యాచారం చేయలేదు..నన్ను ఇరికించారు

### కోర్టులో జడ్జిముందు ప్రధాన నిందితుడి వాంగ్మూలం



కోల్‌కత్తా, డిసెంబరు 21: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్జీకర్ ఆసుపత్రి వైద్యవిద్యార్థిని హత్యాచారానికి సంబంధించినకేసులో ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్ తాను ఆమెపై అత్యాచారం చేయలేదని పోలీసులకు పదేపదే చెపుతూ వచ్చాడు. 33 ఏళ్ల ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్ ఒక్కడే ఈ కేసులో నిందితుడు. న్యాయస్థానంలో హాజరయిన ఈ నిందితుడు జడ్జిముందు తానేమీ ఆమెను అత్యాచారం చేయలేదని చెప్పుకొచ్చాడని ఆతడి తరపు న్యాయవాది సౌరవ్ బంధోపాధ్యాయ్ వెల్లడించారు. నేనేమీ చేయలేదు జడ్జిగారు, తనను ఈకేసులో ఇరికించారని సంజయ్‌రాయ్ కోర్టుకు తెలిపాడని ఆయన లాయర్ తెలిపారు. సివిక్ వలంటీరుగా ఆసుపత్రిలో పనిచేస్తున్న సంజయ్‌రాయ్ హత్యాచారం జరిగిన మరుసటిరోజే పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. నేరం రుజువయితే ఆతనికి మరణశిక్ష కూడా పడే అవకాశం ఉంది. గతనవంబరు 11వ తేదీనుంచి కోర్టు విచారణ ప్రారంభించింది. సుమారు 50 మంది సాక్షుల నుంచి వాంగ్మూలాలు సేకరించింది. కాగా సంజయ్‌రాయ్‌ను కూడా విచారణచేసింది. న్యాయమూర్తి అనిర్బన్‌దాస్ సంజయ్‌రాయ్‌పై వందకుపైగా ప్రశ్నలు వేసారు. ఆరుగంటలపాటు జరిగిన ఇన్‌కెమేరా విచారణ సాయంత్రం పొద్దు పోయేంతవరకూ జరిగిందని బందోపాధ్యాయ్ చెప్పారు. గతంలో జైలుకు తరలిస్తున్న సందర్భంలో జైలు వాన్ నుంచే తానేమీ నేరం చేయలేదని, తాను అమాయకుడినని, తనను ఈకేసులో ఇరికించారని పెద్దగా అరుస్తూ వెళ్లాడు. అప్పటినుంచి కస్టడీలో ఉన్న సంజయ్ రాయ్ కోర్టుకు పూర్తిబందోబస్తుమధ్య తీసుకువ స్తున్నారు. విచారణ తదుపరి తేదీని జనవరి రెండవ తేదీ అని ప్రకటించి జడ్జి వాయిదా వేసారు.

## ఆప్ కీలకనేతలు బిజెపిలో చేరిక




న్యూఢిల్లీ, డిసెంబరు 21: అసెంబ్లీ ఎన్నికల ముందుఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఇద్దరు కీలకనేతలు బల్బీర్‌సింగ్ సుఖ్‌బీర్‌దలాల్ రాజీనామాచేసి బిజెపిలోచేరారు. ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్రసచ్‌దేవ పార్టీ జనరల్ సెక్రటరీ ఆశీస్ సూద్ కేంద్రమంత్రి హర్షమల్హోత్ర సమక్షంలో ఇద్దరు బిజెపిలో సభ్యత్వం తీసుకున్నారు. బల్బీర్‌సింగ్ ఏకంగా ఆరు పర్యాయాలు ఢిల్లీ సిక్ గురుద్వారా మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడిగా పనిచేసారు. బిజెపి ప్రభుత్వం తన సూచనను పరిగణనలోనికి తీసుకోవడం లేదని ఢిల్లీ ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే స్కూళ్లలో పంజాబీ టీచర్లను నియమించడంలేదని ఆయన ఆరోపించారు. ఢిల్లీ సర్కారు ఏ పని సరిగ్గా చేయడంలేదని సుఖ్‌బీర్ దలాల్ విమర్శించారు. వచ్చే ఫిబ్రవరిలోనే ఎన్నికలు జరుగుతుండటంతో రాజకీయ పార్టీల్లో వలసలు జోరందుకున్నాయి. ఆమ్ ఆద్మీపార్టీ ఇప్పటికే అన్ని స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. బిజెపి కూడా త్వరలో తమ జాబితాను వెల్లడించే అవకాశం ఉంది. ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీనుంచి, ముఖ్యమంత్రి అతిశి కల్కాజీ నుంచి మంత్రులు సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాస్ నుంచి గోపాల్‌రాయ్ బాబర్‌పూర్ నుంచి బరిలోకి దిగుతున్నారు.

## అంబేద్కర్‌పై వ్యాఖ్యలు తక్షణమే ఉపసంహరించుకోవాలి

### లేనిపక్షంలో 24నుంచి దేశవ్యాప్త బిఎస్పీ నిరసనలు: మాయావతి



లక్నో,డిసెంబరు 21: రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేడ్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షాచేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని బిఎస్పీ అధినేత్రి మాయావతి డిమాండ్ చేసారు. అలా చెప్పనిపక్షంలో బిఎస్పీ దేశవ్యాప్త నిరసనలు చేపడుతుందని, ఈనెల 24వ తేదీనుంచే నిరసనలు చేపడతామని మాయావతి హెచ్చరించారు. బాబాసాహెబ్ డాక్టర్ బీమ్‌రావ్ అంబేడ్కర్‌దళితుల ఆత్మగౌరవం,సామాజిక సంక్షేమం కోసం రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులు పొందుపరిచారని వారి హక్కులు అణిచివేత ఎంతకాలం కొనసాగకూడదనే ఆకాంక్షించారని ఆమె పేర్కొన్నారు. దళితులతోపాటు ఇతర అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం నిరంతరం తపించిన వ్యక్తి అంబేడ్కర్ అని ఆమె కొని యాడారు. అలాంటి రాజ్యాంగ నిర్మాతను అమిత్‌షా అవమానించడం ఆ వర్గాల ఆత్మ గౌరవం దెబ్బతీయడమేనని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలకు కేవలం దళితు లేకాకుండా అన్నివర్గాల ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని పార్లమెంటులో ఆయన చేసిన వ్యాఖ్యలు అందరినీ బాధించాయని ఆమె అన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసం హరించుకోవాలని లేనిపక్షంలో దేశవ్యాప్త నిరసనలు చేపడతామని అన్నారు.

## పంచాయతీల్లో పెండింగ్ బిల్లులు చెల్లించాలి

### సిఎం రేవంత్‌రెడ్డికి ఫోరం ఫర్ గుడ్‌గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్రామ పంచాయతీల్లో రెండేళ్లుగా వున్న పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ సర్కారును కోరింది. ఈ మేరకు సంస్థ కార్యదర్శి పద్మనాభరెడ్డి సిఎం రేవంత్ రెడ్డికి శనివారం లేఖ రాశారు. బిఆర్‌ఎస్ హయాంలో సర్పంచ్‌ల చేత పనులు చేయించడం తప్పిదమని, అయితే ప్రభుత్వ ఆదేశాలు కాదనలేక వారు లక్షలాది రూపాయలు అప్పుగా తెచ్చి అభివృద్ధి పనులు చేశారని, అయితే దీనికి సంబంధించిన బిల్లులు ఇప్పటి వరకు రాలేదని, దీనివల్ల అనేకమంది సర్పంచులు అప్పుల ఊబిలో కూరుకు పోయారని, కొందరు ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రతీ ఎంఎల్‌ఎకు అభివృద్ధి పనుల కింద పది కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిందని, ఇదేవిధంగా సర్పంచులకు రావాల్సిన బకాయిలు కూడా విడు దల చేయాలని ఆయన కోరారు. మరో మూడు లేదా నాలుగు నెలల్లో పంచాయతీలకు ఎన్నికలు జరిగే వీలుందని, ఈ తరుణంలో పాత బకాయిలను విడుదల చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం అనేది ఒక నిరంతర కొనసాగింపు వ్యవస్థగా ఆయన వెల్లడించారు. పంచాయతీలకు సర్కారు బకాయిపడ్డ నిధులను వెంటనే విడుదల చేయడం వల్ల అక్కడ అభివృద్ధి పనులు వేగం పుం జుకునే వీలుందని పద్మనాభరెడ్డి తెలిపారు.

## రవాణా శాఖలో పదోన్నతులు పొందిన వారికి పోస్టింగ్‌లు

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రవాణాశాఖలో డిటిసిలు, జెటిసిలుగా పదోన్నతులు పొందిన అధికారులకు పోస్టింగ్ ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు శనివారం ఆదేశాలు జారీ చేశారు. జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్లుగా పదోన్నతి పొందిన ఎం.చంద్రశేఖర్‌గౌడ్‌కు విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఐటి జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌గా, శివలింగయ్యకు అడ్మినిస్ట్రేటీవ్, ప్లానింగ్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌గా ఉత్తర్వులు జారీ చేశారు. డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్లుగా పదోన్నతులు పొందిన రవీందర్‌కుమార్‌ను ఆదిలాబాద్ డిటిసిఇగా, ఎన్.వాణిని నల్గొండ డిటిసిగా, అఫ్రీన్ సిద్ధిఖీని కమిషనర్ కార్యాలయంలో డిటిసిగా, కిషన్‌ను మహబూబ్‌నగర్ డిటిసిగా, సదానందంకు రంగారెడ్డి డిటిసిగా పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



## హనుమంతుడి గుడిలోని విగ్రహం ధ్వంసం

### ప్రభుత్వం వైఫల్యం వల్లే ఆలయాలపై దాడులు

### చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**మొయినాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** రాష్ట్రంలో హిందూ దేవా లయాలకు రక్షణ కరువయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యంతోనే హిందూ దేవాలయాలపై వరుసదాడులు జరుగుతున్నాయని, వాటిని రక్షించే స్థితిలో ప్రభుత్వం లేదని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మొయినాబాద్ మండలంలోని తోల్కట్టలోని బీజాపూర్ రహదారి పక్కన నూతనంగా నిర్మించిన హనుమాన్ దేవాలయంలోని విగ్రహాలను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారని, ఈ విషయం తెలుసుకున్న హిందు వులు ఘటనాస్థలానికి చేరుకొని పెద్దఎత్తున నిరసన తెలియ జేశారు. బీజాపూర్ రహదారిపై బైఠాయించి నిందితులను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలంటూ రాస్తారోకో నిర్వహించారు. ఘటనాస్థలానికి చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం, కంజర్ల ప్రకాష్ తదితర బిజెపి నాయకులు కార్యాకర్తలు, పెద్దఎత్తున చేరుకొని ధర్నాలో పాల్గొన్నారు. విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక హిందూ దేవాలయాలకు రక్షణ కరువైందన్నారు. వరుసగా ఆలయాలపై దాడులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో దేవాలయాలపై దాడులు చేస్తుంటే ప్రభుత్వం ఏంచేస్తుందని ప్రశ్నించారు. దుండగులను వెంటనే అరెస్టు చేసి చర్యలు తీసుకొకపోతే తీవ్రస్థాయిలో హిందువులంతా ఉద్యమించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి రవీందర్, మండల భజరంగ్‌దళ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నై-పుణేవిమానం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసర ల్యాండింగ్

**శంషాబాద్, డిసెంబరు 21. ప్రభాతవార్త:** చెన్నై నుండి పుణే వెళ్తున్న విమానం శంషాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా ల్యాండింగ్ అయింది. శనివారం ఉదయం 1,080 మంది ప్రయాణికులతో వెళుతున్న విమానంలో ఇంధనం కొరత ఏర్పడింది. దీనితో అత్యవసరంగా శంషాబాద్‌లో విమానాన్ని ల్యాండింగ్‌చేసి ఇంధనాన్ని నింపుకొని తిరిగివెళ్లింది.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సఫాయి కర్మచారి జిల్లా స్థాయి సమావేశంలో సఫాయి కర్మచారిల సమస్యలను తెలుసుకుంటున్న ఎం.వెంకటేషన్ తదితరులు.

## మహిళా సఫాయి కర్మచారీల కోసం అంతరంగిక కమిటీలను ఏర్పాటు చేయాలి

### జాతీయ ఎస్సీ, ఎస్టీ సఫాయి కర్మచారి కమిషన్ ఛైర్మన్ వెంకటేశన్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మహిళా సఫాయి కర్మచారుల కోసం అంతరంగిక కమిటీలను ఏర్పాటు చేయాలని, వారికి ఏమైనా వేధింపులు, సమస్యలుంటే వెంటనే ఆ కమిటీల ద్వారా పరిష్క రించేలా చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ, ఎస్టీ సఫాయి కర్మచారి కమిషన్ ఛైర్మన్ ఎం.వెంకటేషన్ సూచించారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సఫాయి కర్మచారి జిల్లా స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో ఆ ఛైర్మన్ ఎం.వెంకటేషన్ మాట్లాడుతూ సఫాయి కర్మచారిలు ఏమైనా సమస్యలు ఉంటే ముందుకు అధికారులకు తెలియజేయాలని, పరిష్కారం కాకుంటే మాత్రం యూనియన్ వారి దృష్టికి తీసుకవెళ్లాలని, అక్కడ కూడ పరిష్కారం కాకుంటే కమిషన్‌కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. కమిషన్‌కు 01124648924 నెంబరుకు ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన తెలిపారు. సఫాయి కార్మికులకు యూనిఫామ్, ఐడికార్డులు, నెలలో 4రోజుల సెలవులు వంటి వారి హక్కులను తెలియజేస్తూ నెలకొకసారి వారిని కలుసుకుని సమస్యలను తెలుసుకోవాలని లేబర్ కమిషనర్‌ను ఛైర్మన్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి డిఆర్‌ఓ శంకర్‌కుమార్, ఎస్సీకార్పోరేషన్ ఇడి మోసిన్‌బాబు, జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి వినోద్‌కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# 'రైతుబంధు'కు ఉరివేయబోతున్నారా?

### వ్యవసాయదారుల సుస్థిర ఆదాయాభివృద్ధికి పరిమితుల్లేని రైతు భరోసా కావాలి

### 96 శాతం రైతులు సన్న,చిన్నకారు రైతులే

### అసెంబ్లీలో రైతు భరోసాపై స్వల్పకాలవ్యవధి చర్చలో కెటిఆర్

**హైదరాబాద్ డిసెంబరు 21, ప్రభాతవార్త:** రైతుబంధు పథకానికి ఉరి వేయ బోతున్నారనే అనుమానం వ్యక్తమవుతోందని సిరిసిల్ల ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ వ్యవసాయదారుల సుస్థిర ఆదాయాభివృద్ధికి పరిమితుల్లేని రైతు భరోసా కావాలని, అప్పుడే వ్యవసాయం పండుగ అవుతుందని సూచించారు. రైతుబంధుపై అబద్ధాలు ప్రచారం చేశారని ఆయన విమర్శించారు. అన్నదాత బాగుపడితే కొందరు ఓర్వలేకపోయారని మండిపడ్డారు. తెలంగాణలో నూటికి 95 శాతం మంది చిన్న సన్నకారు రైతులే ఉన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలంగాణలో 91.33 శాతం మంది లబ్ధిదారులు 5 ఎకరాలు అంతకంటే తక్కువ ఉన్నవారే ఉన్నారని కెటిఆర్ అన్నారు. రూ.72 వేల కోట్ల రైతుబంధులో పెద్ద రైతులకు ఇచ్చింది 1.39 శాతం మాత్రమేనని వెల్లడించారు. 80 శాతం మంది లబ్ధిదారులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఉన్నారు. 4.5 లక్షల ఎకరాల ఆర్వోఎఫ్‌ఆర్ భూములను గిరిజనులకు ఇచ్చామని, ఆ భూముల్లో ఒక్క పంట మాత్రమే పండుతుందని, వారికిచ్చే పంటసాయంలో కోత పెట్టొ ద్దని సూచించారు. రైతు భరోసాను భారంగా కాకుండా బాధ్యతగా చూడాలన్నారు. ఒక పంట కాదు.. మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారని కెటిఆర్ గుర్తు చేశారు. అలాగే తాము మూడు పంటలకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని కెటిఆర్ అన్నారు. ఇచ్చిన హామీని తప్పకుండా నిలబెట్టుకోవాలి. మొదటి వంద రోజుల్లోనే రైతుభరోసా ఇస్తామని చెప్పి మాట నిలబెట్టుకోలేదు. అప్పుడేమో అందరికి అని ఇప్పుడేమో కొందరికి అని కోతలు పెట్టారు. వానకాలం రైతుబంధు ఎగ్గొట్టినట్టే.. ఇప్పుడు కూడా రైతుబంధు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు.

పరిశ్రమలకు లక్షల కోట్లరూపాయల రాయితీలు ఇస్తూ అన్నం పెట్టేరైతుకు వేల రూపాయలు పెట్టుబడి సహాయం చేస్తే ఏడుపు ఎందుకని ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మహబూబ్‌నగర్ నుంచి 30,40 ఎకరాల భూమి ఉన్నవాళ్లు కూడా ఎవుసం వెల్లబాటుకాక పొట్టచేతపట్టుకొని హైదరాబాద్, ముంబయ్ వెళ్లి చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకున్నారని ఇప్పుడిప్పుడే వ్యవసాయదారుల జీవన ప్రమాణాలు పెరుగుతున్నాయని, ఆత్మహత్యలు తగ్గిపోతున్నాయని ఆయన వివరించారు. గత ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించి రూ. 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారని, మేం ఒక దఫా మాత్రమే చెల్లించామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చెప్పడం అభినందనీయమని కెటిఆర్ అన్నారు. ఇక మంత్రి తుమ్మల ఆర్వోఎఫ్‌ఆర్ భూముల గురించి ప్రస్తావించారు. నాలుగున్నర లక్షల గిరిజన బిడ్డలకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది. ఆర్వోఎఫ్‌ఆర్ పట్టాల కింద ఉన్న భూముల్లో ఒక పంట మాత్రమే సాగు చేసే అవకాశం ఉంటుంది. మేజర్ కాల్వలు ఉండకపోవడం వల్ల చాలా కష్టంతో సాగు చేస్తారు. ఈ గిరిజన బిడ్డలకు రెండో విడుత రైతుబంధు ఇస్తారా..? ఇవ్వరా..? సమాధానం చెప్పాలి. రైతుబంధుకు కోతలు పెట్టే ఆలోచన లేకపోతే పీఎం కిసాన్ గురించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎందుకు ప్రస్తావించారు. పిఎం కిసాన్ మార్గదర్శకాలు మీకు మార్గదర్శకమైతే.. 25 శాతం మంది రైతులకే రైతు భరోసా వర్తిస్తుంది. పిఎం కిసాన్ మార్గదర్శకాలు పాటిం చమని మంత్రి తుమ్మల చెబుతున్నారు. మరి ఉన్నది ఉన్నట్టు ఇచ్చేందుకు రైతుబంధుపై చర్చ ఎందుకు అని కెటిఆర్ అన్నారు.

## ప్రొటోకాల్ ఉల్లంఘనలు జరగకుండా చూడాలి

### ప్రభుత్వానికి శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సూచన

### వివిధ సమస్యలపై స్పెషల్ మెన్షన్లు చేసిన ఎమ్మెల్సీలు



**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** శాసన మండలి సమావేశాల్లో ఎమ్మెల్సీలకు ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రొటోకాల్‌లో ఉల్లంఘనలు జరుగుతున్నాయని మండలి ఛైర్మన్ ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. దాంతోపాటు పలు ప్రొటోకాల్ ఉల్లంఘనలు జరుగుతున్నాయన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు మండలి సమావేశాలు ప్రారంభం కాగానే.. భూభారతి బిల్లుపై స్వల్ప కాలిక చర్చ చేపట్టనున్నట్టు ప్రకటించి.. భూభారతి చట్టం అమల్లోకి రాకముందే పేపర్లలో ప్రకటనలు వచ్చాయన్నారు. అదేవిధంగా ప్రొటోకాల్ ఉల్లంఘనలు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి తప్పులు భవిష్యత్‌లో జరుగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఛైర్మన్ సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఎమ్మెల్సీలను ఆహ్వానించాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రొటోకాల్‌పై కచ్చితమైన నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. అనంతరం స్పెషల్ మెన్షన్లకు అవకాశం కల్పించారు. శాసన మండలిలో అధికార, ప్రతిపక్ష ఎమ్మెల్సీలు స్పెషల్ మెన్షన్ కింద పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 1000కిపైగా గురుకులాలున్నాయని.. 495 కేజీబీవీలు, 194 ఆదర్శ పాఠశాలలున్నాయని వాటిలో పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించడంలో ఎదురవుతున్న సమస్యలపై రాజకీయ పార్టీలు రాజకీయాలు చేయడం తగదన్నారు. నాణ్యమైన భోజనంతో పాటు అందులో పనిచేసే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ పెన్షన్ విధానం, పాత పెన్షన్ స్కీమ్ అమలు అంశాలను ప్రస్తావించారు. ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్(తీనార్మర్ మల్లన్న) మాట్లాడుతూ అక్రమ క్లినికల్ ట్రయల్స్ అంశాన్ని లేవనెత్తారు. దీనిపై ప్రభుత్వం విచారణ జరిపి ప్రజలకు వాస్తవాలు వెల్లడించాలని కోరారు. ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి మాట్లాడుతూ హోంగార్డుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని, జిల్లాల వారిగా ఎక్కడి వారికి అక్కడే డ్యూటీలు ఇవ్వాలని, కారుణ్య నియామకాల్లో వారికి స్థానమివ్వాలని కోరారు.

బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ.. స్పెషల్ మెన్షన్‌లో లేవనెత్తిన సమస్యలపై ప్రభుత్వం నుంచి స్పందన లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎల్ రమణ మాట్లాడుతూ సర్వ శిక్షాభియాన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. తాతా మధు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడు తున్న ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో బలిదానమైన వారి కుటుంబాలకు రూ.20వేల పింఛన్, ఇండ్ల స్థలం ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. బస్వరాజు సారయ్య మాట్లాడుతూ రజకుల కరెంటు బిల్లుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. శేరి సుభాష్ రెడ్డి మాట్లా డుతూ వనదుర్గా ప్రాజెక్టు ఆయకట్టుకు సాగునీటి విడుదలపై ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. ఎంఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ టూరిజం పాలసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, వారికి జరుగుతున్న అన్యాయాన్ని సరిచేయాలని కోరారు. ఎమ్మెల్సీ బి మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన కవులు, కళాకారుల ఉద్యోగ, ఉపాధి కల్పనపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. బల్మూరి వెంకట్ మాట్లాడుతూ ఫ్రీ లాంచ్ అఫర్లతో అక్రమ వెంచర్ల ప్లాట్లను, నిర్మాణాలను విక్రయిస్తున్న అక్రమ వ్యవహారాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఎగ్గె మల్లేశం మాట్లాడుతూ గొర్రెల స్కామ్ విచారణతో డీడీలు కట్టిన వారికి అన్యాయం జరుగుతుందని, వారికి న్యాయం చేయాలని కోరారు. కోటిరెడ్డి మాట్లాడుతూ నాగార్జున సాగర్ క్వార్టర్స్ రిజిస్ట్రేషన్ల వివాదం పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు అనుమతించాలని కోరారు. మహ్మద్ అలీ మాట్లాడుతూ మైనార్టీ విద్యార్థుల సమస్యలను, హామీల అమలుకు చర్యల తీసుకోవాలని కోరారు. సభ్యులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సంబంధిత శాఖలకు పంపించి చర్యలు తీసుకుం టామని మంత్రి పొన్నం ప్రభాకర్ సభకు తెలిపారు.

## ఏడు రోజులు.. 28 గంటలపాటు కొనసాగిన సభ

### 8 బిల్లులను ఆమోదించిన శాసనమండలి

### మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

### రైతు భరోసాపై రాతపూర్వక సూచనలు చేయాలన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏడు రోజులపాటు శాసనమండలి సమావేశాలు జరిగాయి. సమావేశాలకి సంబంధించిన వివరాలను శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి శనివారం సమావేశాల ముగింపు సందర్భంగా ప్రకటించారు. సమావేశాలు ఏడు రోజులపాటు జరిగినట్టు తెలిపారు. సభలో 8 బిల్లులను ఆమోదించినట్టు చెప్పారు. 38 ప్రశ్నలకు సమాధానం చెప్పారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి ఒక స్టేట్ మెంట్ చేశారని.. మూడు అంశాలపై స్వల్ప కాలిక చర్చలు జరిగినట్టు తెలిపారు. ఏడు రోజుల్లో 28 గంటల 3 నిమిషాల పాటు సభ కొనసాగిం దన్నారు. సభలో 74 మంది ప్రసంగించినట్టు తెలిపారు. శనివారం జరిగిన సమావేశాల్లో సాయంత్రం వరకు భూభారతి బిల్లుపై చర్చ జరిగింది. అనంతరం రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చకు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అను మతించారు. దీంతో రైతు భరోసాపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతు భరోసాకి సంబంధించిన సమాచారాన్ని సభ్యులకు అందజేశామని.. ఇప్పటికే సభ్యులు భూభారతితోపాటు ఇతర బిల్లులపై చర్చించిఉన్నందున వారి అభిప్రాయాలను రాతపూర్వకంగా ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. రైతు భరోసాని తెలంగాణ రాష్ట్రంలో సంక్రాంతి నుంచి అమలు చేయనున్నట్టు మంత్రి సభలో తెలిపారు. తర్వాత శాసన మండలిని నిరవధికంగా వాయిదావేస్తున్నట్టు మండలి ఛైర్మన్ సుఖేందర్‌రెడ్డిప్రకటించారు.

## రైతులకు, శాస్త్రవేత్తలకు సమాజం రుణపడి ఉంటుంది

### రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరు మురళి

### రెండోరోజు విద్యావేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు మధ్య చర్చాగోష్టి

### ముగిసిన వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలు



**హైదరాబాద్ (అత్తాపూర్) డిసెంబరు 21, ప్రభాతవార్త :** రైతులకు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, విద్యార్థులకు సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుం దని రాష్ట్ర విద్యాకమిషన్ ఛైర్మన్ ఆకునూరు మురళి అభిప్రాయ పడ్డారు. అందరికీ అన్నం పెట్టేది రైతులు, వ్యవసాయ రంగమేనని అటువంటి విద్యని, వృత్తిని ఎన్నుకున్న వారిని అందరూ అభినందించాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవ ఉత్సవంలో భాగంగా రెండోరోజు శనివారం విద్యావేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు మధ్య చర్చాగోష్టి కార్యక్రమం రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయం ఆడిటో రియంలో జరిగింది. దీనికి ఆకునూరు మురళి ముఖ్యఅతిథిగా హాజరయ్యి ప్రసంగించారు. ప్రతి వ్యవసాయ విద్యార్థి వృత్తిలో భాగంగా మూడు అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గెస్ట్ ఆఫ్ హానర్‌గా కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ డి. రాజిరెడ్డి ప్రసంగించారు. వాతావరణ మార్పుల్ని, వర్షాపాత అంతరాలని తట్టుకొని వ్యవసాయం చేయడం అనేది ప్రధానాంశమని ఆయనన్నారు. వ్యవసాయ విద్యార్థుల నుంచి కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు వచ్చేలా శాస్త్రవేత్తలు అధ్యాపకులు ప్రోత్సహించాలని రాజిరెడ్డి సూచించారు. పూర్వ విద్యార్థి అయిన కాన్సాస్ యూనివర్సిటీ, యూ ఎస్ ఏ డైరక్టర్ పి.వి వరప్రసాద్ ఖిఖిఆహార, పౌష్టికాహార, వాతావరణ, భూసార భద్రతలని సాధించడానికి నవ కల్పనలు అన్న అంశంపై వజ్రోత్సవ ఉత్సవ ప్రసంగం చేశారు. కొన్నాళ్లుగా ఈ రెండు విశ్వవిద్యాలయాలు అనేక అంశాల్లో కలిసి పనిచేస్తున్నాయన్నారు.

## రైతులకు ఆధునిక వ్యవసాయ పనిముట్లు సరఫరా చేయండి

### వ్యవసాయ క్షేత్రాలకు రోడ్డు సౌకర్యం విస్తరించాలి

### ఆదిలాబాద్ బిజెపి ఎమ్మెల్యే పాయల శంకర్



**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ఆధునిక వ్యవసాయ పనిముట్లు రైతులకు సరఫరా చేయాలని రైతు భరోసా పథకం 20 ఎకరాల వరకు సాగుచేసే రైతులకు కూడా కల్పించాలని ఆదిలాబాద్ బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. అసెంబ్లీలో రైతుభరోసా స్వల్పవ్యవధి చర్చలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ క్షేత్రాలకు రోడ్డు సౌకర్యం విస్తరించాలని ఎన్ఆర్‌జిఇసి వ్యవసాయానికి అనుసంధానంచేసి ఆయా కూలీలకు చెల్లింపుల భారం కొంతమేరకు రైతుకు తగ్గించేలా చేయాలని ఆయన సూచించారు. వ్యవసాయదారులకు కార్పొరేట్ వైద్యం అందించాలని, వారి పిల్లలు కార్పొరేట్ విద్యాసంస్థలలో మంచి నాణ్యత కలిగిన విద్యను పొందేందుకు 90శాతం ఫీజురియంబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. 2014 ముందు రైతులే లేనట్లు, వారే వ్యవసాయాన్ని సృష్టించినట్లు కాంగ్రెస్, బిఆర్‌ఎస్ మాట్లాడుతున్నాయని పాయల్ శంకర్ వ్యంగ్యంగా అన్నారు. వ్యవసాయం రాష్ట్రానికి సంబంధించిన అంశమని రైతులందరిని ఆదు కోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. వ్యవసాయానికి కేంద్రం చేసిన సాయం గురించి ఎవరూ మాట్లాడట్లేదని ఆవేదన చెం దారు. ఈ రోజు పత్తికి మార్కెట్‌లో ధర లేదు, సీసీఐ పత్తి కొనకుంటే లక్షల మంది రైతులు రోడ్డున పడేవారని పాయల్ శంకర్ అన్నారు. పిఎం కిసాన్ ద్వారా వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో కేంద్రం ఇస్తోందన్నారు. మోడీ ఇస్తున్న పైసలు వస్తున్నాయని, రాష్ట్రం నుంచి మాత్రం పైసలు రావట్లేదని రైతులు మాట్లాడుకుంటున్నారని ఆయన అన్నారు.



## రాష్ట్రపతి ద్రౌపదిముర్మును జ్ఞాపికతో సత్కరించిన ఐఎఎస్ భార్యల సంఘం

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ ఐఎఎస్ అధికారుల భార్యల సంఘం ప్రతినిధులు రాష్ట్రపతి ద్రౌపదిముర్మును మర్యాద పూర్వకంగా కలిసి తెలంగాణ సాంప్రదాయాలతో కూడిన జ్ఞాపికలు ఆమెకు బహుకరించారు. టిజిఐఎఎస్‌ఒడబ్ల్యుఎ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రియాంకగోయెల్, కార్యదర్శి రుచిరంజన్ తెలంగాణ సాంస్కృతి ఉట్టిపడే చేర్యాల ఆర్టు, తెలంగాణ ఇతివృత్తకథ స్ఫూర్తిని ప్రదర్శించే జ్ఞాపికలు అందజేశారు. రిసైకిల్ బాటిల్ మెటీరియల్‌తో తయారించిన శాలువాను కూడా ప్రధానంచేశారు. ఈ రెండు బహుమతులు ఆమె స్వీకరించి ఐఎఎస్‌ఒడబ్ల్యుఎ చేస్తున్నమంచి పనినిమెచ్చుకున్నారు. పర్యావరణ పరిక్షణకోసం ప్లాస్టిక్ పునర్వినియోగం కోసం ప్రయత్నాలు చేయాలని ప్లాస్టిక్ వినియోగాన్నితగ్గించేందుకు ప్రజలను ప్రేరేపించాలని ఆమె వారిని హితవు చెప్పారు.



అంబర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో కేంద్రమంత్రి అమిత్‌షాపై ఫిర్యాదు చేస్తున్న మాజీ ఎంపి వి.హనుమంతరావు

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై పోలీసులకు మాజీఎంపి విహెచ్ ఫిర్యాదు

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** బిఆర్ అంబేద్కర్‌పై కేంద్రమంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలను చేసినందుకు ఖండిస్తూ మాజీ ఎంపి వి.హనుమంతరావు శనివారం అంబర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి విహెచ్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లడంతో స్థానికంగా కొంత ఉత్కంఠ నెలకొంది. ఈ సందర్భంగా వి.హనుమంతరావు మాట్లాడుతూ కేంద్రమంత్రి అమిత్‌షాపై కేసు నమోదుచేసి అరెస్టు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అంబేద్కర్‌కు తీవ్రఅవమానం జరిగిందని, వెంటనే అమిత్‌షా తన పదవికి రాజీనామా చేయాలని, దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఆర్. లక్ష్మణ్‌యాదవ్, టిపిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ పులి జగన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న తెలంగాణ భాషా సాంస్కృతిక సారథి ఛైర్మన్ వెన్నెల గద్దర్

## ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : వెన్నెల గద్దర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారులు, కళాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తానని తెలంగాణ భాషా సాంస్కృతిక సారథి ఛైర్మన్ వెన్నెల గద్దర్ అన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మగౌరవ సదస్సులో ఆమె మాట్లాడుతూ.. మన హక్కులను సాధించుకునేందుకు ఉద్యమకారులు చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. గత ఎన్నికల్లో నేను ఎమ్మెల్యేగా పోటీ చేశానని, నేనుఓడిపోయినా ప్రజాపాలన గెలిచిందన్నారు. ఉద్యమకారుల ఫోరం ఛైర్మన్ టి. శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి 10వేల కోట్లు కేటాయించాలని, అర్హులైన ఉద్యమకారులకు రూ. 25వేల పెన్షన్ కల్పించాలని, వెయ్యిమంది అర్హులైవారికి సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఫోరం కన్వీనర్ యేల్లా పోశెట్టి, ప్రధాన కార్యదర్శి పట్లోళ సురేందర్‌రెడ్డి, గాయకుడు నేర్నాల కిషోర్, వరాల దేవయ్య, బొడ్డ రాములు, దయానంద్, కొంతం యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంలో క్రిస్టియన్లకు సముచిత స్థానం

## డిసెంబరు మాకు 'మిరాకిల్' నెల

### ఎల్‌బి స్టేడియం క్రిస్మస్ వేడుకల్లో సిఎం రేవంత్‌రెడ్డి



శనివారం ఎల్‌బిస్టేడియంలో జరిగిన క్రిస్మస్ వేడుకలో ప్రసంగిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి. కానుకలు అందచేస్తున్న సిఎం, హాజరైన ప్రజలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబరు21:** 'డిసెంబర్ నెల ఒక మిరాకిల్ మంత్.. ఏసు ప్రభువు జన్మించిన నెల.. సోనియా గాంధీ పుట్టిన నెల.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించిన నెల.. ఇది మాకు ఎంతో ముఖ్యమైన నెల' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.'ప్రపంచంలో అత్యధికంగా జరుపుకునే పండుగ క్రిస్మస్..నిన్ను నువ్వు ప్రేమించుకున్నట్లే.. పొరుగువారిని ప్రేమించాలని ఏసు ప్రభువు సందేశం అందించారు' అని చెప్పారు. శనివారం సాయంత్రం ఎల్‌బి స్టేడియంలో క్రిస్మస్ వేడుకల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. విద్య, వైద్యం విషయంలో ప్రభుత్వాలతో పోటీపడి క్రిస్టియన్స్ కూడా పేదలకు విద్య, వైద్య సేవలు అందించారని చెప్పారు. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వం కంటే ఎక్కువ నాణ్యమైన సేవలు అందించి సమాజ నిర్మాణంలో వారు భాగస్వామ్యం అవుతున్నందుకు అభినందనలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో క్రిస్టియన్ సోదరుల పాత్ర ఎంతో ఉందని తెలిపారు. సర్వమతాలకు రక్షణ ఉండాలనే ఆలోచన మా ప్రభుత్వానిది. ఎవరూ మరో మతానికి సంబంధించి వ్యతిరేకంగా మాట్లాడే చర్యలను ప్రభుత్వం సహించదని హెచ్చరించారు.ఎవరి విశ్వాసం వారు పాటించ వచ్చు, కానీ పరమత దూషణలు ప్రభుత్వం సహించదని స్పష్టం చేశారు.100శాతం తెలంగాణలో మీకు రక్షణ ఉంటుందని క్రిస్టియన్లకు భరోసా ఇచ్చారు.పేదలకు అందిస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం దళిత, గిరిజన క్రిస్టియన్ సోదరులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సంక్రాంతి తర్వాత ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు ప్రక్రియ మొదలవుతుందని,నిరుపేద దళితులు, దళిత క్రిస్టియన్స్‌కు లబ్దిచేకూరేలా ప్రభుత్వం ఆలోచ చేస్తోందన్నారు. ప్రభుత్వంలో మీకు సముచిత స్థానం కల్పిస్తాం.భవిష్యత్‌లో పార్టీలోనూ సముచిత స్థానం కల్పించాలని పీసీసీ అధ్యక్షుడికి విజ్ఞప్తి చేస్తున్నానని చెప్పారు.క్రియాశీలకంగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనే వారివివరాలు వారికి ఇస్తే సముచిత స్థానం కల్పిస్తారు. సంక్షేమ పథకాల్లో మీ కోటా, మీ వాటా మీకు అందించేలా ప్రభుత్వం కార్యాచరణ తీసుకుంటుందన్నారు. ఈ క్రిస్మస్ వేడుకలకు తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎంపీలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి శాంతికుమారి ఉన్నతాధికారులు తదితరులు హాజరయ్యారు.

## విధుల్లోకి తీసుకోవాలంటూ టవర్ ఎక్కిన మాజీ హోంగార్డ్

### 8 గంటల పాటు నిరసన, పోలీసుల జోక్యంతో కిందకు దిగిన వీరాంజనేయులు



**హైదరాబాద్(సైఫాబాద్), డిసెంబరు 21 ప్రభాతవార్త:** తమ జీవితాలు రోడ్డున పడ్డాయని, ఆదుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేస్తూ ఒక మాజీ హోంగార్డు ఎల్బీ స్టేడియంలోని ఫ్లడ్ లైట్స్ టవర్ శనివారం తెల్లవారు జామున ఎక్కి 8గంటల పాటు నిరసన వ్యక్తం చేశారు. ఎట్టకేలకు పోలీసుల జోక్యం, హామీతో ఆయన కిందికిదిగారు. పోలీసులు అతడిని భారీ క్రేన్ సహాయంతో కిందకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మాజీ హోంగార్డు వీరాంజనేయులు మాట్లాడుతూ గతంలో తాము ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హోంగార్డులుగా పదేళ్ల పాటు విధులు నిర్వహించామని, అయితే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నామని 250 మంది హోంగార్డులను నాటి ప్రభుత్వం విధుల నుంచి తొలగించిందని ఆవేదన వ్యక్తంచేశారు. కాగా తమ పార్టీ అధికారంలోకి రాగానే విధుల్లోకి తీసుకుంటామని, గతంలో రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిందని, ఇప్పటికైనా హోంగార్డులను విధుల్లోకి తీసుకుని ఆదుకోవాలని ఆయన సిఎంకు విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా సైఫాబాద్ పోలీసులు అతనికి న్యాయం జరిగేలా చూస్తామని చెప్పి అదుపులోకి తీసుకుని పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

## ఘోర రోడ్డు ప్రమాదం: ముగ్గురు మృతి

### దర్గా వద్దకు వెళ్లి తిరిగి దేవరకొండ పట్టణం వైపు వెళ్తుండగా ఘటన

### మృతులు ఒకే కుటుంబానికి చెందిన వారిగా గుర్తింపు

**దేవరకొండ, ప్రభాతవార్త, డిసెంబరు 21:** పట్టణంలోని కొండమల్లేపల్లి వెళ్లే జాతీయ రహదారిలోని దర్గా దగ్గర బైకును వెనుక నుండి డీసీఎం ఢీకొట్టడంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మండలంలోని తాటికోల్ గ్రామానికి చెందిన మహమ్మద్ హాజీ మియా(55),నజీనా(23), అబ్దుల్ ఖాదర్(18) దర్గాలో జరిగిన ఉర్సు ఉత్సవాలకు వెళ్లి శనివారం ఉదయం తిరిగి దేవరకొండ పట్టణ వైపు వెళ్లడానికి బైక్ పై కూర్చున్న సమయంలో దర్గా వద్ద ఉన్న విశ్రాంతి వద్ద కొండమల్లేపల్లి వైపు నుండి వస్తున్న డీసీఎం డ్రైవర్ అజాగ్రత్తతో అతివేగంగా వెనుక నుండి ఢీ కొట్టడంతో దీంతో కింద పడి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందారు. అక్కడ ఉన్నవారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో హుటాహుటిన అక్కడికి చేరుకొని డీసీఎం డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మృతులు ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ పట్టణంలో ఉన్న స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీఎమ్మెల్యే రామావత్ రవీంద్రకుమార్ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి మృతులకుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం మృతులకుటుంబాలకు రూ.20లక్షలఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు.

# ధ్యానంతోనే మనిషికి జ్ఞానం

## ప్రపంచ ధ్యాన దినోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**హైదరాబాద్ (గచ్చిబౌలి), డిసెంబరు 21 ప్రభాతవార్త:** గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో మొదటి ప్రపంచ ధ్యాన దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖ, శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలోని హార్ట్ ఫుల్ నెస్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సుధా దేవ్ వర్మ దంపతులు, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, శ్రీరామచంద్ర మిషన్ అధ్యక్షుడు కమలేష్ డి.పటేల్‌లు పాల్గొని జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమలేష్ డి.పటేల్ కార్యక్రమానికి హాజరైన వారితో ధ్యానం చేయించగా, గవర్నర్ దంపతులు పాల్గొన్నారు. అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ మొదటి ప్రపంచ ధ్యాన వేడుకలను తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించుకోవడం రాష్ట్ర ప్రజలందరికి గర్వకారణమన్నారు. ధ్యానం అనేది దైవత్వానికి, మానవత్వానికి మధ్య అద్భుతమైన వారధి అని అన్నారు.




శనివారం జరిగిన ధ్యానం కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు, మంత్రి జూపల్లి తదితరులు

ప్రపంచానికి ధ్యానంతో పాజిటివిటీ, ఆనందాన్ని అందజేస్తున్న కన్హా హార్ట్ ఫుల్ నెస్ సెంటర్ సేవలను అభినందించారు. ధ్యానంతో జ్ఞానవంతులు అవుతారని, ఆనందం పొందవచ్చునన్నారు. మన భారతీయ సమాజం ధ్యానంతో పరివర్తన చెందుతుందని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని అవకాశంగా తీసుకొని రాష్ట్ర ప్రజలందరూ ధ్యానం గురించి తెలుసుకోవాలన్నారు. కమలేష్ డి.పటేల్ మాట్లాడుతూ తన చిన్నతనంలో ధ్యానం చేయడం తెలిసేది కాదని, కానీ కాలక్రమంలో నిరంతర సాధనతో ధ్యానం నేర్చుకున్నానని అన్నారు.ప్రతిరోజు ధ్యానం చేయడం అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కేశవరావు, పీసీసీ చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, పర్యాటక శాఖ సంచాలకులు హనుమంతు కొండిబా, భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## రామాయణ భాగవతాలను అనువదించిన కువైట్ దేశీయులకు ప్రధాని అభినందనలు

**కువైట్‌సిటీ, డిసెంబరు 21:** భారత రామాయణ,మహాభారతాలను అరబిక్‌లోకి అనువదించినఅబ్దుల్లా అలహ బరూన్‌ను ప్రధానిమోడీ అభినందించారు. అంతేకాకుండా ఈ ఇతిహాసాలను అరబిక్ భాషలో ముద్రించిన అబ్దుల్ లతీఫ్ అల్ నెసెఫ్‌ను కూడా ప్రధాని ప్రత్యేకించి అభినందించారు. తనకు రామాయణ మహాభారతాలను అరబిక్‌లో అనువదించేందుకు రెండు సంవత్సరాల 8 నెలలు పట్టిందనిఅల్‌బరూన్‌అన్నారు. తాము ప్రచురించిన అరబిక్ రామాయణ మహాభారత పుస్తకాలనుప్రధానిమోడీ చూసి సంతోషించారని, రెండు పుస్తకాలపై ఆయన సంతకంచేసారని ప్రచురణకర్త అబ్దుల్ లతీఫ్ అల్‌నెసెఫ్ చెప్పారు. అల్‌బరూన్, అల్‌నెసెఫ్ ప్రపంచంలోని 30వరకూ గొప్ప కావ్యాలను అరబిక్‌లో ప్రచురించారు. కాగా రెండురోజుల పర్యటనకు కువైట్ వచ్చిన ప్రధాని 43 ఏళ్ల తర్వాత కువైట్‌లో పర్యటించిన తొలి ప్రధానిగా నిలిచారు. గతంలో కూడా మన్‌కీబాత్‌లో రామాయణ మహాభాగవతాలను అరబిక్‌లోకి అనువదించిన వీరిద్దరినీ ప్రస్తావించారు.

# రైల్లో బాలికల అక్రమ రవాణా?

**విశాఖపట్నం,డిసెంబరు 21 ప్రభాతవార్త:** విశాఖ రైల్వే స్టేషన్లో బాలికల అక్రమ తరలింపు కలకలం రేపింది. శనివారం రైల్వే స్టేషన్లో విధి నిర్వహణలో ఉన్న పోలీసులు వీరిని గుర్తించారు. విశాఖ రైల్వే స్టేషన్ మీదుగా గత కొద్ది నెలలుగా అనేకమంది బాలికలను ఇతర రాష్ట్రాలకు తరలించినట్లు పోలీసులు తెలుసుకున్నారు. తాజాగా 11 మంది బాలికలను తరలిస్తున్న రవికుమార్ బి.సాయి ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారితో ఉన్న బాలికలను కూడా విచారించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ వ్యవహారంపై పోలీస్ కమిషనర్ దృష్టి సాధించి నిజనిజాలను నిర్ధారించాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. దీంతో రంగంలో దిగిన పోలీసులు బాలికలు ఆధార్ కార్డులు మార్ఫింగ్ చేసి నకిలీ ఆధార్ కార్డులు సృష్టించి వారిని అక్రమ రవాణా చేస్తున్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. వీరంతా ఒడిస్సా రాష్ట్రంలో గల నవరంగపూర్‌కు చెందిన బాలికలుగా గుర్తించారు. ఒడిస్సా,ఛత్తీస్‌ఘడ్,జార్ఖండ్, నేపాల్‌లోని మారుమూల ప్రాంతాల నుంచి బాలికలును తరలిస్తున్నట్లు పోలీసులు భావిస్తున్నారు.

**హ్యూమన్ ట్రాఫిక్ కింగ్ కాదు.. తేల్చి చెప్పిన పోలీసులు:** బాలిక అక్రమ రవాణా అంటూ వస్తున్న వార్తల్లో ఎటువంటి నిజం లేదని పోలీసులు చెప్పారు. హ్యూమన్ ట్రాఫికింగ్ కాదని తిరువూరు గార్మెంట్ బట్టల షాపులో పని చేసేందుకు ఈ బాలికలను తీసుకు వెళ్తున్నట్లు తెలిపారు. బాలికలందరూ 18 ఏళ్లలోపు వయసుగల వారని వాళ్ల ఆధార్ కార్డు ట్యాంపరింగ్ చేశారని బాలిక తల్లిదండ్రులకు వారిని అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.

# వ్యక్తిత్వ హననం చేయొద్దు

>> శ్రీతేజ్ కుటుంబానికి క్షమాపణలు చెప్తున్నానని తెలిపారు. పోలీసుల అనుమతి ఉంటేనే తాను ఆరోజు థియేటర్‌కు వెళ్లానని..అక్కడ థియేటర్ ముందు రోడ్ షో చేయలేదన్నారు. థియేటర్‌లోకి వెళ్లిన తర్వాత తనతో ఎవరూ ఏమీ చెప్పలేదని, పోలీసులు వచ్చి జనం అధికంగా గుమికూడారని, వెళ్లమని చెప్తే వెళ్లిపోయానని తెలిపారు. తనపై చేసినవన్నీ తప్పుడు ఆరోపణలేనని స్పష్టం చేశారు.సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా మాట్లాడారు. అల్లు అర్జున్‌ను థియేటర్‌కు రావొద్దని పోలీసులు చెప్పినా వినకుండా వచ్చారని అన్నారు.బాధిత కుటుంబాన్ని కనీసం ఏ ఒక్క సినీ ప్రముఖుడూ పరామర్శించలేదని మండిపడ్డారు. సీఎం వ్యాఖ్యల నేపథ్యంలో అల్లు అర్జున్ శనివారం రాత్రి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. థియేటర్ తనకు గుడి లాంటిదని, అక్కడ ప్రమాదం జరగడం నిజంగా బాధగా ఉందని ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్ అన్నారు. పోలీసులు, అధికారులు అందరూ కష్టపడి పనిచేసినా, సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన దురదృష్టకరమని విచారం వ్యక్తంచేశారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు. తనపై చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవని తెలిపారు.

తన వ్యవహారశైలిపై వచ్చిన వార్తలను అల్లు అర్జున్ ఖండించారు. తన క్యారెక్టర్‌ను తక్కువ చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. మరుసటి రోజు విషయం తెలిసిన తర్వాత బన్నీ వాసుకు ఫోన్ చేసి, ఆస్పత్రికి వెళ్లమని చెప్పాను. నేను కూడా బయలుదేరదామని సిద్ధమయ్యా. కానీ, నాపై కేసు నమోదు చేశారని బన్నీ వాసు చెప్పాడు. నా లీగల్ టీమ్ కూడా వద్దని వారించింది. అందుకే నేను ఆస్పత్రికి వెళ్లలేదు అన్నారు. నేను ఆ కుటుంబాన్ని పట్టించుకోవడం లేదని అందరూ ఆరోపిస్తున్నారు. అంతేకాదు నా క్యారెక్టర్‌ను చాలా తక్కువ చేసి మాట్లాడుతున్నారు. ఇది మాత్రం మనసుకు తీసుకోలేకపోతున్నా. చాలా బాధగా ఉంది. మీరు థియేటర్‌కు వచ్చి ఎంజాయ్ చేయాలని నేను సినిమాలు చేస్తున్నా. ఈ ఘటన విషయంలో బాధిత కుటుంబాన్ని ఆదుకోవడానికి పెద్ద అమౌంట్ ఫిక్స్ చేయాలని అనుకున్నాం. అవసరమైతే బాలుడికి ఫిజియో థెరపీ చేయించాలనుకున్నాం. తెలుగువారు గర్వపడేలా సినిమా చేశానని అనుకుంటుంటే, మనల్ని మనం కిందకు లాక్కుంటున్నాం, "నేనెవరినీ నిందించడానికి ఈ ప్రెస్ మీట్ పెట్టలేదు. మా సినిమాకు ప్రభుత్వం అన్ని రకాలుగా సపోర్ట్ చేసింది. అందుకు ధన్యవాదాలు. కానీ, నాపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారు. నా వ్యక్తిత్వాన్ని హననం చేస్తున్నారు. 22 ఏళ్లుగా కష్టపడి సాధించిన నమ్మకం, గౌరవం ఒక రాత్రిలో పోగొట్టారు. అందుకు బాధగా ఉంది. నా వ్యక్తిత్వంపై చేసిన ఆరోపణలన్నీ 100 శాతం అబద్ధం. ప్రస్తుతం న్యాయపరమైన సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉండటంతో మీ ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోతున్నా. త్వరలోనే అన్నింటికీ సమాధానమిస్తా" అనిఅల్లు అర్జున్ అన్నారు.

**మూడు తరాలుగా మా కుటుంబం ఏంటో తెలుసు: అల్లు అరవింద్**

నటుడు అల్లు అర్జున్ తండ్రి అరవింద్ మాట్లాడుతూ.. "దయచేసి అర్థం చేసుకోండి. న్యాయపరమైన సమస్యలు ఎదురవుతాయనే ఉద్దేశంతోనే మీ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా. అల్లు అర్జున్ వెళ్లిపోయారు. తాను చేసిన పాన్ ఇండియా మూవీని థియేటర్లో చూసుకుందామనే వెళ్లాడు. థియేటర్ వద్ద జరిగిన ఘటన తర్వాత మా ఇంట్లో పార్కులో ఓ మూలన కూర్చొని అదే ఆలోచనలో ఉన్నాడు. పలువురు సక్సెస్ సెలబ్రేషన్స్ చేస్తామని చెబుతున్నా, ఎక్కడికీ వెళ్లడంలేదు. ఒక అభిమాని కుటుంబం ఇలా అయిపోయిందని బాధపడుతున్నాడు. 22 సంవత్సరాలు కష్టపడి ఈ పేరు సంపాదించు కున్నాడు. ఇదంతా ఒకరాత్రి, ఒక సినిమా, ఒక ప్రెస్‌మీట్‌లో రాలేదు. మూడు తరాలుగా మా కుటుంబం గురించి తెలుసు. ఎప్పుడైనా ఇలా వ్యవహరించామా? మీ కళ్ల నుంచి తప్పించుకుని ఇన్నేళ్లు ఉండగలమా?మాపై అసత్య ప్రచారాలు చేస్తుంటే, బాధగా ఉంది. అందుకే మీ ముందుకు వచ్చాం. ప్రజలు ఆదరిస్తే పైకి వచ్చిన కుటుంబం ఇది. ఆ అభిమానాన్ని ఇలాగే కొనసాగించాలని కోరుతున్నాం" అని అరవింద్ అన్నారు.

## దుప్పట్టా మెడకు చుట్టుకుని మహాకాళేశ్వర భోజనశాలలో మహిళ మృతి



**ఉజ్జయిన్(ఎంపి), డిసెంబరు 21:** రాష్ట్రంలోని ఉజ్జయిని మహాకాళేశ్వర్ దేవాలయంలో వంటశాలలో ఒక మహిళ ప్రమాదవశాత్తూ మృతిచెందింది. ఆమె ధరించిన దుప్పట్టా ఆలుగడ్డల పీలింగ్‌మెషిన్‌లో చిక్కుకుని ప్రమాదం జరిగింది. దేవాలయంలోని అన్నక్షేత్రం లో ఈప్రమాదం జరిగిందని సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ లక్ష్మీనారాయణ గార్గ్ మీడియాకు తెలిపారు. ప్రైవేటు సెక్యూరిటీ సర్వీస్ ఉద్యోగులు, ఇతర మహిళలు ప్రత్యక్ష సాక్షులు వివరాలు వెల్లడించారన్నారు. భోజనశాలలో రజినిఖత్రి అనే మహిళత పనిచేస్తోందని, ఆమె దుప్పట్టా ఆలుగడ్డల పీలింగ్‌మెషిన్‌లో చిక్కు కుందని, పైగా ఆ దుప్పట్టా ఆమె మెడకు బలంగా చుట్టుకోవడంతో ఆమెకు ఊపిరాడలేదని, వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించామని, అయితే వైద్యులు చనిపోయినట్లు ధృవీకరించారని ఎస్డీఎం తెలిపారు. ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టంకోసం పంపించామని, నివేదికవచ్చాక స్పష్టమైన వివరాలు వస్తాయన్నారు. ప్రభుత్వం ఆమె కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తుందన్నారు. మహాకాళేశ్వర్ దేవాలయానికి 500 మీటర్ల దూరంలోనే అన్నక్షేత్ర ఉంది. భక్తులకు నిత్యం అన్నదానం ఈ క్షేత్రంలో జరుగుతుంది.

## మూడేళ్లలో 1445 చదరపు కిలోమీటర్లు పెరిగిన అడవులు



**న్యూఢిల్లీ,డిసెంబరు 21:** దేశంలో అటవీ విస్తీర్ణం గడచినమూడేళ్లలో 1445 చదరపు కిలోఏమీటర్లు పెరిగినట్లు ఒకసర్వేనివేదిక వివరించింది. మొత్తం దేశంలో హరిత వనాలప్రాంతం 25.17శాతానికిచేరిందని ప్రభుత్వ గణాంకాలు చెపుతున్నాయి. భారత ప్రభుత్వ అటవీ నివేదికను శనివారం విడుదల చేసారు. కార్బన్ వ్యర్థాలను 2.29 బిలియన్ టన్నులు వరకూ తగ్గించగలిగినట్లు ఐఎస్‌ఎఫ్‌ఆర్ నివేదికలో తెలిపారు. అదనంగా మరో మూడు బిలియన్ల టన్నుల కార్బన్‌ను 2030నాటికితగ్గించేందుకు ప్లాన్‌చేసినట్లు ఆ రిపోర్టులో వెల్లడించారు. 2021లో 7,13,789 చదరపు కిలోమీటర్లు ఉన్నఅటవీ విస్తీర్ణం 2023లో 7,15,343 చదరపు కిలోమీటర్లు పెరిగిందని నివేదికలో తెలిపారు.చెట్లవిస్తీర్ణం 1289కిలోమీటర్లమేర పెరిగినట్లునివేదికలో తెలిపారు.



## ఫడ్నవిస్ వద్దనే హోం, షిండేకు పట్టణాభివృద్ధి గృహనిర్మాణం

**ముంబయి, డిసెంబరు 21:** మహారాష్ట్ర కేబినెట్‌ప్రమాణ స్వీకారంచేసిన తర్వాత రెండువారాలకు మంత్రులకుశాఖలను కేటాయించారు. ముందునుంచి తనకు హోంశాఖ కావాలని పట్టుబడుతున్న షిండేకు మళ్లీ రాజీపడాల్సి వచ్చింది. డిప్యూటి సిఎం ఏక్‌నాథ్‌షిండేకు పట్టణాభివృద్ధి, గృహనిర్మాణం, ప్రజాపనులశాఖలను కేటాయించారు. హోంశాఖను మాత్రంముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తనవద్దనే ఉంచుకున్నారు ఇక రెండో డిప్యూటి సిఎం అజిత్‌పవార్‌కు కీలకమైన ఆర్థికశాఖను కట్టబెట్టారు.

## 25న వాజ్‌పేయి శత జయంతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబరు21:** భారతరత్న అటల్ బిహారీవాజ్‌పేయ్ శత జయంతిని ఈనెల 25వ తేదీన బిజెపి నిర్వహించనుంది. కాగా, దీనికి సంబంధించిన నిర్వహణపై బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శనివారం కేంద్ర మంత్రి,పార్టీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అధ్యక్షతన వివిధ మోర్చాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు.కాగా, ఈనెల 25న శత జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా బ్లడ్ డొనేషన్ క్యాంపులు, స్వచ్ఛ భారత్, జిల్లా కేంద్రాలలో సమావేశాలు,మండలాల్లో ర్యాలీలు,బూత్ లెవల్లో శ్రద్ధాంజలి ఘటించాలని నిర్ణయం తీసుకున్నారు. కాగా, ఈ జయంతిని ఏడాది పాటు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.

# అధిక వడ్డీలకు అప్పులా?

**2శాతానికి దొరుకుతుంటే, కెసిఆర్ ప్రభుత్వం 11.5శాతం వడ్డీకి తెచ్చింది**

**దొంగ పాసు పుస్తకాలతో వేల కోట్లు కొల్లగొట్టారు: సిఎం రేవంత్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబరు21:** గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రైతు భరోసా విధివిధానాలపై శనివారం అసెంబ్లీలో జరిగిన స్వల్పకాలిక చర్చలో రేవంత్ మాట్లాడారు. ప్రపంచ బ్యాంకు 2 శాతం వడ్డీకి అప్పులు ఇస్తున్నా, 11.5 శాతం వడ్డీకి అప్పులు తెచ్చారని ధ్వజమెత్తారు. ఇలాంటి వారిని వేరే దేశంలోనైతే ఉరి తీసేవారని సీఎం రేవంత్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.7 డిసెంబరు 2023 నాటి ప్రభుత్వాన్ని వారు మాకు అప్పగించారు. అప్పుడు అప్పు కాంట్రాక్టర్లలకు చెల్లించాల్సిన బిల్లులు కావచ్చు, కార్పొరేషన్ల పేరు మీద తీసుకున్న లోన్లు కావచ్చు, ఎఫ్‌ఆర్ బీఎం పరిధిలో తెచ్చిన అప్పులు కావచ్చు ఇవి అన్నీ లెక్కకడితే రూ.7లక్షల 11వేల911 కోట్లు. అదే మేము చేసిన అప్పు(హరీశ్‌రావు చెబుతున్నట్లు) రూ.1లక్ష 27 వేల కోట్లు. ఈ రెండింటిని కూడితే రూ.8.39 లక్షల కోట్లు అవుతుంది. కానీ ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం అప్పు రూ.7,22,788 కోట్లు. మేము నిజంగా అప్పు చేస్తే అది రూ.8లక్షల38వేల911 కోట్ల పైచిలుకు ఉండాలి' అని చెప్పారు. ఆనాడు మేం ప్రభుత్వాన్ని వారికి అప్పజెప్పేటప్పుడు అప్పులు కట్టడానికి సంవత్సరానికి రూ.6,500 కోట్లు ఉండగా, పదేండ్లలో వారు చేసిన అప్పుల కారణంగా మాకు ప్రతి నెల అప్పులు తీర్చేందుకు రూ.6,500 కోట్లు కిస్తీ చెల్లించే పరిస్థితి ఏర్పడిందన్నారు. వారు చేసిన అప్పులు కట్టడానికి మళ్లీ అప్పులు చేయాల్సి వచ్చింది.

ఈ అప్పుల వల్ల విద్యార్థులకు సరైన సమయానికి ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇవ్వలేకపోతున్నాము. తులం బంగారాన్ని ఇవ్వలేకపోతు న్నాము. వారు చేసిన అప్పుల వల్ల ఇవన్నీ చేయలేకపోతున్నామని రేవంత్ పేర్కొన్నారు. రైతు బంధు పేరున గత ప్రభుత్వం దొంగ పాసు పుస్తకాలు తయారు చేసి వేల కోట్లు కొల్లగొట్టారని దుయ్యబట్టారు. రైతు భరోసాపై చర్చలో భాగంగా రైతుబంధులో అవకతవకలు జరిగాయని సిఎం తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లలో రూ.72,817 కోట్లు రైతుబంధు రూపంలో ఖర్చు చేయగా, అందులో దాదాపు రూ.22వేల600 కోట్లు అనర్హులకు ఆయాచిత లబ్ది చేకూర్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 5వ తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణలోని గిరిజన, బీసీ, సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఐదో తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే తెలంగాణ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ నోటిఫికేషన్‌ను గురుకుల విద్యాలయాల సంస్థ విడుదల చేసింది.ఈ పరీక్షకు సంబంధించి అప్లికేషన్ ప్రక్రియ ఈ నెల 21న ప్రారంభమైంది. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు అధికారిక వెబ్సైట్ ద్వారా ఫిబ్రవరి 01,2025 వరకు ఆన్‌లైన్ విధానంలో ధరఖాస్తు చేసుకోవచ్చు.

## సింగరేణికి ఎనర్షియా అవార్డు ప్రదానం: సిఎండి బలరామ్

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థకు జాతీయస్థాయిలో అత్యుత్తమ పర్యావరణహిత మైనింగ్, సోలార్ ఉత్పాదక సంస్థగా ప్రతిష్టాత్మక ఎనర్షియా అవార్డు లభించింది. అవార్డును కేంద్ర ఎలక్ట్రిసిటీ అథారిటీ ఛైర్మన్ శ్రీ ఘన్ శ్యామ్ ప్రసాద్ నుండి సింగరేణి సంస్థ సీఎండీ తరఫున డైరెక్టర్ ఇ అండ్ఎం. డి.సత్యనారాయణ రావు, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్ డి.ఎం సుభాని స్వీకరించారు.

## ఎస్‌బిఐ ఎగుమతిదారుల సమావేశం

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ఎస్‌బిఐ కమర్షియల్ క్లయింట్స్ గ్రూప్‌తో కలిసి ఎగుమతిదారుల సమావేశాన్ని నిర్వహించింది. హైదరాబాద్ శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ (రిటైల్) శ్రీ సురేందర్ రాణా మాట్లాడుతూ మన వృద్ధికి ఎగుమతుల ప్రాముఖ్యతపై ఆయన నొక్కి చెప్పారు ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా ఆర్థిక వ్యవస్థకు తెలంగాణ రాష్ట్రం యొక్క సహకారం అవసరమన్నారు.

# అసెంబ్లీలో మాటల యుద్ధం

### వంద శాతం రుణమాఫీ జరిగినట్టు నిరూపిస్తే.. రాజకీయ సన్యాసం : కెటిఆర్ భీష్మప్రతిజ్ఞ

**24 గంటల కరెంట్ ఇస్తున్నట్లు చూపెడితే.. బీఆర్ఎస్ శాసనసభాపక్షం మొత్తం రాజీనామా చేస్తాం**

**హైదరాబాద్, డిసెంబరు21,ప్రభాతవార్త:** శాసనసభలో రైతుభరోసాపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే కేటీఆర్ మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. 24 గంటల విద్యుత్‌పై ఇద్దరి మధ్య తీవ్ర చర్చ జరిగింది.కరెంటుతోనే ఆగకపోగా మిషన్‌భగీరథ నీళ్లవైపు, ఋణమాఫీపైపు వాదులట జరగడంతో అందులో ఎమ్మెల్యే హరీష్‌రావు, మంత్రులుసీతక్క, జూపల్లికృష్ణారావులు వాగ్వాదంలో గొంతుకలిపి రచ్చ చేశారు. వరివేస్తే ఉరి అంటూ రైతులకు బేడిలు వేసినప్రభుత్వం గతప్ర భుత్వమని సీతక్క విమర్శించారు. సభ వాయిదా వేసి అందరం నల్గొండ పోదాం అంటూ కెటిఆర్, కోమటిరెడ్డిలు సవాళ్ళు చేసుకొన్నారు.వందశాతం రుణమాఫీ జరుగుతే తాను రాజకీయ సన్యాసం తీసుకొంటానని కెటిఆర్ భీష్మ ప్రతిజ్ఞ చేస్తే,దానికి ప్రతిగా నల్లగొండకు బిఆర్ఎస్ హయాంలో ఒక్క ఎకరాకు కొత్తగా సాగునీరు ఇస్తే నేనూ శాసనసభకు రాజీనామా చేస్తా అని కోమటిరెడ్డి సై అంటూ సమరోత్సాహం నింపారు.ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పేటెంట్ బిఆర్ఎస్ పాలనలో నీళ్ళువిద్యుత్ ఏమీ ఇవ్వలేదు.వాళ్ళపాలనలో కూలిపోయే ప్రాజెక్టులు కట్టారని ఆరోపించారు. మిషన్‌భగీరథ లో రూ.50వేల కోట్లు తిన్నారని ఆయన ఆరోపించారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు మంత్రి ఆరోపణలు ఖండించారు. మిషన్ భగీరథలో ఖర్చుపెట్టిందే 28వేల కోట్లు అయితే 50వేల కోట్లుతిన్నారని ఎలా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతారని ఆయన అన్నారు. నల్లగొండకు రెండులక్షల ఎకరాలకు నీళ్ళు అందించామని, మూడు మెడికల్ కళాశాలు,యాదాద్రి పవర్‌ప్లాంట్‌లు ఏర్పాటుచేశామని హరీష్‌రావు తెలి పారు. కరెంటు విషయంలో కెటిఆర్ ప్రతిఘటిస్తూ 24గంటల కరెంట్‌ఇస్తున్నట్లు చూపెడితే బీఆర్ఎస్ శాసనసభాపక్షం మొత్తం రాజీనామా చేస్తామని మంత్రి కోమటిరెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.




జీహెచ్ఎంసీ అధికారులు సీజ్ చేసిన అక్రమ నిర్మాణాలు

## మరో 10 అక్రమ నిర్మాణాలు సీజ్

### సర్వే ఆధారంగా చర్యలు చేపడుతున్న అధికారులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), డిసెంబరు 21 ప్రభాతవార్త:** శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని గచ్చిబౌలి సిద్ధిఖ్‌నగర్‌లో జీహెచ్ఎంసీ అధికారులు మరో 10 అక్రమ నిర్మాణాలను సీజ్ చేశారు. ఈనెల 12వ తేదీన ఇదే బస్తీలో 6 భవనాలను శేరిలింగంపల్లి సర్కిల్ జీహెచ్ఎంసీ అధికారులు సీజ్ చేయగా, తాజాగా మరో 10 నిర్మాణాలను సీజ్ చేశారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టిన అక్రమ నిర్మాణాలను సీజ్ చేసిన అధికారులు, సదరు భవనాల ముందు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు సిద్ధిఖ్‌నగర్ బస్తీలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాల మీద జీహెచ్ఎంసీ అధికారులు సర్వే నిర్వహించారు.

## 27 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్

### షెడ్యూల్ ప్రకటించిన టిజిపిఎస్‌సి

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ఇంజనీరింగ్ శాఖల్లోని ఏఈ, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, టెక్నికల్ ఆఫీసర్ అండ్ జూనియర్ టెక్నికల్ ఆఫీసర్స్‌కి సంబంధించి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ఈ నెల 27 నుంచి నిర్వహించనున్నారు. ఈ నెల 27 నుంచి 31 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది.

# టెస్టు మ్యాచ్‌ల్లో థ్రిల్లింగ్ మూమెంట్లు

## 100 కంటే తక్కువ స్కోరుకే టీమ్స్ పాట్లు



**న్యూఢిల్లీ:** దాదాపు 150 సంవత్సరాల సుదీర్ఘ టెస్ట్ క్రికెట్‌చరిత్రలో అద్భుతమైన పోరాటాలు ఉన్నాయి. ముఖ్యంగా నాలుగో ఇన్నింగ్స్‌లో టీమ్‌లు అతి తక్కువ స్కోర్‌ని కాపాడుకున్న థ్రిల్లింగ్ మూమెంట్స్ చాలానే ఉన్నాయి. ఇప్పటి వరకు టెస్ట్ క్రికెట్‌లో 150 కంటే తక్కువ స్కోర్‌ని అయా టీమ్‌లు 19 సార్లు కాపాడుకున్నాయి. వీటిలో కేవలం రెండు సార్లు మాత్రమే ఒక జట్టు 100 కంటే తక్కువ లక్ష్యాన్ని కాపాడుకుంది. ఈ రెండు అరుదైనరికార్డులు 118 సంవత్సరాల నుంచి చెక్కు చెదరకుండా ఉన్నాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య 1882లో ఓవల్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్ క్రికెట్ చరిత్రలో చాలా పాపులర్. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 63 పరుగులకే కుప్పకూలింది. ఇంగ్లాండ్ బౌలర్ ఫ్రెడరిక్ స్పోఫోర్త్ ఏడు వికెట్లతో చెలరేగారు. తర్వాత ఇంగ్లాండ్ 101 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా కేవలం 122 పరుగులకే ఆలౌట్ అయింది. ఇంగ్లాండ్‌కు ఇంగ్లాండ్ 512తో శుభారంభం చేసినా, ఆసీస్ బౌలర్ స్పోఫోర్త్ మరో మ్యాజిక్ స్పెల్ అందించాడు. ఏడు వికెట్లు తీసి ఇంగ్లాండ్‌ను 77 పరుగులకు ఆలౌట్ చేయడంతో ఆస్ట్రేలియా ఏడు పరుగుల తేడాతో గెలిచింది. టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యంత స్వల్ప లక్ష్యం కాపాడుకున్న జట్టుగా ఆసీస్ రికార్డు సృష్టించింది.

ఇక జింబాబ్వేతో 2000లో స్పెయిన్‌లో జరిగిన సిరీస్ మొదటిటెస్ట్‌లో వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 187, రెండో ఇన్నింగ్స్‌లో 147 పరుగులు చేసింది. జింబాబ్వేకు విండీస్ 99 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. దీంతో హ్యాపీగా విండీస్ ఆశలు వదులుకుంది. అయితే 4వ ఇన్నింగ్స్‌లో జింబాబ్వే బ్యాటింగ్ ఆర్డర్ కుప్పకూలింది. గ్రాంట్ ఫ్లవర్ 26 పరుగులు తప్ప, ఎవరూ రెండంకెల స్కోర్‌ను చేరుకోకపోవడంతో 63 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో వెస్టిండీస్ 35 పరుగుల తేడాతో గెలిచింది. ముంబయి వేదికగా 2004లో ఆసీస్‌తో జరిగిన టెస్టులో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 104 పరుగులకే ఆలౌటైంది. ఆస్ట్రేలియా 99 పరుగుల ఆధిక్యం సాధించింది. భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 205 పరుగులకే ఆలౌటైంది. ఆసీస్ ముందు 107 పరుగుల స్వల్పలక్ష్యం ఉంది. కానీ భారత స్పిన్నర్లు ఆసీస్‌ని ముప్పతిప్పలు పెట్టారు. ఆస్ట్రేలియాను 93 పరుగులకే ఆలౌట్ చేశారు. ఫలితంగా భారత్ 13 పరుగుల తేడాతో విజయం అందుకుంది. కాగా 1887 సిడ్నీలో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 45 పరుగులకే ఆలౌటైంది. ఆస్ట్రేలియా 119పరుగులు చేయ గలిగింది. కీలకమైన 74పరుగులఆధిక్యాన్ని పొందింది. అయితే ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 184 పరుగులచేసి, ఆస్ట్రేలియాకు 111 లక్ష్యాన్ని నిర్దేశించింది. ఆస్ట్రేలియా ఓదశలో 584తో లక్ష్యాన్ని అందుకునేలా కనిపించింది. ఇంగ్లాండ్ బౌలర్ బిల్లీ బర్న్స్ అసాధారణమైన బౌలింగ్‌తో ఆరు వికెట్లు పడగొట్టి, ఆస్ట్రేలియాను 97 పరుగులకే ఆలౌట్ చేశాడు. దీంతో ఇంగ్లాండ్ 13 పరుగుల తేడాతో విజయం సాధించింది. 1896లో ఆస్ట్రేలియా మ్యాచ్‌లో ఇంగ్లాండ్ తొలిఇన్నింగ్స్‌లో 26 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని పొందింది. రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 84 పరుగులకే ఆలౌటైంది. మొత్తానికి 4ఇన్నింగ్స్‌లో ఆసీస్‌ముందు 111 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. అయితే ఆస్ట్రేలియా అనూహ్యంగా 44 పరుగులకే కుప్పకూలింది. ఇది టెస్ట్ క్రికెట్‌లో వారి మూడో అత్యల్ప స్కోర్. ఫలితంగా ఇంగ్లాండ్ 66 పరుగులతో అద్భుత విజయాన్ని అందుకుంది.




## జాతీయ ఆర్చరీలో..
# స్వర్ణాలతో మెరిసిన ధీరజ్, దీపిక

**న్యూఢిల్లీ:** ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో ధీరజ్, దీపికాకు స్వర్ణ పతకాలు దక్కాయి. ఆంధ్రప్రదేశ్ ఆర్చర్ బొమ్మదేవర ధీరజ్ జాతీయ సీనియర్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచాడు. పారిస్ ఒలింపిక్స్‌లో మెరుగైన ప్రదర్శన కనబర్చినా పతకం సాధించలేకపోయిన ఈ ఆంధ్ర ఆర్చర్ జాతీయ టోర్నీలో పెద్దగా పోటీ ఎదుర్కోకుండానే స్వర్ణం గెలుచుకున్నాడు. జంషెడ్‌పూర్‌లో జరిగిన రికర్వ్ సింగిల్స్ ఫైనల్లో ధీరజ్ 6-2తో హరియాణాకు చెందిన దివ్యాన్స్‌చౌదరిపై విజయంసాధించాడు. తొలి రెండుసెట్‌లలో వెనుకబడిన ధీరజ్ ఆతర్వాత పుంజుకుని అదరగొట్టాడు. ఉత్తరాఖండ్‌కు చెందిన అతుల్ వర్మ కాంస్యం గెలుచుకున్నాడు. ఇక మహిళల విభాగంలో నాలుగుసార్లు ఒలింపియన్ దీపికా కుమారి ఛాంపియన్‌గా నిలిచింది. పారిస్ ఒలింపిక్స్‌లో తన సహచర ఆర్చర్ అకింత భకత్‌పై విజయంతో దీపికా కుమారి పసిడి పతకం కైవసంచేసుకుంది. ఫైనల్లో దీపిక 6-2తో అంకితపైగెలిచింది. సిమ్రన్‌జీత్ కౌర్‌కు కాంస్యం దక్కింది. మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లోనూ దీపిక స్వర్ణం గెలిచింది. ఫైనల్లో పీఎస్పీబీ 6-2తో పంజాబ్ టీమ్‌పై విజయం సాధించింది.

## ఇండియన్ సూపర్ లీగ్‌లో.. గోవా
# హ్యాట్రిక్ విజయం
## 2-1తో మోహన్ బగాన్ ఓటమి



**న్యూఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)-2024లో గోవా జట్టు హ్యాట్రిక్ విజయం నమోదు చేసుకుంది. పనాజీలో జరిగిన పోరులో గోవా ఫుట్ బాల్ క్లబ్ 2-1 గోల్స్ తేడాతో మోహన్ బగాన్‌పై గెలుపొందింది. గోవాజట్టు తరఫున బ్రిసన్ ఫెర్నాండెజ్ (12వ నిముషం, 68వ నిమిషాల్లో) డబుల్ గోల్స్‌తో విజృంభించగా, మోహన్ బగాన్ జట్టు తరఫున దిమిత్రి పెట్రాటస్ (55వ నిమిషంలో) ఏకైక గోల్ చేశాడు. మ్యాచ్ ఆరంభం నుండి ఇరు జట్లు హోరాహోరీగా తలపడగా, మోహన్ బగాన్ జట్టు 59 శాతం బంతిని తమఆధీనంలో పెట్టుకుని మూడుసార్లు ప్రత్యర్థి గోల్ పోస్ట్‌పై దాడి చేసి ఒక గోల్ నమోదు చేసింది. అదేసమయంలో 5 సార్లు ప్రత్యర్థి గోల్ పోస్ట్‌పై దాడి చేసిన గోవా జట్టు అందులో రెండుసార్లు సఫలమైంది. లీగ్‌లో ఇప్పటి వరకు 12మ్యాచ్‌లు ఆడిన గోవాజట్టు 6విజయాలు, 2 పరాజయాలు, 4 డ్రాలతో 22 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో మూడో స్థానంలో నిలిచింది. మోహన్ బగాన్ జట్టు 12 మ్యాచ్‌ల్లో 8 విజయాలు, 2 పరాజయాలు, 2 డ్రాలతో 26 పాయింట్లు సాధించి టేబుల్ టాపర్‌గా కొనసాగుతోంది.



## ఆసియా ఛాంపియన్‌షిప్‌లో..
# జ్యోస్నకు స్వర్ణం

**న్యూఢిల్లీ:** భారత్ యువ వెయిట్ లిఫ్టర్ జ్యోస్న సబర్ ఆసియా యూత్ ఛాంపియన్‌షిప్‌లో పసిడి పతకంతో మెరిసింది. ఖతర్ వేదికగా ప్రారంభమైన ఈ ఛాంపియన్‌షిప్‌లో జ్యోష్న 40 కేజీల విభాగంలో రికార్డు బరువు ఎత్తి స్వర్ణ పతకం కైవసం చేసుకుంది. జ్యోష్న 135 కేజీలు ఎత్తి రికార్డు బద్దలు కొట్టడంతో పాటు, వరల్డ్ రికార్డుకు ఒక కేజీ దూరంలో నిలిచింది. స్నాచ్‌లో 60 కేజీలు ఎత్తిన జ్యోష్న, క్లీన్ అండ్ జెర్క్‌లో 75 కిలోలు ఎత్తింది. 45 కేజీల విభాగంలో పాయల్ 155 కేజీల (70 స్నాచ్+85 క్లీన్ అండ్ జెర్క్) బరువెత్తి కాంస్య పతకం కైవసం చేసుకుంది. ఇక బాలుర 49 కేజీల విభాగంలో బాబులాల్ 197 కేజీల (88 స్నాచ్+109 క్లీన్ అండ్ జెర్క్) బరువెత్తి కాంస్యం గెలుచుకున్నాడు.

# ప్రొకబడ్డీలో తెలుగు టైటాన్స్ 12వ విజయం
## పూణెరి పల్టన్‌పై 48-36తో విక్టరీ



**న్యూఢిల్లీ:** ప్రొకబడ్డీ లీగ్ (పికెఎల్-11)-2024లో తెలుగు టైటాన్స్ 12వ విజయాన్ని సాధించింది. పూణేలో జరిగిన పోరులో టైటాన్స్ 48-36తో పుణెరి పల్టన్‌పై విజయం సాధించింది. తెలుగు టైటాన్స్ జట్టును కెప్టెన్, రెయిడర్ పవన్ సెహ్రావత్ ముందుండి నడిపించాడు. 16 సార్లు రెయిడింగ్‌కు వెళ్లిన కెప్టెన్ 11 సార్లు విజయవంతంగా పాయింట్లు తెచ్చాడు. 4 బోనస్ పాయింట్లు కలుపుకొని మొత్తం 15 పాయింట్లు సాధించాడు. డిఫెండర్లలో అంకింత్ 6 పాయింట్లు, అజిత్ పవార్ 3 పాయింటులతో రాణించారు. పుణెరి జట్టులో రెయిడర్ అజిత్ 10 పాయింట్లతో అదరగొట్టాడు.

సబ్‌స్టిట్యూగా ఆలస్యంగా మైదానంలోకి దిగిన అజిత్ 133 సార్లు కూతకెళ్లి 10 పాయింట్లు చేశాడు. మిగిలిన సహచరుల్లో రెయిడర్ అర్యవర్ధన్ నవలె 8 పాయింట్లు, డిఫెండర్లు అమన్ 5 పాయింట్లు, దాదాజో పూజారి 3 పాయింట్లతో రాణించారు. అంతకుముందు జరిగిన తొలి మ్యాచ్‌లో జైపూర్ పింక్పాంథర్స్ 31-28తో బెంగాల్ వారియర్స్‌పై గెలుపొందడంతో ప్లే ఆఫ్స్‌కు ఐదో జట్టుగా అర్హత సాధించింది. జైపూర్ జట్టులో కెప్టెన్, రెయిడర్లు అర్జున్ దేశ్వాల్ (9), అభిజిత్ మాలిక్ (7) నిలకడగా స్కోరుచేశారు. మిగతావారిలో డిఫెండర్లు రెజా మీర్‌టఘేరి(5), అంకుశ్ రాఠి(3) మెరుగ్గా ఆడారు. బెంగాల్ వారియర్స్ తరఫున రెయిడర్లు ప్రణప్రయ్ (8), అర్జున్ రాఠి (7) ఆకట్టుకున్నారు. డిఫెండర్లలో వైభవ్ గార్జే 4 పాయింట్లు చేశాడు.

# బీమాపై జిఎస్‌టి రద్దు వాయిదా

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీలపై జీఎస్టీ (జిఎస్‌టి) తొలగింపు సహా పలు అంశాల్లో ఎజెండాగా జీఎస్టీ కౌన్సిల్ సమావేశం (జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం) శనివారం. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 55వ సమావేశానికి రాజస్థాన్‌లోని జైసల్మేర్ వేదికైంది.

పలు వస్తువులపై రేట్ల హేతుబద్ధీకరణ, శ్లాబుల మార్పు వంటి అంశాలు ఇందులో చర్చకు రానున్నాయి. అయితే, జీవిత బీమా, ఆరోగ్య బీమాపై జీఎస్టీ తొలగింపు మండలి మరోసారి వాయిదావేసింది. మరింత పరిశీలన అవసరం అని మండలి అభిప్రాయపడినట్లు తెలిసింది. ఆరోగ్య బీమా, టర్మ్ జీవిత బీమా పాలసీలపై జీఎస్టీని మినహాయించాలని పాలసీ దారులు ఎప్పటి నుంచో కోరుతున్నారు. పరిశీలించిన మంత్రుల బృందం(జీఓఎం) నవంబర్‌లో సమావేశమై చర్చించింది. జీఎస్టీ తొలగించేందుకు నిర్ణయించింది. టర్మ్ పాలసీలు సహా పెద్దలు తీసుకున్న ఆరోగ్య బీమా పాలసీలపై జీఎస్టీ రద్దు మంత్రుల బృందం సుముఖత వ్యక్తం చేసింది. సాధారణ వ్యక్తులు తీసుకునే రూ.5 లక్షలలోపు ఆరోగ్య బీమా పాలసీలపైనా జీఎస్టీని మినహాయించాలని, రూ.5 లక్షలు దాటిన ఆరోగ్య బీమా పాలసీలకు ప్రస్తుత 18 శాతం జీఎస్టీని



కొనసాగించాలని నిర్ణయించింది. ఈ వెంటనే వాయిదా వేసింది. దీంతో సామాన్యులకు మరోసారి నిరాశేఎదురైంది. ఇతర విషయాల చర్చ జరుగుతోంది. స్విగ్గీ, జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లపై విధిస్తున్న 18 శాతం జీఎస్టీ (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో కూడిన)ని 5 శాతం (ఐటీసీ లేకుండా) తగ్గించేందుకు ఫిట్‌మెంట్ కమిటీ ప్రతిపాదించింది. ఈ అంశం సమావేశంలో చర్చకురానుంది. పాత విద్యుత్ వాహనాలతో పాటు చిన్న పెట్రోల్/డీజిల్‌కార్లపై ప్రస్తుతం 12శాతం జీఎస్టీని 18% పెంచాలన్న ప్రతిపాదనపైనా ఈ భేటీలో చర్చ జరగనుంది. ప్రస్తుతం పెద్ద కార్లకు 18 శాతం జీఎస్టీ వర్తిస్తోంది. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్)ను జీఎస్టీ పరిధిలోకి తెచ్చే అంశంపైనా చర్చించనున్నారు. స్థిరాస్తి జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణకు సంబంధించి ఏర్పాటైన మంత్రుల బృందం 148వస్తువుల రేట్లను హేతుబద్ధీకరించాలని ప్రతిపాదించింది. అందులో సిగరెట్లు, శీతలపానీయాలు, పొగాకు ఉత్పత్తులు ఉన్నాయి. ప్రస్తుతం వీటి పై ఉన్న 28 శాతం జీఎస్టీని5% చేర్చాలన్న కీలక ప్రతిపాదనపై కౌన్సిల్‌లో చర్చించనున్నారు. ప్రస్తుతం జీఎస్టీలో 5,12,18, 28 పన్ను శ్లాబులున్నాయి.

# రియాల్టీలో ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు

**ముంబై, డిసెంబరు 21:** దేశీయ రియాల్టీ రంగంలో ప్రైవేట్ ఈక్విటీ(పిఇ) పెట్టుబడులు భారీగా పెరిగాయి. ప్రస్తుత కేలండర్ ఇయర్‌లో ఇప్పటి వరకూ 4.15 బిలియన్ డాలర్లు లభించాయి. ఒక నివేదిక ప్రకారం వార్షికంగా ఇవి 32శాతం అధికం. పెట్టుబడుల్లో అత్యధికంగా హౌసింగ్ విభాగానికి ప్రవహించినట్లు తెలియచేసింది. 2024 ఇండియాలో పిఇ పెట్టుబడుల ట్రెండ్‌పేరుతో నివేదికను విడుదల రియాల్టీ రంగ మొత్తం పిఇ పెట్టుబడుల్లో వేర్‌హౌసింగ్ 45శాతం వాటాతో అగ్రస్థానంలో నిలవగా, రెసిడెన్షియల్ విభాగం 28శాతం వాటాను ఆక్రమించింది. కార్యాలయ విభాగం 26శాతం పెట్టుబడులను ఆకట్టుకుంది. అయితే గతేడాదితో పోలిస్తే రెసిడెన్షియల్ విభాగం రెట్టింపునకుపైగా వృద్ధితో 117.7 కోట్ల డాలర్లు అందుకుంది. గృహ కొనుగోళ్లలో వినియోగదారుల నుంచి పెరుగుతున్న డిమాండ్ ప్రభావం చూపుతోంది. కాగా వేర్‌హౌసింగ్‌కు 187.7 కోట్ల డాలర్లు అందితే, ఆఫీస్ ప్రాపర్టీలకు 109.8 కోట్ల డాలర్లు లభించాయి. ప్రధానంగా భారత్‌లో గత దశాబ్ద కాలం నుంచి



పెట్టుబడులు పుంజుకుంటున్నట్లు కూడా ఆ నివేదిక వెల్లడించింది. ఇ-కామర్స్, థర్డ్‌పార్టీ, లాజిస్టిక్స్ ఊపందుకున్న నేపథ్యంలో వేర్ హౌసింగ్‌కు భారీ డిమాండ్ నెలకొన్నట్లు వివరించింది. వెరసి వేర్ హౌసింగ్ విభాగం అత్యధిక పెట్టుబడులకు నెలవుగా మారినట్లు తెలియ చేశారు. ఈబాటలో గృహ రంగం కూడా ప్రస్తావించదగ్గ స్థాయిలో పెట్టుబడులను ఆకట్టుకుంటున్నట్లు పేర్కొన్నారు. పిఇ పెట్టుబడుల్లో కార్యాలయ విభాగం కొంతమేర నీరసించినప్పటికీ, ఉద్యోగులు తిరిగి వర్క్‌ప్లేస్‌లకు రావడం, ఆఫీసులుపెరగడం, అద్దెలుబలపడడంవంటి అంశాలు అండగా నిలుస్తున్నట్లు వివరించింది. ఈ వివరాల ప్రకారం 2024లో ఇప్పటి వరకూ రియాల్టీలో పిఇ పెట్టుబడులు 415 కోట్ల డాలర్లను అధిగమించాయి.


# 2030 నాటికి 'ఈవీ'ల్లో 5 కోట్ల ఉద్యోగాలు!

**న్యూఢిల్లీ, డిసెంబర్ 21:** భారత్ ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఇవి) రంగం వచ్చే ఐదేళ్లలో వేగంగా అభివృద్ధి చెందుతుందని, 2030 నాటికి రూ.20 లక్షల కోట్ల స్థాయికి చేరే అవకాశం ఉందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. ఉద్యోగాల కల్పన కూడా ఎన్నో రెట్లు పెరుగు తుందని అంచనా వేశారు. భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు ఇప్ప టికీ ప్రారంభదశలోనే ఉన్నాయి. మొత్తం వాహన విక్రయాలలో సింగిల్ డిజిట్ మార్కెట్ వాటా లు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్-డిసెంబర్ మధ్య 18 లక్షలకు పైగా ఇవిలు రిజిస్టర్ అయినట్లు తెలిపారు. ఇది మొత్తం వాహనాల అమ్మకాలలో 10 శాతం కంటే చాలా తక్కువ. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు ఇప్పటికీ ప్రారంభ దశలోనే ఉన్నాయి, మొత్తం వాహన విక్రయాలలో సింగిల్ డిజిట్ మార్కెట్ వాటాతో ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ మరియు డిసెంబర్ మధ్య 18 లక్షలకు పైగా 'ఇవి'లు రిజిస్టర్ అయ్యాయి, విభాగాల్లో మొత్తం వాహనాల అమ్మకాలలో 10 శాతం కంటే తక్కువ. కానీ 2030 నాటికి పరిస్థితి పూర్తిగా మారు తుందని మంత్రి అన్నారు. ఇవి పర్యావరణ వ్యవస్థలో సుమారు 5 కోట్ల ఉద్యోగాలు లభిస్తాయని అంచనా వేశారు. ప్రస్తుతం రూ.4.50 లక్షల కోట్లుగా ఉన్న మార్కెట్ ఐదు రెట్లు పెరిగి 2023 నాటికి రూ.20 లక్షల కోట్ల మార్కెట్‌కు చేరుకుంటుందని, భవిష్యత్తులో భారత్ గ్లోబల్ ఇవి హబ్‌గా మారాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇవిల ఫైనాన్స్ మార్కెట్ పరిమాణం కూడా రూ.4 లక్షల కోట్లకు చేరొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. రవాణా రంగం నుంచే 40 శాతం వాయు కాలుష్యం నమోదవుతోందని, అలాగే శిలాజ ఇంధనాల దిగుమతులు రూ.22 లక్షల కోట్ల స్థాయికి చేరినట్లు తెలిపారు. ఇది అతి పెద్ద ఆర్థిక సవాలుగా ఇది మారిందని వివరించారు. అందువల్లనే కేంద్ర ప్రభుత్వం హరిత ఇంధనంపై అధికంగా దృష్టిసారిస్తోందని, మొత్తం విద్యుత్‌లో 44 శాతం సౌర విద్యుత్ ఉండేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. జల విద్యుత్, సౌర విద్యుత్, హరిత విద్యుత్ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.



# 10% మంది గూగుల్ ఉద్యోగులకు ఉద్వాసన

**వాషింగ్టన్, డిసెంబరు 21:** టెక్ దిగ్గజం గూగుల్‌తో సహా చాలా టెక్ కంపెనీలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా విప్లవాన్ని తీసుకొచ్చాయి. ఓపెన్ ఎఐతో సహా అనేక ఎఐ ఫెసిలిటీస్ అందుబాటులోకి రావడం కారణంగా, ఇప్పుడు అన్ని విభాగాలలో హ్యూమన్ రిసోర్సెస్ వినియోగం తగ్గింది. గూగుల్ కోసం ఎఐని అభివృద్ధి చేసే ఉద్యోగులు ఇప్పుడు ఇబ్బం దుల్లో పడ్డారు. ఎందుకంటే గూగుల్ ఇప్పుడు ఉద్యోగులలో 10 మందిని తొలగించింది. ముఖ్యంగా మేనేజర్లు, డైరెక్టర్లు, వైస్ ప్రెసిడెంట్లు సహా కీలక పదవుల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఉద్యోగాలు కోల్పోయారు. ఓ సమావేశానికి గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ సహా బోర్డు కీలక సభ్యులు హాజరయ్యారు. ఉద్యోగాలు కోత గురించి కీలక చర్చ తర్వాత 10 ఉద్యోగుల తొలగింపును ప్రకటించారు. ఒక విధంగా చూస్తే గూగుల్‌లో ఇకపై కొన్ని పొజిషన్స్ అవసరం లేదు, ఇది స్పష్టంగా కనిపిస్తుంది. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వాటిని నిర్వహించబడుతుంది అనేది కనిపిస్తుంది అని తెలిపారు. కృత్రిమ మేధస్సు ఉద్యోగాల కోతకు ప్రత్యక్ష కారణంకాదు. ముఖ్యంగా గత సంవత్సరం గూగుల్ ఆదాయంలో 57 సెర్చ్ ఇంజిన్ నుండి వచ్చింది. అయితే గూగుల్ పోటీ రోజురోజుకూ పెరుగుతోంది. దీనికి పరిహారం చెల్లించే బాధ్యత కూడా గూగుల్‌పైనే ఉంది. ఇవన్నీ ఉద్యోగాల కోతలో భాగమే. గూగుల్ కొన్ని సంవత్సరాల క్రితం ఉద్యోగాల కోతలను ప్రారంభించింది. గూగుల్ సెప్టెంబర్ 2022లో ఉద్యోగాల కోతలను ప్రారంభించింది. ఇక క్రమంగా ఉద్యోగాలను తొలగిస్తోంది. ఇప్పుడు చేసిన 10% కోత కూడాఇందులో భాగమే. ఈ చర్య 2024లో గూగుల్ చేసిన నాల్గవ దశ తొలగింపులు. 2024 ప్రారంభంలో అంటే జనవరిలో గూగుల్ గ్లోబల్ అడ్వర్టైజింగ్ టీమ్ నుండి 100కంటే ఎక్కువ మంది ఉద్యోగాలను తొలగించింది. జూన్‌లో క్లౌడ్‌టీమ్ నుండి 100 మందికి పైగా ఉద్యోగాలు తొలగించగా ఈ విధంగా, 2024లో ఇప్పటి వరకు 4 సార్లు ఉద్యోగాల్లో కోత విధించింది. జనవరి2025 నాటికి గూగుల్ మొత్తం ఉద్యోగాల కోతలు 12,000కి చేరుకుంటాయి. అంటే ప్రపంచవ్యాప్తంగా 6.4 గూగుల్ ఉద్యోగులు ఉద్యోగాలను కోల్పోతారు. గూగుల్ ఉద్యోగ కోతలలో చాలా అంశాలను పరిగణిస్తారు. ఉద్యోగి పర్ఫార్మెన్స్, ఆదాయం, అవసరాలు, పని స్థాయి, బాధ్యతలు మొదలైన వాటితో సహా కీలక అంశాలు పరిగణిస్తారు.



# వాణిజ్యం

# ఎన్‌సిడిఆర్‌సి నిర్ణయాన్ని కొట్టివేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** గడువు ముగిసిన క్రెడిట్ కార్డు చెల్లింపులపై వడ్డీ రేట్లకు సంబంధించి దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. గడువు ముగిసిన కార్డు చెల్లింపులపై ఏటా 30వ తేదీ వడ్డీరేట్లను పరిమితం చేస్తూ జాతీయ వివాదాల పరిష్కార కమీషన్ (ఎన్‌సిడిఆర్‌సి) 2008లో ఇచ్చిన తీర్పు సుప్రీంకోర్టు ఇటీవల కొట్టివేసింది. ఈ తీర్పువల్ల కార్డు చెల్లింపులపై వడ్డీ రేట్లను నిర్ణయించే బ్యాంకులకు ఎక్కువ స్వయంప్రతిపత్తిని ఇచ్చినట్లు అవుతుందని కొందరు అభిప్రాయ పడుతున్నారు. క్రెడిట్ కార్డు లేట్ పేమెంట్ చెల్లింపులపై వడ్డీ రేట్లను సంవత్సరానికి 30శాతానికి పరిమితం చేస్తూ ఎన్‌సిడిఆర్‌సి తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఆవాజ్ ఫౌండేషన్ అనే ఎన్‌జిఒ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కార్డు బకాయిలపై ఏడాదికి 36 శాతం నుంచి 49 శాతం వరకు వడ్డీ రేట్లను వసూలు చేయడం వడ్డీ విధానాలకు వస్తుందని పిటీషన్ కింద కాగా, ఇటువంటి అధిక వడ్డీరేట్లు మితిమీరినవని, అన్యాయమైన వాణిజ్య పద్ధతిని ఎస్ సీడీఆర్సీ గతంలో తీర్పుఇచ్చింది. అయితే సుప్రీంకోర్టు ఇటీవల ఈ నిర్ణయాన్ని కొట్టివేస్తూ, ప్రస్తుత నిబంధనలకు లోబడి బ్యాంకులు తమ సొంత వడ్డీ రేట్లను నిర్ణయించుకునే వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు న్యాయమూర్తి బేల ఎం త్రివేది, న్యాయమూర్తి సతీష్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం ఎన్‌సిడిఆర్‌సి నిర్ణయాన్ని కొట్టివేసింది. వడ్డీ రేట్లను మార్కెట్ డైనమిక్స్, ఆర్బీఐ నియంత్రణ పర్యవేక్షణ ద్వారా నియంత్రిస్తారని కోర్టు పేర్కొంది.



# నెట్‌ఫ్లిక్స్‌కు రూ.42.3 కోట్ల జరిమానా..

**ముంబై, డిసెంబరు 21:** సాంకేతికత అభివృద్ధి చెందడంతోపాటు వినోదం కూడా పెరిగింది. గతంలో సినిమాథియేటర్లు, టెలివిజన్లు, రేడియోలు వినోదం కోసం ఉపయోగిస్తున్నాము. ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలు అమెజాన్ ప్రైమ్, నెట్‌ఫ్లిక్స్ వంటి ఒటిటి ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగిస్తున్నారు. ఈ పరిస్థితిలో నెట్‌ఫ్లిక్స్ ఒటిటి సైట్‌పై మోసం ఆరోపణలు వచ్చాయి. నెట్‌ఫ్లిక్స్ ఒటిటి సైట్ తన వినియోగదారుల సమాచారం ఎలా ఉపయోగించబడుతుందో సరిగ్గా వివరించడంలో విఫల మైనందున పెనాల్టీ పడింది. మరో మాటలో చెప్పాలంటే, 2018-2020 మధ్య వినియోగదారుల వివరాలను ఎలా ఉపయోగించారో నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా వివరించలేదు. దీనిపై దర్యాప్తు 2019లో ప్రారంభమైంది. ఈ దర్యాప్తులో నెట్‌ఫ్లిక్స్ జిడిపిఆర్ (యూరోపియన్ డేటా ప్రొటెక్షన్ రెగ్యులేషన్) వ్యవస్థ సూత్రాలకు అనుగుణంగాలేదని కనుగొన్నారు. డిపిఎ (డచ్ డేటా ప్రొటెక్షన్ అథారిటీ) చేసిన ఈ పరిశోధనలో నెట్‌ఫ్లిక్స్ వారికంపెనీ విధానాల గురించి, వారి వినియోగదారుల సమాచారం ఎలా నిర్వహించబడుతుందనే దానిపై స్పష్టతలేనట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా నెట్‌ఫ్లిక్స్ వినియోగదారుల వ్యక్తిగత సమాచారాన్ని ఎలా ఉపయోగిస్తుందనే దానిపై తగిన సమాచారం అందించలేదని అధికారులు తెలిపారు. అందువల్ల వినియోగదారులు తమ వివరాలను ఎలా ఉపయోగిస్తున్నారు అనే ప్రశ్నలను లేవనెత్తినప్పటికీ, వారికి సరైన సమాధానాలు ఇవ్వలేదని అంటున్నారు. ఫలితంగా డీపీఏ నెట్‌ఫ్లిక్స్‌కు 4.75 మిలియన్ యూరోల జరిమానా, భారతకరెన్సీలో దాదాపు రూ.42.35 కోట్ల జరిమానా విధించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Superior Printers (P) Ltd. and published at plot No. 4 - 40/1, Alugunoor, Karimnagar-505527, Ph:2223355, 2277034, 35, FAX:2277036 ; Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. RNI No.APTEL/2001/7563.Postal Licence Regd. No. H/KAR/89/12-14